RENUKA
Book Binding World
S.R.T. 22, Jawaharnagar
Opp. Citizen Press,
R.T.C. Cross Roads,
Hyderabad - 20. (A.P.)
Ph. : 7600697

Vol. V

Book 1

14th March, 1984

Wednesday

24 Phalgun, 1905 S. ..

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Contents

Point of Information Re ; Boycott of the Press	1
Oral Answers to Questions	2
Business of the House	29
Point of Information Re : Boycott of the Press	29
Messages from the Council	48
Business of the House	50
Papers Laid on The Table	51
Government Bill Andhra Pradesh Prevention of Dangerous Activities of Communal offenders Bill, 1984 (Passed)	53
Supplementary Estimates of Expenditure for 1983-84	90
Statutory Resolution Re : Disapproval of the abolition of Posts of Part time Village Officers Ordinance, 1984	110
Government Bill Re ; Andhra Pradesh Abolition of Posts of Part Time Village Officers Bill, 1984 (Referred to Joint Select Committee)	110
Statutory Resolution Re : Disapproval of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Fourth Amendment) Ordinance, 1983	132
Goverment Bill Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Second Amendment) Bill, 1983 (Passed)	133
Statutory Resolution Re : Disapproval of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Third Amendment) Ordinance, 1983	142
Government Bill Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1984 (Passed)	143

Printed at the Nellore Printers Association, Nellore.

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Speaker	Sri T. Satyanarayana
Deputy Speaker	Sri A. Beem Reddy
Panel of Chairman	Sri D. Narayana Swamy
	2. Sri E Vasudeva Rao
	3. Sri M. M. J. Thomas Chowdary
	4. Kumari K. Prasuna
	5. Mandali Venkata Krishna Rao
	6. Sri P. Ramachandra Reddy
Secretary	: Sri E. Sadasiva Reddy
Deputy Secretaries	: Sri. M. Viswanadham
	: Sri C. Venkatesan
Assistant Secretaries	: 1. Sri N. Pattabhi Rama Rao
	: 2. Sri P. Satyanarayana Sastry
	: 3. Sri P. V. K. LN. Raghava Sarma
	: 4. Sri K. V. N. Appa Rao
	: 5. Sri V. V. Subrahmanyam
	: 6. Sri V. V. Bhaskara Rao
Chief Reporter	: Smt. M S. Jayalakshmi

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Eighteenth Day of the fourth Session of the
Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 14th March, 1984

The House met at Half-past Eight of the Clock
(Mr. Speaker in the Chair)

POINT OF INFORMATION RE: BOYCOTT OF THE PRESS

శ్రీ వి. వె. నారసింహారెడ్డి (గద్వాల్) : అధ్యక్ష ప్రెస్‌వాళ్ళు యీ సభా కార్యక్రమాలకుహాజరు కావడంలేదు. వారు లేకుండా సభను నడిపించడం భావ్యంకాదు.

శ్రీ కె. లక్ష్మారెడ్డి (దేవరకొండ) : పత్రికా విలేఖరులను ముఖ్యమంత్రిగారు పిలిచి మీటింగు పెట్టారని చెప్పినది. వాళు లేకుండా ఇక్కడ సభా కార్యక్రమాలు జరిపి ఏముంటుంది. అక్కడ ముఖ్యమంత్రిగారికి, పత్రికలవారికి మధ్య చర్చలు జరుగుతున్నాయి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలకపేట) : పత్రికలవారు లేకుండా సభను నడిపించడం భావ్యంకాదు.

MR. SPEAKER :- Talks are going on. We will adjourn the House for half an hour.

(The House then adjourend at 8-33 a. m. to meet again after half an hour the same day)

* An asterisk before the name indicates confirmation by the member.

(The House re-assembled at 9-00 a-m- Speaker in the Chair)

శ్రీ కె. లక్ష్మారెడ్డి : అధ్యక్ష సభ వాయిదా వేశారు. ఏం జరిగింది ?

మిస్టర్ స్పీకర్ :- అరగంటసేపు వాయిదా వేశాము.

శ్రీ కె. లక్ష్మారెడ్డి :— టార్స్ అపుతున్నాయిరదా ? దుసం కొంత సేపు పెయిట్ చేయవచ్చును. మరొక అరగంట వాయిదా వేయండి.

మిస్టర్ స్పీకర్ :— టార్స్ సక్సీన్ అపుతాయని నమ్మకం వుందా ? వుంటే చెప్పండి. ఏం జరుగుతుందో తెలియదు. కనుక ప్రొసీడ్ అపుదాము.

శ్రీ బి. నమ్మయ్య (పరకాల) :— ప్రభుత్వాన్ని వివరించమనండి.

శ్రీ డి. కె. నమరసింహారెడ్డి :— ముఖ్యమంత్రిగారిని సభను ఇన్‌ఫర్మేషన్ ఇవ్వమనండి.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి (కల్వకుర్తి) :— సమాచార శాఖామంత్రి రాము జోగయ్యగారు వచ్చి ఎక్స్‌ప్లనేషన్ చేస్తే బాగుంటుంది.

శ్రీ కె. లక్ష్మారెడ్డి :— ప్రెస్ లేకుండా హౌస్ సిట్టింగ్ అనవసరం.

శ్రీ డి. నమరసింహారెడ్డి :— ఇద్దరు కాబినెట్ మంత్రులు ఇక్కడున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు :— 9 గంటల వరకు టైము ఇచ్చాము మళ్ళీ వాయిదా వేయడం అనవసరం. వస్తే వస్తారు.

ORAL ANSWERS TO QUESTIONS

Removal of Reservation of Seats for Disabled In Private Engineering Colleges

161—

***2608-(T)-Q-Sri M. J. Thomas Chowdary (Dichpalli)**
Will the Minister for Education be pleased to State :

(a) Whether it is afact that reservation of 2% Seats for the Disabled in the Private Engineering Colleges has been removed in our State ;

(b) the reasons for the removal ;

(c) whether reservation of 2% for the disabled will be provided in the private Engineering Colleges also as is done in the Government Engineering Colleges;

(d) whether any representations have been received by the Government in this regard; and

(e) if so, the action taken ?

MINISTER FOR EDUCATION
(SRI ANANDA GAJAPATHI RAJU)

a) Private Engineering Colleges came into existence from 1977 onwards During 1980 instructions were issued for reservation of 20% seats for Scheduled Castes, Scheduled Tribes and Backward Classes in Private Engineering Colleges. Except this, there is no reservation for any other categories including Physically Handicapped persons

b) Does not arise.

c) The Andhra Pradesh Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation Fee) Act, 1983 (Act No. 5 of 1983) does not provide for reservation to the Physically Handicapped Students into Private Engineering Colleges except Scheduled Tribes and Backward Classes. In order to provide reservations for other categories such as Physically Handicapped etc. an Ordinance was promulgated on 22-7-1983. Since the Bill to replace this Ordinance could not be passed by the State Legislature, then, the Ordinance was reissued on 21-9-1983 for the purpose. This Ordinance. was subsequently replaced through an Act passed by the State Legislature on 2-3-1984. This amendment provides for the Government to notify the categories for which reservation is to be provided.

d) Yes, Sir.

e) In view of the Amendment Passed by the State Legislature action is being taken to frame rules in consultation with Director of Technical Education

శ్రీ ఎం.ఎం.కె. ధామస్ వాదరి :- అధ్యక్ష, ఇంతకు ముందు ఈ ప్రయివేటు ఇంజనిరింగ్ కళాశాలలో వికలాంగులకు రెండు శాతం రిజర్వేషన్ వుండేది. దానిని తీసేయవలసిన అవసరం ఎందుకు వచ్చింది? భవిష్యత్తులో తిరిగి రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తారా?

SRI P. ANANDA GAPATHI RAJU : Earlier in the University Colleges and the Government colleges 1% was the reservation for Physically handicapped - But in private engineering colleges till-today there has never been any reservation There was 20% reservation for Scheduled Castes, Schedulted Tribes and Backward Classes. Nevertheless having passed the Amending Bill to Regulation of Admissions and Prohibition of Capitation Fee on 2-3-1984, the rules relating to this amendment have yet to be framed. The proposals from the Director, Technical Education have to be received.

Once they are received, We will try our level best to see that some reservation is made in some form or other. There is a limitation that the total reservation should not exceed 50%. All these categories have to be tailed into 50%: We will examine the matter and do the needful.

శ్రీ డి. సత్యనారాయణ (నిజామాబాదు) :- అధ్యక్ష, వికలాంగులకు మూడు శాతం రిజర్వేషన్ అన్ని ప్రభుత్వ సంస్థలలో ఉన్న మాట వాస్తవమా ? విద్యాసంస్థలకు కూడా ఈ సౌకర్యం కల్పిస్తారా ?

SRI P. ANANDA GAJAPATHI RAJU: It is not 3% but 1% But there is no such reservation in Private Engineering Colleges till to-day Nevertheless, We will examine the possibility after the report is received from the Director of Technical Education.

శ్రీ ఇంద్రసేనారెడ్డి :.. అధ్యక్ష, మామూలుగా ఒక రిజర్వేషన్ సిస్టం యూనివర్సిటీలలో ఉన్నప్పుడు ఆటోమాటిక్‌గా అదే రకంగా ప్రైవేటు కాలేజీలలో కూడా ఉండాలి. బి. సి. ఎస్. టి. ఎస్. సి. ఈ రిజర్వేషన్ సౌకర్యం ఉన్నప్పుడు, వికలాంగులకు మాత్రమే ఎందుకు తీసేసారు ? అప్పుడు రూల్స్ ఫ్రేం చేసినవారు ఈ విషయం ఎందుకు దృష్టిలో పెట్టుకోలేదు ? గవర్నమెంటు కాలేజీలలో ఉన్నప్పుడు, ప్రైవేటు కాలేజీలలో ఎందుకు తీసేసారు ?

SRI P. ANANDA GAJAPATHI RAJU :-- Let me bring to your kind notice that these private Engineering Colleges have just been brought under this grant in aid. When they were not brought into grant-in-aid only 20% reservation was applicable to S Cs, S.Ts and B. Cs. Now that they have been brought into grant - in - aid the reservation can be increased. We are awaiting the report of the Director, Technical Educaton and we will defintely favourably consider the matter.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్ష. 20 శాతం సీట్లను ప్రయివేటు ఇంజనీరింగ్ కాలేజీలలో ఎస్. సి. ఎస్. టి, బి. సి. లకు రిజర్వ్ చేయడం జరిగింది. వికలాంగులకు మాత్రం ఈ సౌకర్యం లేదు. గవర్నమెంటు కాలేజీలలో అమలు చేసే విధానమే. ఇక్కడ కూడా ఎందుకు అమలు చేయడం లేదు ?

SRI P. ANANDA GAGAPATHI RAJU :- Unless an institution is admitted into grant - in - aid it cannot be enforced. it is completey financially under - Writuen by the state Government. That is why reservation cannot be introduced until it has been brought in to grant - in - aid. This matter will he favourably considered.

శ్రీ బి. సహ్యయ్య :— అధ్యక్ష. ఒకే రాష్ట్రంలో రెండురకాల విచక్షణతో రిజర్వేషన్లు ఉండరాదు. పూర్తి మోటర్ రిజర్వేషను 50 శాతం దాటకూడదు అని ఉంది. అయినప్పుడు ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలో 50 శాతం దాటుతున్నదా ? అలా దాటడం ఎల్లనే ఒకటి శాతం అనేటటువంటిది వికలాంగులకు తగ్గిస్తున్నారా ? ఎందువల్ల శ ఒకటి శాతం తీసివేశారు ? ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రెండింటికి మేమేరుగా కాకుండా రాష్ట్రం మొత్తంమీద గవర్నమెంటు గాని ప్రైవేట్ ఇంజనీరింగుగాని, ఒకటి శాతం రిజర్వేషను వికలాంగులకోసం తప్పకుండా అమలు చేస్తారా ?

SRI P ANANDA GAJAPATHI RAJU :- Earlier there was no reservation in the private Engineering Colleges. Now, as these private engineering colleges are brought under the grant - in - aid on par with other University and Government colleges, these reservations will be thought of and we will definitely try our best to see some reservatoin is made for them.

MR. SPEAKER :- The next question No 162 is postponed at the request of the Member.

(Question No 162 was postponed)

Misappropriation of Funds by Certain Agricultural Officers in Agricultural Godowns at Atchampet and Amrabad

163—

*3064 - Q - S Nissankara Rao Venkataratnam :- Will the Minister of Agriculture and Cooperation be pleased to state

(a) Whether Sri Buchaiah and Jafar Sharif worked as Agricultural Officers in Achampet taluk Mahaboobnagar district during 1979;

(b) whether they were incharge of agricultural godowns at Atchampet and Amrabad respectively and misappropriated funds!

(c) whether any enquiry was conducted by Agricultural Directorate and if so, What is the result ;

(d) whether Sri Buchaiah was suspended and later reinstated if, so ! the reasons there for ; and

(e) the steps taken to recover the amount misappropriated by them ?

(ఎ) సహకార శాఖామంత్రి శ్రీ కె. జానారెడ్డి:— (ఎ) 1979 సంవత్సరంలో మహబూబునగర్ జిల్లా, అచ్చంపేట తాలూకాలో శ్రీ బి. బుచ్చయ్య వ్యవసాయ శాఖాధికారిగాను శ్రీ మహమ్మద్ జాఫర్ షరీఫ్ నబ్ అసిస్టెంటుగాను పనిచేశారు.

(బి) అవునండి.

(సి) లేదండీ. వ్యవసాయశాఖ డైరెక్టరు కార్యాలయం విచారణ ఏదీ జరపలేదు. అచ్చంపేట గోదాములో నిధుల దుర్వినియోగానికి సంబంధించి వచ్చిన కొన్ని ఆరోపణలపై మహబూబునగరులోని వ్యవసాయశాఖ జాయింటు డైరెక్టరు విచారణ జరిపారు. అచ్చంపేటలోని సహాయ వ్యవసాయ అధికారి (వ్యవసాయ అవసరాలు) శ్రీ బి. బుచ్చయ్య గోదాము రికార్డుల నిర్వాహణలో అవకతవకలు చేయటంవల్ల ప్రభుత్వానికి రు. 9406-72 లు నష్టం వచ్చిందని ఈ నష్టానికి దాధ్యుడని ఆ విచారణలో తేలింది. రు. 9,427-21 లు ప్రత్యక్షంగా దుర్వినియోగానికి ఆయన దాధ్యుడని, దరిమిలా జరిగిన ఆడిటులో వెల్లడయింది. రూ. 69,358.77 లకు ఆయన లెక్కలు చెప్పవలసిపుంది.

నబ్-అసిస్టెంటు శ్రీ మహమ్మద్ జాఫర్ షరీఫ్ నిధులు దుర్వినియోగం చేసినట్లు ఆ విచారణలో తేలలేదు. అమరాదాదు వ్యవసాయ శాఖ డిపో ఇన్‌చార్జీగా పున్నప్పుడు ఐ.ఎం.ఎస్. రుణాలు పంపిణీ చేయడంలో అవకతవకలు చేసినట్లు వచ్చిన ఆరోపణలపై ఆయనకుషోకాజు నోటీసు జారీచేశారు. మహబూబునగరులోని వ్యవసాయ శాఖ జాయింటు డైరెక్టరు నబ్-అసిస్టెంటుపై చర్య తీసుకుంటున్నారు.

(డి) అవునండి. అచ్చంపేట వ్యవసాయ శాఖ గోదాములో జరిగిన కొన్ని అవకతవకలను సూచిస్తూ అందిన ఆడిటు నివేదిక ఆధారంగా మహబూబు నగరులోని వ్యవసాయ శాఖ జాయింటు డైరెక్టరు, వ్యవసాయ అధికారి శ్రీ బుచ్చయ్యను 3-12-82 నుండి సస్పెండు చేశారు. అయనచేసిన అవకతవకలపై తదువరి విచారణ పెండింగులో వుండగా మహబూబునగరు వ్యవసాయ శాఖ జాయింటు డైరెక్టరు 28-2-83 నుండి అయనను తిరిగి ఉద్యోగంలోకి తీసుకున్నారు.

(ఇ) శ్రీ బుచ్చయ్య నుండి ఇప్పటి వరకు రూ. 13,058-07 ల మొత్తాన్ని రాబట్టడంతో పాటు ఆయనకు రెండు ఇంక్రిమెంట్లు ఆపివేసి ఆయనపై కర్శమశిక్షణా చర్యను పూర్తిచేశారు. నేరుగా దుర్వినియోగం చేసిన మొత్తాన్ని ఆయన జీతం నుండి నెలకు రూ. 500/-ల చొప్పున తిరిగి చెల్లించేందుకు అంగీకరిస్తూ నాన్-జుడీషియల్ స్టాంపు పేపరు పై ఆయన బాండు వ్రాసి ఇవ్వటం జరిగింది.

శ్రీ విశ్వంకరరావు వెంకటరత్నం : అధ్యక్ష, జాయింటు డైరెక్టరు గారు విచారణ చేస్తే రు. 9,000/- దుర్వినియోగం చేసినట్లు తెలిసింది. ఆడిట్ చేస్తే

రు. 17,000 లు దుర్వినియోగం జరిగినట్లు తెలిసింది. ఇప్పుడు బుచ్చయ్యను రు. 9,000/- దుర్వినియోగం చేసినప్పుడు సస్పెండు చేసారు. రు. 17,000/- దుర్వినియోగం ఉన్నప్పుడు పుళ్లీ తిరిగి ఉద్యోగంలోకి తీసుకున్నారు. వాంటాగ్రి రివర్సు జస్టిస్ ఏమిటో నాకు అర్థం కాపడం లేదు. తరువాత అయన చేత డబ్బు కట్టించుకున్నారు. మీరు తెలుసు మిస్ అప్రాప్రియేషను, పెండరరీ మిస్ అప్రాప్రియేషను ఉన్నాయని ఆయన రు. 17,000/-లు ఎట్‌లాస్ట్ డబ్బు కట్టారు. నష్టం లేకపోవచ్చు. ఆది వేరే సంగతి అందులో ఇంకా రు. 4,000/- రావలసి ఉంది. పెండరరి మిస్ అప్రాప్రియేషన్ను క్రింద, ఆయనమీద తీసుకున్నచర్యలు ఏమిటి? ఇంక్రిమెంటు స్టాప్‌చేయడం తగినచర్యా? బయట గ్రామాధికార్లు ఎవరుగాని ఒక రెండుపందం రూపాయలు కరెక్ట్ చేసి ఆ తాలూకా ఆఫీసుకు వెళ్ళడాకిని ఒక్క-రోజు ఆలస్యం చేస్తే పెండరరి మిస్ అప్రాప్రియేషను క్రిందా ఉద్యోగంలోనుంచి తీసివేస్తారు. ఈ బుచ్చయ్యమీద ఎందుకు ఇంతదయ చూపవలసివచ్చింది?

జాఫర్ షరీఫ్‌మీద ఇంకా చర్య తీసుకుంటాము అన్నారు. మొదటి అసలు తీసుకోలేదు. అదీ ఆ డాయింటు డైరెక్టరు విచారణ చేసినప్పుడు, ఆడిట్‌లో తేలిన తరువాత, ఇప్పుడు క్రమశిక్షణాచర్య లు తీసుకొంటామని అంటున్నారు. ఇది 1979 లో జరిగింది. ఇప్పుడు 1984 లో వున్నాము. ఆలస్యానికి కారణాలు ఏమిటి?

శ్రీ కె. జానారెడ్డి :— జాఫర్ షరీఫ్‌పైన ఈ దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణ ఏమీ లేదు. విచారణలో లేదు. కాని ఐ. ఎమ్. ఎస్. బుకాల పంపిణీలో అవకతవకలు చేసిన విషయంపైన మాత్రం అతనిమీద చర్యతీసుకొనడం జరుగుతున్నది. ఇక దుర్వి నియోగానికి సంబంధించినంతవరకు బుచ్చయ్య వ్యవసాయ సహాయ అధికారి ఒక్కడే బాధ్యుడని చెప్పి తేలడంవల్ల డిపార్టుమెంటు ప్రాథమిక విచారణలో లెక్కలప్రకారం రు. 9,000/— లు పైన అని తెలిసింది. కొంత అవకతవకలు జరిగిన కారణంగా వెంటనే అతనిని సస్పెండు చేస్తూ, వెంటనే ఆడిట్ చేస్తూ, ఇంకా ఎంత మొత్తం వుంది అని పూర్తివిచారణ చేయడం జరిగింది. దానిలో రు. 1,7000/- లు పైన వున్నది అని తేలింది. కొన్ని పరిస్థితులలో కాని, చేసినటువంటి వ్యవహారాలలో కాని అవకతవకలు జరిగాయని రీ ఇన్‌స్టేటుకు రిక్వస్టుచేస్తూ దానికి నేను బాధ్యుడను అని ఒప్పుకుంటూ ఆ డబ్బు కడతాను అని రాసియిస్తూ కోరినమీదట రీ ఇన్‌స్టేటు చేయమని పూర్తిగా డబ్బులను కడతాను. అంటే హ్యూమానిటేరియన్ బేసిస్‌లో అతనిని రీ ఇన్‌స్టేటు చేశారు. లెక్కలలో గాని మరి దాని డామేజివిషయం మూలాన అనేది పూర్తిగా వివరణ సభకు ఇవ్వ దానికి వీలులేదు అధ్యక్ష, మొత్తానికి దుర్వినియోగం జరిగింది. డబ్బు రాబట్టుకో

దానికి అతనిని రీఇన్‌స్టేటు చేయడం జరిగింది. ఇంకా ఏ పద్ధతిలో ఎందుకు జరిగింది. దానికి రూల్స్ ఏ విధంగా పర్మిట్ చేశాయనేటటువంటిదిఏదా నేను ఆలోచించి సమ్యలకు అందించగలను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి (నక్రికర్) : మంత్రిగారు రు. 17,000/- లు ఆయన దుదారా చేసినట్లు, మిస్ అప్రాప్రియేషను చేసినట్లు రుజువు అయింది, ఆడిట్‌లో రేరింది అన్నారు. ఐచ్చయ్య ఒప్పుకున్నాడు, మళ్లీ డబ్బు కడుతున్నాడు అని చెబుతున్నారు. డబ్బురికనేసినా మళ్లీ కట్టాడుకనుక హ్యూమేనిటేరియన్ గ్రౌండ్సులో రీఇన్‌స్టేటు చేసినట్లు సింపుల్‌గా చెప్పేస్తున్నారు. ఆ విధంగా ఎక్కడ తిన్నావాళ్లను తిరిగి రీఇన్‌స్టేటు చేస్తారా ? ఈ ఐచ్చయ్యది ఆచ్చంవల్లి కనుక అని చేసారా ? లేకపోరే ఏమిటి ? నాకు అర్థంకాపడం లేదు. మినిస్టరుగారు చెబుయన్నారు, సభను పెల్లడించడానికి వీలు లేదు, ఆది అంత రహస్యమా ? ఇది ఇంకా విచిత్రంగా ఉంది. ఎందుకని ఈ విషయాలు తిరిగి పునరాలోచించరు ? అతనిని నస్పెండు చాదు, డిస్‌మిస్ చేయవలసిన అవసరం ఉంది. కేసు రుజువయినది, డబ్బు కట్టాడు. కనుక మిస్ అప్రాప్రియేషను క్రింద కేసు ఎందుకు రిజిస్టరు చేయుూడదు ? పోలీసు కేసు క్రింద ఎందుకు చేయరు ?

శ్రీ కె. జానారెడ్డి : సభకు పెల్లడించడానికి వీలు లేదు అని అనలేదు అధ్యక్ష, కాని ఈ విధంగా ఎందుకు చేసారో ? తిరిగి అతనిని రీఇన్‌స్టేటు చేసారో అనేటటువంటి విషయం మాత్రమే సభకు చెప్పడానికి నా దగ్గరలేదు అనేది. అంతే. అందుచేత ఒకవేళ ఎందుకు చేసారా ? ఏమి చేసారు ? అంటే కొన్ని హ్యూమని టేరియన్ గ్రౌండ్సులో ఈ విధంగా చేసారేమోనని చెప్పడం. చేసిన పరిస్థితులను తెలుసుకుని సభకు పెల్లడి చేస్తాను. చేసిన విషయం తప్పయితే తిరిగి చర్య తీసుకుంటాము అని నేను పునవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. వెంకటరత్నం :— అందరు మానపులే. ఐచ్చయ్యగారు ఒక్కరే కాదు. తిరిగి ఉద్యోగాలలో చేర్చుకోడానికి గల కారణాలు ఏమిటని స్పెసిఫిక్‌గా క్వశ్చన్ వేశాము. ఆ కారణాలు ఏమిటో నా దగ్గర ఇన్‌ఫర్మేషన్ లేదు అంటున్నారు. మిస్ అప్రాప్రియేషన్ జరిగినట్లుగా ప్రిలిమినరీ ఆడిట్ ఎన్‌క్వయిరీలో తేలిపోయింది. ఆయన చేసినమాట నిజమే అని వ్రాతపూర్వకంగా ఆడ్మిట్ చేశారు. మూడు పాయింట్లు అయిపోయినవి. ఆయనమీద చర్య ఎందుకు తీసుకోవడం లేదు ? ఆయనపై ఏమన్నా హ్యూమినికేరియన్ కన్సిడరేషన్ వుందా? అందరు హ్యూమన్‌బియింగ్సే. అందరిమీద చూపించడం లేదు. ఐచ్చయ్యగారి మీద ప్రత్యేకంగా ఏదో కారణం వుంది వుండాలి. ఇవ్వటికైనా క్రిమినల్‌గా లేకపోతే వారు చెప్పినట్లు వారి సర్వీస్ విషయంలో ఆయనను తీసివేసే దానికి ఏమైనా చర్య తీసుకుంటారా ?

శ్రీ కె. జానారెడ్డి :— అధ్యక్ష, ఎందుకు అతన్ని రీ యిన్‌స్టేట్ చేశారన్న ఇన్‌ఫర్మేషన్ నా దగ్గర లేదు.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— రిపీట్ చేస్తున్నారు. రిపిటేషన్ ఈజ్ నాట్ ఆన్సర్.

శ్రీ కె. జానారెడ్డి :— అతనిమీద చర్య ఏమి తీసుకున్నారు. తీసుకున్న తరువాత ఏమి జరిగింది అనేదానికి ఇన్‌ఫర్మేషన్ యిచ్చారు. ఎందుకు అతనిని ఆ పద్ధతిగా చేసినవిషయం ప్రత్యేకంగా నా దగ్గర లేదు.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— ప్రశ్న ఒకసారి చదవండి.

మిస్టర్ స్పీకర్ :— జవాబు వినండి పూర్తిగా.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— ప్రశ్న చాలా క్లియర్‌గా యిచ్చారు. బుచ్చయ్యను సస్పెండ్‌చేసి దరిమిలా ఉద్యోగంలో తీసుకున్నారు. అయినచో కారణాలు ఏమిటి?

మిస్టర్ స్పీకర్ :— ప్రశ్న వుంది జవాబు లేదంటున్నారు.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— క్వచ్చన్ వున్నతరువాత జవాబు ఎందుకు వుండదు.

(ఇంటరప్షన్)

శ్రీ కె. జానారెడ్డి :— అందుకు కారణాలు ప్రస్తుతం నా దగ్గర లేవు. కారణాలు తెలుపుతూ సభ్యులకు తెలియచేస్తాను.

SRI M VENKAIAH NAIDU :- If sufficient information is not there he must try to get it from the department and then come prepared to the House.

మంత్రిగారు సభలోకి వచ్చి తన ఇనేబిలిటి ఫ్రీజ్ చేయడం విచిత్రమైన పరిస్థితి. ఈ పరిస్థితి ఏ మంత్రిగారికి రాకూడదు. దయచేసి ప్రస్తుతం ఈ ప్రశ్నను వాయిదావేసి పూర్తి సమాధానం తీసుకవచ్చి చెప్పించండి. వారి సమాధానం సంతృప్తికరంగా లేకపోబట్టి ఆహార మంత్రికి వ్యవహారం సరిగ్గా తెలియకపోవడం వల్లనేమో చెప్పడంకోసం ప్రయత్నం చేస్తున్నారు. మానవతా దృష్టి అయివుండవచ్చు అన్నారు. ఈయనకు ఎలా తెలుసు. మరి మానవతా దృష్టితో తిరిగి నియమించేవని అయితే, వారి మంత్రివర్గ సహచరులు రామచంద్ర రావుకూడా ఆ విషయం చెపితే రూ. 10,000 లు ఇస్తే తిరిగి మంత్రివర్గంలోకి తీసుకొంటారా ?

మిస్టర్ స్పీకర్ :— పోస్ట్‌పోన్ చేయమంటారా ?

శ్రీ కె. జానారెడ్డి :— ప్రశ్న పోస్ట్‌పోన్ చేయడం అవసరం లేదు. కారణాలు ఏమిటి అనే ప్రశ్నకు జవాబు చెబుతాను.

SRI M VENKAIAH NAIDU :- Part of the question cannot be postponed.

MR SPEAKER :- I am postponing the question.

Loss for Forest wealth in Warangal, Karimnagar and Khammam Districts

164—

3419 - Q- Sri Macherla Jagannadham:- Will the Minister for Agriculture and Cooperation be pleased to state :

(a) whether it has come to the notice of the Government ? that there is a huge loss for forest wealth due to the fact that licenses were given for Saw Mills in the neighbouring villages where there are forests in Warangal, Karimnagar and Khammam districts;

(b) whether there are any guidelines for issuing the licence for saw Mills; if so the particulars thereof ;

(c) whether the departmental officials have seized so far any cases of smuggled timber cut in the saw Mills; if so, the particulars thereof ;

(d) the value of the timber seized from the timber smuggling traders since the year 1980 and the amount collected from them towards fine; and

(e) whether the Government have prepared any new scheme to prevent the smuggling of timber so as to preserve forest wealth ?

వ్యవసాయశాఖామంత్రి (శ్రీ కె. జానారెడ్డి)

(ఎ) అవునండీ.

(బి) 1969, ఆంధ్రప్రదేశ్ రంపపు మిల్లుల (క్రమబద్ధీకరణ) నియమావళిలోని నిబంధనలమేరకు రంపపు మిల్లులకు లైసెన్సు మంజూరు చేయడం జరుగుతుంది.

(సి) 1981—82 నుండి ఈ జిల్లాలో దొంగిలించిన కలపను రంపపు మిల్లులలో కోసినందుకు 139 కేసులను శాఖవారు పట్టుకోవడం జరిగింది. ఆ కలప విలువ 2లక్షల 5వేల 739 రూపాయలు వుంటుంది.

(డి) 1980 నుండి ఇంతవరకు ఈ మూడు జిల్లాలలో 8701 కేసులను పెట్టారు. పట్టుకొన్న కలవపిలువ 49 లక్షలా 52 వేలా 975 రూపాయలు గాగా 53 లక్షలా, 5 వేలా, 151 రూపాయల జరిమానా మొత్తాన్ని వసూలుచేయడం జరిగింది.

(ఇ) కరీంనగర్, వరంగల్లు, ఖమ్మం జిల్లాలలో అంచీ సంపదను మరింత పట్టుదిట్టంగా సంరక్షించే నిమిత్తం మెరుపుదాడుల జరిపే ఒక బృందాన్ని ఏర్పాటుచేసి ఫైర్‌రెస్ వరికరాలు సమకూర్చేందుకు వీలుగా ఒక పథకాన్ని రూపొందించడం జరిగింది.

శ్రీ వి. నమ్మయ్య :— అధ్యక్ష, ఈ మూడుజిల్లాల్లో దాదాపు ఆరునెలల నుంచి రంపపు మిల్లులు మూతపడి వున్నాయి. ఏదో నష్టం వచ్చింది. కేసులు పెట్టారు. రిరపెరీస్ చేశారు అన్నది, ఎవరు అయితే తప్పుచేశారో వాళ్ళను శిక్షించడానికే చేశారు. ఈ మూడుజిల్లాలలో వున్న రంపపు మిల్లులు ఈ నాటి వరకు మూసివేసి వున్నాయి. దానిపలన ప్రజలు ఇబ్బందివడుతున్నారు. అందు కోసం ఈ రంపపు మిల్లులను తెరిపించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తుందా ?

శ్రీ కె. జానారెడ్డి :- అధ్యక్ష, ఈ ప్రశ్నలో ఆ భాగం లేదు. పైసెన్స్‌లు ఇవ్వడానికి మార్గదర్శక సూత్రాలు వున్నాయి. ఆ సూత్రాలను బట్టి పైసెన్సులు ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ ఇంద్రసేనారెడ్డి :— వారేమో దానిలోలేవని అంటున్నారు. ఈ ప్రశ్నల వివరాలు ఏమిటని....

(ఇంటరప్షన్)

శ్రీ కె. జానారెడ్డి :— అధ్యక్ష, సభ్యులనుండి మాకు భద్రత కల్పించాలి. అందులో లేనిదానిని అడిగి సమాధానం రాబట్టాలని ప్రయత్నం చేస్తారు. వున్న దానినిగురించి సమాధానం చెప్పితే అది కాదంటారు.

శ్రీ వి. నమ్మయ్య :— ప్రశ్న యొక్క ముఖ్య వుద్దేశ్యం ఏమిటంటే మార్గదర్శక సూత్రాలు అన్నవి ప్రభుత్వం దగ్గర వున్నవి. అని అంటున్నారు. ఆ సూత్రాల మేరకు లైసెన్సులు యివ్వబడిన రంపపు మిల్లులను కూడా ఈ నాడు మూసివేసారు. ఎవరయితే తప్పు చేసారో వారిని శిక్షించి మూపివేయాలి కానీ మూడు జిల్లాలోవున్న రంపపు మిల్లులు ఈ నాడు మూతవడి వున్నాయి. దేనివల్ల ఈ నాడు రంపపు మిల్లులు మూతపడివున్నాయని అడిగితే మరి మార్గదర్శక సూత్రాలు గురించి చెబుతాము, వేరే దానిని గురించి చెప్పమంటే ఏట్లా ?

శ్రీ కె. జానారెడ్డి :— దేని పల్ల మూత పడిపోయినవి అని దీనిలోపున్నవి.

శ్రీ ఎం. రామకృష్ణారావు (ఖమ్మం) :— ఎన్నో కేసులలో ఫారెస్ట్ అధికారులు ఇరికించబడి పున్నారు? వారికి ఈ కేసులకు ఎంతవరకు సంబంధంపున్నది? ఫారెస్ట్ అధికారులలో మిలాఖత్ అయిన్న, దొంగ రవాణా ఎంతవరకు జరుగుతున్నది? ఫారెస్ట్ అధికారులమీద ఏమిచర్య లీసుకున్నారు?

శ్రీ కె. జానారెడ్డి :— ఫారెస్ట్ అధికారులు పుష్కలంగా వాని, ఇర్రెస్పాన్స్ బుల్‌గా ప్రవర్తించినాగాని వారిమీద చర్యలు లీసుకోబడరాయి. వేరేప్రశ్న వేస్తే పూర్తివివరాలు ఇస్తాను.

శ్రీ ఎమ్. రామచంద్రారెడ్డి :— కరీంనగర్ జిల్లాలో హుజూరాబాద్ మొదలైన చోట్ల 60, 70 రంపపు మిల్లులు పున్నాయి. ఇట్టుప్రక్కల ఎక్కడా రిజర్వు ఫారెస్ట్‌లేదు. గత మూడు సంవత్సరాలనుంచి మాత్రం మాతపడి పున్నాయి. లైసెన్సు రెన్యూవల్‌కు పోతే మాకు యిచ్చేపర్మిషన్ లేదు అంటారు. సి. సి. ఎఫ్. పర్మిషన్ లేదు అంటారు. ఒక్కొక్క రంపపు మిల్లులో 5 నుంచి 12 మంది పనిచేస్తున్నాడు. దగ్గరదగ్గర 300 మంది, 400 మంది పనిలేకుండా పున్నారు. ఆ రంపపు మిల్లులను తెరవడానికి పర్మిషన్ ఇస్తారా? లైసెన్సులు రెన్యూవల్ చేస్తారా?

శ్రీ కె. జానారెడ్డి :— రంపపు మిల్లులను కొన్నిటిని మూసివేసారు. ఎందుకు మూసివేసారు అనేది సభ్యులు యొక్క ఆవేదన. ఫారెస్టుకు 30 కిలో మీటర్లలోపల రంపపు మిల్లు పెట్టకూడదు. ఒక వేళ పెట్టుకోవాలన్నా ఫారెస్ట్ ఆఫీసరు లైసెన్స్ యివ్వడం జరుగుతుంది. లైసెన్స్‌లు లేకుండా అనేక మంది పెట్టుకున్నారు. లైసెన్స్‌లు పున్నా రిన్యూవల్ చేయించడం లేదు. కొంత మంది స్మగ్లింగ్ చేస్తున్నారనే పరిస్థితిలో పట్టుబడ్డారు. ఆ విధంగా రంపపు మిల్లుల మూలాన స్మగ్లింగ్ జరుగుతున్నదనే పుద్దేశ్యంతోటి మార్గదర్శక సూత్రాలకు లోబడి లేవని కఠినంగా వ్యవహరించి స్మగ్లింగ్ ఆపాలనే పుద్దేశ్యంతోటి లైసెన్స్‌లు పొందిన వాళ్లమ రెన్యూవల్ చేయని వాళ్లను, స్మగ్లింగ్ ఒకసారి పట్టుకున్న వాళ్లను ఈ విధంగా ఆ ప్రాంతంలోని మిల్లులన్నిటిని మూసివేయడం జరిగింది.

మధ్యప్రదేశ్, మహారాష్ట్రాలలో సా మిల్స్ ఆక్టు వుంది. దానిని తెప్పించ దానికి ఏర్పాటు చేశారు. బహుశా ఈ పాటికి వచ్చేసి వుంటుంది. వెంటనే ఒక సమావేశం ఏర్పాటుచేసి ఫారెస్ట్‌కు నష్టము ఏర్పడకుండా ఒక పద్ధతిలో రంపపు మిల్లులు నడుపుకొనడానికి ఒక బిల్లునుతెచ్చి, తద్వారా లైసెన్సులు యివ్వాలనే ఆలోచన ప్రభుత్వ పరిశీలనలో పుంది.

శ్రీ . రాజిరెడ్డి (హుజూరాబాద్) :— రంపపు మిల్లులకు లైసెన్సులిచ్చే అవినీతి జరుగుతోంది, కలప దొంగరవాణా జరుగుతోంది. దానిమూలంగా ఆపడం జరిగింది ఎం. ఇప్పటికీ జంగిల్ ప్రాంతం నుంచి కట్టె కోసుకొని సిటీకి వస్తున్నారు. కరీంనగర్, హుజూరాబాద్ ఏరియాలలో అడవులు లేవు. అటువంటి చోట్లకూడా రంపపు మిల్లులను ఆపడానికి కారణమేమి ? లైసెన్సులకొరకు ఫారెస్ట్ అధికారులకు యిచ్చే లంచాలలో ఏమైనా తగ్గినదా ? రంపపు మిల్లులు ఆపడంవల్ల ఇల్లు కట్టుకొనేవారికి యిబ్బందిచాదా ? రంపపు మిల్లులకు లైసెన్సులు ఆపితే కట్టె దొంగరవాణా ఆగుతుందా ?

శ్రీ కె. జానారెడ్డి :— ఇప్పుడు రంపపు మిల్లులన్నీ నడవడం లేదనేది కాదు. చాలా నడుస్తున్నాయి. ఇప్పటివరకు లైసెన్సు పొందని, పొందివున్నప్పటికి రెన్యూవల్ చేయనివారు, మెటీరియల్ పట్టుకొన్నవి ఒక్కొటొక్కటిగా పట్టుకొని మూసుకుపోతున్నారు. తప్ప నడవడంలేదనేది లేదు. ఫారెస్ట్ 30 కి. మీ. దూరములో లేనిపుడు, అక్కడి పరిస్థితినిబట్టి డి ఎఫ్. ఓ లైసెన్సు యివ్వడానికి అవకాశం వుంది. దానిపైన ఎటువంటి బ్యాన్ లేదు.

శ్రీ బి.హెచ్. భూపతిరావు (పాలేరు) : రంపపు మిల్లుల లైసెన్సులు రద్దు చేయడం గర్హనీయమేనని నా అభిప్రాయం. అడవికి 30 కి. మీ. దూరములోపల లైసెన్సు యిచ్చివున్నట్లయితే రద్దు చేయడం కరెక్ట్. అడవులు లేని ప్రాంతాలలో లైసెన్సులు మంజూరు చేయడానికి ఏమీ అభ్యంతరం వుండకూడదు. లైసెన్సులు రద్దు చేసినతరువాత కూడ డిపార్టుమెంటు అధికారులతో కుమ్మక్కయి దొంగరవాణా ఖమ్మంజిల్లా జరుగుతోంది. అయినప్పటి కేసులు ప్రభుత్వ దృష్టికి వచ్చినవా ? బయట స్మగ్లర్స్ కాకుండా కొందరు సంఘ విద్రోహ శక్తులద్వారా కలప రవాణా అవుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చినదా ?

శ్రీ కె. జానారెడ్డి :— అధికారులతో కుమ్మక్కయి కలప కోస్తున్న సంగతి డిపార్టుమెంటుకు కంప్లెయింట్ అందనదేమో నావరకు రాలేదు. వెంటనే పరిశీలించి అటువంటి కేసుల విషయంలో చర్య తీసుకొంటాను.

శ్రీ ఎం. రామచంద్రారెడ్డి : హుజూరాబాద్ పవర్ ఎగ్జెమ్ప్టెడ్ ఏరియా అన్నారు. దానికి 30 కి. మీ. దూరము వరకు ఫారెస్ట్ లేదు. కనుక ఆ తాలూకా అంతా ఎగ్జమ్ప్ట్ చేసి లైసెన్సులు రెన్యూచేస్తారా ?

శ్రీ కె. జానారెడ్డి :— ఎగ్జమ్పన్ హుజూరాబాద్‌కు అని ఏమీ లేదు. ఫారెస్టుకు 30 కి. మీ. దూరము వరకు అని వుంది. ఫారెస్ట్ లేని నల్గొండ జిల్లాలో లైసెన్సులు పెట్టుకోవచ్చు. ఫారెస్టుకు దగ్గరలో వున్నవారు కూడ డి. ఎఫ్. ఓకు

లైసెన్సుకోసం అప్లయి చేయాలి. హుజూరాబాద్‌కు ఎగ్జామ్పన్ యివ్వలేదు. ఆ ప్రాంతములో ఎవరికైనా లైసెన్సులివ్వడానికి వీలుంది. ఆయాప్రాంతాలలో వున్న ఫారెస్ట్ పరిస్థితినిబట్టి లైసెన్సు యివ్వడానికి అవకాశం వుంది.

Selling of medicines earmaked for
F. P operations in Cuddapah Govt.
Hospital in Black Market

165—

2604-(X)-Q- Sarvasri A.Narendra, K. Nagarjuna Reddy and A G Krishna:- Will the Minister for Health and Medical be pleased to state

(a) whether it has come to the notice of the Government that a gang is selling in a large scale in Black market the medicines earmarked for the treatment of ladies particularly who undergo Family planning operation in the Cuddapah Government Hospital with the assistance of an employee by name Ramana working in the X-ray Dept ' in the said hospital :

(b) whether it is a fact that the police Sub-inspector, Cuddapah taluq raided on a house in the Bhagyanagar Colony Cuddapah and seized those medicines from there ; and

(c) if so ' the action taken ?

వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి (శ్రీ ఎన్. రామమునిరెడ్డి)

(ఎ) లేదండీ.

(బి) అవునండి. 7-5-1983 తేదీ శుక్రవారం 9 గంటల సమయంలో జయనగర్ కాలనీలో ఎం. వి. నరసింహారెడ్డికి చెందిన నెం. 7/240 ఇంటినుండి ప్రభుత్వం సరఫరాచేసిన మందులుపున్న ఒక ట్రంకుపెట్టెను కడపలోని శాలూకా పోలీసుస్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టరు పట్టుకున్నారు.

(సి) 11-5-1983 తేదీన కేసు నమోదుచేసి దర్యాప్తు జరిపారు నిందితుడు టి. వి. రమణ, మరో ముగ్గురు అనువ్యక్తి ఉద్యోగులు పై మందుల దొంగతనానికి పాల్పడ్డట్లు కేసునమోదు చేసింది. నలుగురు ముద్దాయిలపైన 21-11-1983 తేదీన కేసుపెట్టడం జరిగింది. కడప అదనపు ముసరుు జ్యుడీషియల్ కోర్టులో పి. సి. నెం. 256/83 కేసు పెండింగులో వుంది.

165—

శ్రీ ఎన్. రామమునిరెడ్డి :— దీనిలో నిందితులైన ఉద్యోగులను సస్పెండ్ చేయాలని అధికారులకు ఆదేశాలివ్వడం జరిగింది.

శ్రీ ఎ. నరేంద్ర :— మొదటి ప్రశ్నకు జవాబురేదు అన్నారు. తీసుకొన్న చర్యలేమిటంటే చెబుతున్నారు. రమణతోపాటు మరో నలుగురిపైన కేసుపెట్టి చర్య తీసుకొనడానికి ఆలోచిస్తున్నామన్నారు. మొదటిప్రశ్నకు రేదని చెబుతూ 3-వ ప్రశ్నకు పుందనడములో అర్థము ఏమిటి? ఎక్సైజ్ విభాగములో పనిచేసే రమణ తోడ్పాటుతో ఒక ముఠా పెద్ద ఎత్తున నల్లబజారులో మందులమ్ముతున్న మాట వాస్తవమా అంటే లేదని చెబుతూ రమణతోపాటు నలుగురిపైన కేసు నమోదు చేయడం జరిగిందన్నారేమిటి?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— పెద్ద ఎత్తున ఒక ముఠా బ్లాక్‌మార్కెట్ చేస్తున్నట్లు కాకుండా వేరే యింటిలో మందులు దొరికినట్లు వచ్చింది. బ్లాక్‌మార్కెట్ చేస్తున్నారా అనేది తేలలేదు. విచారణలో తేలుతుంది. బ్లాక్‌మార్కెట్ చేస్తున్నారా? ఎందుకు చేశారు అనేది తేంక లేదని చెప్పడం జరిగింది. పట్టుకొనడం జరిగిందని చెప్పాను.

శ్రీ కె. నాగార్జునరెడ్డి :— కేసు రమణమీదనేనా పెట్టింది? ఇంకా ఎవరి మీద అయినా పెట్టారా? నరసింహారెడ్డిని పోలీసువారు విట్‌నెస్‌గా పెట్టుకొని ఈ ఆఫీసర్ల మీద పెట్టినట్లు తెలుస్తున్నది. క్వశ్చన్ వేసినతరువాత ఆదేశాలు పంపించామన్నారు. ఇంతవరకు ఎందుకు సస్పెండ్ చేయలేదు? ఎంత మొత్తము పోయింది? ఎంత రికవరీ అయింది?

ఎస్. రామమునిరెడ్డి :— రమణతో పాటు రేడియోలబిస్ట్ ఖాదర్‌వలి, డార్క్‌రూం అసిస్టెంట్ జయరాం, తిరుపాల్ అనే తోటి పున్నారని తెలుస్తోంది.

మందుల విలువ 1800 రూపాయిలు. ఫ్యామిలి ప్లానింగ్ ఇష్యుకు లిమిట్ లేదు. ఎంతమనిచేస్తారో, ఎంత ఖర్చు అవుతుందో అంతా పంపించడం జరుగుతుంది. కేవలం దానికి సంబంధించిన మందులే పోయాయా లేక ఇతర మందులు కూడా పోయాయా అనేది చెక్ చేయవలసింది అడిట్ పార్టీని పంపడం జరిగింది.

శ్రీ ఎ. జి. కృష్ణ :— ఏరోజున సస్పెన్షన్ ఆర్డర్ పంపించారు. ఈ మందులు బయటకు పోవడానికి ఇతర అధికారుల ప్రమేయం కూడా పున్నదా? పుంటే వారిని ఎందుకు సస్పెండ్ చేయలేదు?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— ఈ విషయం నా దృష్టికి మొన్ననే వచ్చింది. వచ్చిన వెంటనే దానికి సంబంధించిన వారిని వెంటనే ఎందుకు సస్పెండ్ చేయలేదని మేము అధికారులను అడగడం జరిగింది. వారిని ఎక్స్‌ప్లనేషన్ అడగడం జరిగింది, వారి నుండి నేరైన సమాధానం రాకపోతే వారి మీద కూడా చర్య తీసుకుంటామని మేవవి చేస్తున్నాను.

శ్రీ ఎ. జి కృష్ణ :— మొన్న అంటే నిన్నగారా మొన్న అని అర్థమా ? ఏ చేదీన మంత్రిగారి దృష్టికి వచ్చింది ?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— ప్రశ్న వేసిన తరువాత నా దృష్టికి వచ్చింది.

శ్రీ ఎ. నరేంద్ర :— ఇది మే నెల 1983 లో జరిగింది. ప్రశ్నవచ్చింది కూడా చాలాకాలం అయింది. అక్కడ ఒక మురా పని చేస్తున్నదా, మంత్రులు నల్లబజారులో అమ్ముకున్నారా ఇవన్నీ పోలీసు వారు విచారించాలి. లేదా ఒక నిధి విధానాన్ని ఏర్పాటు చేయాలి. అలాంటి చర్యలు తీసుకున్నారా ?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— నిధి విధాన ఏర్పాటు చేసే విషయం ఆలోచిస్తున్నాము. ఇందులో ఆలస్యం జరిగిన మాట వాస్తవమే. సస్పెండ్ చేయకుండా ఎందుకు ఆలస్యం చేశారని అధికారులను అడగడం జరిగింది. ఒకరిని ట్రాన్స్‌ఫర్ చేశారని చెప్పాడు. ఎందుకు ఆలస్యం చేశారని ఎక్స్‌ప్లనేషన్ అడిగాము. వారి నుండి సరైన సమాధానం రాకపోతే వారిపై కూడా చర్య తీసుకుంటాము.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— మంత్రిగారి సమాధానం పిల్లవాడు పుట్టాడా అంటే లేదని, పేరు ఏం పెట్టారు అని అడిగితే రమణ అని చెప్పినట్లుగా వుంది. నరసింహారెడ్డి ఇంట్లో స్టోలెన్ మెటీరియల్ దొరికింది. అటువంటప్పుడు అయనను ముద్దాయి చేయాలి కదా. అతనిని ఎందుకు అరెస్టు చేయలేదు ? లేక తప్పించి వదిలేశారా ? ఆ విధంగా చెబుతారా ?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— నరసింహారెడ్డిని అరెస్టు చేసి వుండవచ్చుకాని ఆయనను విట్‌నెస్‌గా తీసుకున్నారు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— ఒక ప్రశ్న వేసినప్పుడు దానికి సంబంధించిన ఇవ ప్రశ్నలకు మంత్రిగారు సిద్ధం కావాలి, నరసింహారెడ్డిదగ్గర స్టోలెన్ మెటీరియల్ రికవర్ అయింది. ఐ. పి. సి. ప్రకారం అతను ఎక్యూజ్డ్ కావాలి.

Is he treated as a co-accused there ? Stolen property was recovered from him. Has he been treated as an accomplice or an approver ? The Minister must be prepared to face such supplementaries.

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— అతనిని విట్‌నెస్‌గా తీసుకున్నారు. మందులు ఆయన ఇంట్లో దొరికినప్పుడు నెంబరు వన్ క్రింద ఎందుకు చర్య తీసుకోలేదని అడిగాను. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తివిచారణ చేయించి బాధ్యులైన వారిమీద చర్య తీసుకుంటాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— నరసింహారెడ్డి తెలుగుదేశం పార్టి కార్యకర్త అని ఆయనను తప్పించి విట్‌నెస్‌గా మాత్రమే తీసుకున్నారా ? We have to drive him to that point, because this has been done on that. This House would like to know the facts.

(శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— అటువంటిది లేదు. అవసరమయితే అతనిమీద కూడా చర్య తీసుకుంటారు. ఇంట్లో దొరికినప్పుడు అతనుకూడా ముద్దాయిక్రింద లెక్కలోకి వస్తాడు.

(శ్రీ ఎస్. రాఘవరెడ్డి :— మందులు దొరికినప్పుడు ఇంకా సస్పెండ్ చేయడం ఏమిటి? వెంటనే డిస్మిస్ చేయాలి. దొంగతనం చేశారని, సామాను దొరికిన తరువాత సొమ్ములో వారు పట్టుబడిన తరువాత ఎందుకు డిస్మిస్ చేయలేదు?

(శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— వారిపై కేసు పెట్టబడింది. ఈరోజు వస్తుందనే సమాచారంకూడా నాపద్ద వుంది....

(శ్రీ ఎస్. రాఘవరెడ్డి :— వారిని అరెస్టు చేశారా?

(శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— అరెస్టు చేయలేదు.

(శ్రీ ఎ. సరేంద్ర :— మందులు వారి ఇంట్లో దొరికినప్పుడు రెయిడ్‌చేసిన పోలీసులుకూడా వారిని వదిలిపెడితే ఎట్లా? వారిపైకూడా చర్య తీసుకుంటారా?

(శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— తప్పకుండా చర్య తీసుకుంటాము.

Proposal To Improve Mental Hospital' Waltair

166—

2613-(M)- Q - Sri E. Vasudeva Rao:— Will the Minister For Health and Medical be pleased to state :

(a) whether the Minister for Health and Medical visited the Mental Hospital. Waltair' Visakhapatnam ;

(b) whether there are any proposals to improve the Mental Hospital, since it has been neglected ;

(c) whether there will be any assessment to provide the basic needs and improvements ; and

(d) by which time a report will be called for on the same and action taken by the Government ?

(శ్రీ ఎస్. రామమునిరెడ్డి) :—

(ఎ) అవునండి.

(బి) అవునండి.

(సి, డి.) 1984—85 సంవత్సరంలో తగిన నిధులు సమకూరుస్తూ, ఇందుకు సంబంధించిన అప్ టు డేటు ప్లాన్లు, అంచనాలతోపాటు సవివరమైన ప్రతిపాదనలు సమర్పించవలసిందిగా వైద్య, విద్యాశాఖ డైరెక్టరును కోరడం జరిగింది.

శ్రీ ఇ. వాసుదేవరావు :- నివేదిక వస్తుందని మంత్రిగారు తెల్పారు. ఒక టైమ్ లిమిట్ పెట్టి ఆ టైమ్ లోపు తెప్పించడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— మెంటల్ హాస్పిటల్స్ హైదరాబాదులో ఒకటి, అక్కడ ఒకటి వున్నాయి. వాటిని ఏ విధంగా అభివృద్ధిపరచాలో ప్రతిపాదనలు పంపవలసిందిగా వ్రాయడం జరిగింది. ఆ ప్రతిపాదనలు రాగానే అభివృద్ధి పరచాలనే సంకల్పంలో ప్రభుత్వం వుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఇ. వాసుదేవరావు :— ఎంత టైములో వారు తెప్పించగలరు అని అడిగాను. దానికి ఆన్సరు చేయకుండా దాటవేశారు.

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— టైము లిమిట్ అంటే చెప్పటనే నివేదిక పంపించండి అంటే రెండు మూడు నెలల్లో వస్తుంది.

శ్రీమతి గ్రంథి మాధవి (విశాఖపట్నం-I) :— సంబంధిత్రులు రిపోర్టు పంపించమని చెప్పినట్లుగా చెప్పారు. మెంటల్ హాస్పిటల్ నుంచి ఎంతమంది నుండి—దానిని రిపేరు చేయడానికి అయితేనేమి ఓగతా అవసరాలకు తీర్చడానికి అయితేనేమి ఏదైనా రిప్రజంటేషను వచ్చిందా? రెండవది, మానసికంగా అనారోగ్యానికి గురైన వారికి—జాయిన్ చేసుకున్నవారికి, ట్రీట్‌మెంటు పొందుతున్న వారికి ట్రీట్‌మెంటు అయిన తరువాత పంపించే వారికి అందరికి కలిపి స్త్రీల విషయంలో ఒకటే సెల్‌వుంది. అందుకని కొత్తగా రెండు మూడు సెల్స్ ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. అవి ఏర్పాటు చేస్తారా?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— చిన్న చిన్న రిపేర్లు వుంటే నేను వెళ్ళినప్పుడు యింజనీరుతో మాట్లాడి చేయమని చెప్పడం జరిగింది. స్త్రీలకు కొత్త వార్డును పెట్టాలనే విషయానికి వస్తే మెంటల్ ట్రీట్‌మెంటులో యిదివరకున్న దాని కంటే కొత్తగా మార్పు వచ్చింది. ఇక్కడకు వచ్చి వెళ్ళిన తరువాత యింటి వద్దనే వుంచి పేషంట్సుకు సలహాలు యిచ్చి ట్రీట్ చేయడం అనేది కొత్తగా వచ్చిందని చెప్పడం జరిగింది. ఉన్నటువంటి వాటిని సక్రమంగా వినియోగించుకొని కొత్తగా ఏదైనా ఎక్విప్‌మెంటు తీసుకోవలసి వుంటే దాని అభివృద్ధి గురించి, వివరాలు యివ్వమని కోరడం జరిగింది.

శ్రీ డి. కె. నమరసింహారెడ్డి :— అధ్యక్షా, మంత్రిగారు మెంటల్ హాస్పిటల్ సందర్శించారు వారికి పరిస్థితి పూర్తిగా అవగాహన అయి వుంటుంది. ఈ హాస్పిటల్ అభివృద్ధికి ఒక రిపోర్టు పంపించమని అడిగామన్నారు. కొన్ని ఆర్గనైజేషన్సు నుండి యిదివరకు కొన్ని రిపోర్టు ప్రభుత్వానికి వచ్చాయి. ఒక మెంటల్ పేషంటును తీసుకుపోవాలంటే—హ్యాండికాప్డ్ అయితే ఏదో యిబ్బందితో పోతారు—

Unlike the handicapped people, necessarily one Attendant has to go along with the patient to the hospital,

బీదవారు తీసుకొని పోయి అడ్మిట్ చేయాలంటే యిబ్బందికరము. కొన్ని రూల్సు రిజిడ్‌గా వున్నవి. వాటిని లిబరలైజ్ చేస్తూ ఎటెండెంటును తీసుకుపోయి పేషంటు అడ్మిట్ అయి ట్రీట్‌మెంట్ అయిన తరువాత తిరిగి తీసుకుపోవడానికి దానుపోను వారికి ఫ్రీ బస్ పాసు యివ్వాలని అట్లాగే మిగతా విషయాలతో రిప్రజంటేషను యిచ్చిన మాట వాస్తవమా? దాని గురించి ప్రభుత్వం చర్య తీసుకుంటుందా?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— అటువంటి రిప్రజంటేషను వచ్చినటువంటి మాట వాస్తవమే. కొన్ని కేసులకు యిక్కడి నుండి పంపించే వాటికి, వారికి చార్జెస్ యివ్వడం జరుగుతున్నదని నాకు తెలుస్తున్నది. ఎటెండెంటు గురించి అంటే పరిశీలిస్తామని పనవి చేస్తున్నాను.

SRI K BAPIRAJU (Karalur) :- In regard to engineering section it is shown the engineers working in the hospital are under the control of R & B Department. I would like to ask the Minister one point If he can take the engineers on deputation to work under the control of the Superintendent of the Hospital he can have control on them and he can get a separate allocation.

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— ఆ విషయం కూడ ప్రభుత్వ ఆలోచనలో వుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ బి. సమ్మయ్య :— ఆ అసువత్రి యింతకాలం నుండి నిర్లక్ష్యం చేయబడిందని మంత్రిగారు ఒప్పుకున్నారుగదా. 84—85వ సంవత్సరానికి మీరు కేటాయించిన నిధులు ఎన్ని? అక్కడ సూపరింటెండెంటు నుండి ఎన్ని నిధులు కావాలని కోరబడింది? ఎన్ని కేటాయించారు? ఎప్పటి వరకు నార్మల్ పొజిషనులోకి డెవలప్ చేయగలుగుతారు?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— 84—85వ సంవత్సరానికి సంబంధించి ఫిగర్స్ నావద్ద యిప్పుడు లేవు. 83—84వ సంవత్సరానికి హైదరాబాదు మెంటల్ హాస్పిటల్‌కు 25 లక్షల 38 వేల 500 రూపాయలు, వాల్తేరు హాస్పిటల్‌కు 12 లక్షల 31 వేల 400 రూపాయలు కేటాయించడం జరిగింది.

కె. ప్రభావతమ్మ (రాజంపేట) :— ఒకటి హైదరాబాదులో ఒకటి విశాఖపట్నములో వున్నవని మంత్రిగారు చెప్పారు. నిజమే. కాని కడప, చిత్తూరు జిల్లాల నుండి మెంటల్ పేషంట్సును తీసుకురావాలంటే ప్రజలు పడే యిబ్బందులను దృష్టిలో పెట్టుకొని తిరుపతిలో గాని కర్నూలులో గాని కొత్త మెంటల్ హాస్పిటల్‌ను ఓపెన్ చేయడానికి యీ ప్రభుత్వం చర్య తీసుకుంటుందా?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— కొత్తగా స్థాపించాలనే విషయములో ఏమీ ఆలోచన లేదు. ఇప్పుడు ట్రీట్‌మెంటును సంబంధించి కొన్ని మార్పులు వచ్చినవి. ఎందుకంటే కొంత మంది డాక్టర్సును సెకాట్రిక్ ట్రేనింగు యిచ్చి పి.హెచ్.సి.లో వేసి తద్వారా వారు పరిమినరీ ట్రీట్‌మెంటు యివ్వడానికి వీలుంటుందని, ఎమ్యూట్ కేసులను మాత్రమే యీ హాస్పిటల్స్‌లో చేర్పించాలనే విధంగా యీ సంవత్సరము నుండి డాక్టర్సును ట్రేనింగు యివ్వడం జరుగుతుంది.

శ్రీ యం. స్వరాజ్యం (తుంగతుర్తి) :— హైదరాబాదులో వున్న హాస్పిటల్‌ను మంత్రిగారు ఎప్పుడైనా విజిట్ చేశారా? రెండవది, అక్కడ ఎంతమంది డాక్టర్సు వున్నారు? ఈ మధ్యన నేను ఒక పేషంటును తీసుకపెళ్ళాను. 8 నెలల క్రిందట ఆ పేషంటును అక్కడ చేర్పించాను. తరువాత ఆమెను చూడడానికి పోతే మిస్టరు పెచ్చి ఏచారిస్తున్నానండి ఆ పేషంటు చనిపోయిందని చెప్పింది. చాలా హృదయ విదారకమైన విషయం. నేనే చేర్పించాను. తిరిగి ఆ రుణముందానికి ఏమి సమాధానం చెప్పలేని పరిస్థితిలో పడిపోయాను. ముందుతో ఆరోగ్యంగా వుండి వది మెంటల్ కేసు తప్ప. ఏ కారణాన చచ్చిపోయిందంటే డయొరియా అంటున్నారు గాని సరైన ట్రీటు మెంట్ పెట్టక చంపారనే అనుమానంవుంది. అది పరిశీలించాలి. పైగా అక్కడ బంజరు దొడ్డిలాగా డ్యూలో పేషంట్సు నిలబడి వుంటారు, ఏమి సంగతి అని ఆర్. ఎం. ఓ. ను అడిగితే యిక్కడ డాక్టర్సు చాలా తక్కువగా వున్నారు. పత్తిడి ఎక్కువగా వుంది. ఆసుపత్రిని అభివృద్ధి చేస్తే అభ్యంతరం లేదని చెప్పారు. ఒకసారి విజిట్ చేయండి. డాక్టర్సును పెంచడానికి ఏమైనా ఆలోచన వుందా ? నేను చెప్పిన కేసు విషయములో విచారణ చేస్తారా ?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— ఆ హాస్పిటల్‌ను విజిట్ చేయడం జరిగింది. సెరస్సిస్ ఒకటి రెండు వున్నవి, ఎక్కువ లేవని చెప్పడం జరిగింది. యార్డిస్టిక్ ప్రకారముగా దానిని డెపలప్ చేయాలని ప్రపోజల్సును సూపరింటెండెంటు పంపించడం జరిగింది. దాని గురించి పరిశీలిస్తున్నామని మనవి చేస్తున్నాను. కేసు విషయం క్లియరుగా వారు యిస్తే తప్పకుండా విచారణ జరుపుతాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— విచారణ జరుపుతామన్నారు, బాగానే వుంది. ఒక పేషంటును అడ్మిట్ చేసిన తరువాత వారు పోయి అడిగితే చనిపోయిందని చెప్పారు. అసలు చనిపోయిందని తెలియజేయవలసిన బాధ్యత వారికి లేదా? ఏ పరిస్థితులలోనైనా పూర్తి విచారణ జరిపించండి. దానిమీద యాక్షను తీసుకోవలసిన అవసరం వుంది. తెలియజేయకుండా తమ యిష్టా రాజ్యం చేసే వద్ధతి ఏమిటీ? హాస్పిటల్ తీరు ఏమిటో విచారించాలి.

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— తప్పకుండా విచారణ జరిపిస్తాము.

కుమారి టి. వెంకటరత్నం (చీపురుపల్లి) :— అధ్యక్షా, స్వామ్యం గారు చెప్పినట్లు ఆ స్త్రీని హాస్పిటల్‌లో జాయిన్ చేయడం జరిగింది. ఈ విషయం నాకు తెలుసు. అయితే అక్కడ జరిగింది ఏమంటే ఆ స్త్రీకి ఎవరు లేరని అనాథ అని స్వరాజ్యం గారు చెప్పి అందులో జాయిన్ చేశారు. ఆమె జబ్బు చేసి చనిపోవడం వెంటనే స్వరాజ్యంగారి అడ్రస్ తెలుసుకొని యిన్‌ఫార్మ్ చేయడానికి ప్రయత్నం చేయడం జరిగింది. అందుకని చనిపోతే తెలియజేయలేదు అని ఏదో పెద్ద కేసు జరిగినట్లు విచారణ జరిపించాలనడం తప్పు.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. నాగార్జునరెడ్డి :— మానసిక రోగులలో డిఫరెంటు టైపు వున్నారు. ఏక్స్‌టీర్మ్ కేటగిరీ వుంటారు. ఎ బి సి డి, అని కేటగరీలు వున్నా అందరిని ఒకే పెద్ద హాల్‌లో వేస్తారు. నేను కూడ వెళ్ళాను.

మిన్టరు స్పీకరు :— పేషంటుగానా ?

శ్రీ కె. నాగార్జునరెడ్డి :— పేషంటును తీసుకొని వెళ్ళాను. అయితే ఆ హాస్పిటల్‌కు మీరు పోయినా ఎవరు పోయినా పిచ్చి ఎక్కుతుంది. మంత్రిగారి సమాధానాలు అట్లాగే వున్నవి. మేము చెప్పేది అట్లాగే వుంది. అక్కడ గుణుపు శ్యలను కొట్టడం తప్ప తిండి పెట్టరు.

We may take credit stating that this is the best hospital in India.

కాని అక్కడ విపరీతంగా కొడుతారు. పేషంట్సు ఆ కొట్టే వారిని చూచి భయపడి ఒక మూలకు దాక్కుంటారు. కేటగరీస్‌ను బట్టి వార్డ్సు వేరే పెట్టాలి. ఇవాళ మెంటల్ డిరేల్‌మెంటు వచ్చిన వారికి డిఫరెంటు టైపు ఆఫ్ మోడర్న్ టెక్నిక్స్ వచ్చినవి.

పున ప్రభుత్వం యేదైనా చర్య తీసుకుంటుందా ? ఈ పేషంట్స్‌ను కొత్తగా ట్రీట్ చేసి దానికి పి. హెచ్. పి. లకు యిస్తామంటే ఆ పి. హెచ్. పి. ల లోనే డాక్టర్లు ఉండరు. వారికి ట్రయినింగు యిచ్చి పి. హెచ్. సి. వారు సర్టిపై చేసిన తర్వాత వారు సరిగా ట్రీట్ కావడం లేదని యిది చేయడం భావ్యం కాదు. ఇదే కాక కొంతమంది పేషంట్స్ 10 సంవత్సరముల నుంచి అక్కడనే ఉన్నారు. వారి వరిస్థితి యేమిటి ? వారిని అక్కడ పర్మనెంటుగా పెట్టుకుంటున్నారు. వారిని డిస్‌చార్జ్ చేసి వేరే పేషంట్సుకు యిచ్చే అవకాశం ఉందా ? 10-00 a. m.

శ్రీ ఎన్. రామమునిరెడ్డి :— ఇప్పుడు అక్కడ సెపరేట్‌గా యాక్యూట్ కేసెస్, మామూలు కేసులు దాని డిఫరెంట్ కేటగిరివైజ్ వార్డ్స్ ఉన్నాయి. కొన్ని క్రానిక్ కేసులు బాగా రోగం ముదిరిపోయిన పేషంట్సుకు అక్కడ జనరల్ వార్డు

అని పెట్టి అక్కడనే ఉంచడం జరుగుతోంది. అభివృద్ధి వరచపలసిన అవసరం యెంతైనా ఉంది. దానిని గురించి ఆలోచిస్తున్నామని మనవి చేస్తున్నాను.

Mr. Speaker :- On Nos 167 and 168 were postponed.

Establishment of Autonagar Near Venkatachalapathi Cotton Mills at Tiruchanuru Village, Chittoor District

169—

*2600-(Y)-Q.—Sarvasri P Rajam, (Narella) A. Narendra, A. G. Krishna, K Venkateswararao (Kallapur) :— Will the Minister for Revenue be pleased to state ;

(a) whether N. Sankara Reddy, a resident of Ampalem, Srikalahasti tq, Chittoor Dist has obtained patta from the Revenue officials for 11 acres of land near Sri Venkatachalapathi Cotton Mills at Tiruchanuru village ;

(b) whether it is a fact that the above land costs 41 lakhs per 1 acre ;

(c) whether any scheme was under consideration of the Government at any time to establish autonagar in the above land ;

(d) if so, on what basis the said land was given to a private person ; and

(e) whether there is any proposal to cancel it, in case it was given illegally ?

రెవెన్యూ శాఖ మంత్రి : (శ్రీ పి. మహేంద్రనాథ్)

ఎ) లేదండీ.

బి, సి, డి, ఇ) ఈ ప్రశ్నలకు తావులేదు.

క్వశ్చన్. 169.

శ్రీ ఎ. జి. కృష్ణ : ఈ శంకర్‌రెడ్డికి 11 ఎకరములు భూమికి పట్టాయివ్వడం జరిగింది. మంత్రిగారు కాదని అంటున్నారు. దయచేసి క్లుప్తంగా తీసుకొని హవుస్‌కు కరక్ట్‌గా చెప్పగల్గుతారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— నేను కరక్ట్‌గానే చెప్పినాను.

శ్రీ ఎ. నరేంద్ర :— ఇవ్వుడే పెపిపిక్‌గా అధ్యయనం జరిగింది. అన్నిటికి లేదని మంత్రిగారు పత్యుత్తరం చెప్పి సమాప్తం చేసుకోగల్గితే, సరియైన సమా

భారం యిచ్చిన వారు కాదు. ప్రభుత్వం దీనిమీద మరల ఎంక్వయిరీ చేయడానికి సిద్ధంగా ఉందా ? వాస్తవాలను తెలుసుకొని విజమా ? కాదా నిర్ధారణ చేసి సభకు చెబుతారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— వారు అడిగింది యీ తిరుచూరు గ్రామములో 11 ఎకరములు భూమి శంకర్‌రెడ్డి అనే వారికి యీ ఎస్టేట్ ఎబాలిషన్ యాక్టు క్రింద యిచ్చినారా అనేది వారి భావన అనుకుంటున్నాను. కాని ఆ ఊరి శివార్లో యివ్వ బడలేదని చెప్పినాను.

శ్రీ ఎ. నరేంద్ర :— ఆ ఊరేనని మేము చెబుతున్నాము. కాదని మంత్రి గారు చెబుతున్నారు. శంకర్‌రెడ్డి గారికి యెక్కడ యిచ్చినారు ? శంకర్‌రెడ్డి గారికి ఆ ఊరిలో కాక యింకొక ప్రక్క ఊరిలో యిచ్చినారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఆమనవేడు అనే గ్రామములో వారి తండ్రి గారు కొనుగోలు చేసిన భూమిని సెటిల్‌మెంటు ఆఫీసరు విచారణ జరిపి రైత్వారీ పట్టా యిచ్చినారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— బోర్డర్ అంటే యెట్లా ? ఇప్పుడు రోడ్డు ఉందంటే యీ రోడ్డుకు యివతలవైపు ఒక తాలూకా అవుతుంది. అవతలివైపు యింకొక తాలూకా అవుతుంది. నేను అనేదేమిటంటే అక్కడ యీ 11 ఎకరములు భూమి యింతకు ముందు ఒకసారి ఆటోనగర్‌కు కేటాయించాలని ఆలోచన చేసినారా ? ఆ రకంగా పబ్లిక్ పర్పస్ కొరకు ఆటోనగర్ కొరకు కేటాయించాలని ఆలోచన చేసినారా తర్వాత యిండివిడ్యువల్‌గా ఒక వ్యక్తికి యెందుకు యిచ్చినారు ? ఆటోనగర్ కొరకు యెందుకు యివ్వలేదు ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఆటోనగర్ ప్రశ్న ఉత్పన్నం కాదు. ఇది ఎస్టేట్ ఎబార్షన్ యాక్టు క్రింద యినాం భూముల క్రింద కొనుగోలు చేసి వారి అనుభవంలో ఉన్నటువంటి భూమి మమ్ములను రైత్వారీ పట్టాదారులుగా గుర్తించాలని వారు సెటిల్‌మెంటు ఆఫీసరు దగ్గర అర్జీ పెట్టుకున్నారు. సెటిల్‌మెంటు కోర్టులో వారికి రైత్వారీ పట్టా యివ్వడం జరిగింది. ఆటోనగర్‌కు అన్న ఆలోచన ప్రభుత్వం చేయలేదు.

శ్రీ ఎ. నరేంద్ర :— అదే నిజమై అయితే యీ శంకర్‌రెడ్డి అనే ఆయన పేదవారు కాదు. ఆస్తివరుడు. ఆస్తివరుడుగా ఉన్నటువంటి శంకర్‌రెడ్డికి రైత్వారీ పట్టా యివ్వడంలో ఉద్దేశ్యం యేమిటి ? శంకర్‌రెడ్డి రాజకీయ వత్తిడి తీసుకు వచ్చి ఆ భూమిని స్వాధీనం చేసుకొనే ప్రయత్నం చేసి దానిని తీసుకున్నారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఇక్కడ ధనవంతుడు, దరిద్రుడు అనే ప్రశ్న కాదు. ఆ ఎస్టేట్ ఎబాలిషన్ యాక్టు క్రింద విచారణ అంటే ఆ భూమిని సాగు

చేసే వారని ఆ యాక్టు క్రింద విచారించి, నాకు ఎగ్జిబిట్ అప్పగా ? కాదా ? విచారించిన తర్వాత సెటిల్‌మెంటు కోర్టు వారికి రైర్వాలీ పట్టా యిస్తారు. కనుక వారి మనస్సులో నుంచి ఒక అనుమానం పోవాలి. ఇది గవర్నమెంటు లేండ్ కాదు. ఇది యినాం లేండు. శ్రీనాందారు అమ్మియున్నారు. నీరు కొన్నారు. ఆ కొన్న భూమిని ఎస్టేటు ఎబాలిషన్ యాక్టు క్రింద సెటిల్‌మెంటు ఆఫీసరు విచారణ చేసి వీరికి రైర్వాలీ పట్టా సర్టిఫికెట్ యిచ్చినారు.

శ్రీ ఎం. వెంకట్రామనాయుడు (చంద్రగిరి) :— అధ్యక్షా, తిరుపతి సమీపంలో చిత్తూర్ గ్రామము ఉంది. దామినేడు కూడా దానికి సమీపంలో ఉంది. దాని యిర్కుడ వీరు రోరీయం గ్రామాలుగా యినాం ఎస్టేటు క్రింద ఉండడం వల్ల అక్కడ ఎవరుగుట శోభనాద్రి కాళహస్తి వాస్తవ్యుడు తిరుపతిలో ఒక ఎడ్వకేటుగా ఉంటూ ఒకనాడు కూడా పకీలు పని చేయనివాడు యీ ఎస్టేటు ఆఫీసర్లను పట్టుకోవడం, పెద్ద పెద్ద నాయకులకు డిన్నర్లు యివ్వడం, పెద్ద పెద్ద ఆఫీసర్లకు టీ పార్టీలు యివ్వడం ఆ విధంగా వేలాది ఎకరములు భూమి దురభకోణం చేయడం యివన్నీ ఆ చుట్టుప్రక్కల జరుగుతూనే ఉంది. శ్రీ శంకర్‌రెడ్డి గారికి యీ 11 ఎకరముల భూమి కాళహస్తిలో చిత్తూర్ పద్ద యిచ్చినారు అనడం దాని వెనుక రాజకీయ నాయకులకు సంబంధం ఉందని ఆంధ్రపత్రికలో ప్రచురించడం యీ విధంగా యెన్నో వేలమందికి అక్కడ అన్యాయంగా యీ ఎస్టేటు ఆఫీసరు ఎ. డి. వి. రెడ్డి అనే ఆయన రిటైర్ అయిపోయిన తర్వాత కొన్ని ముద్రలు పెట్టుకుని యివరెవరికి పట్టాలు కావాలో వ్రాసి యిచ్చి, దానిని గవర్నమెంటు జాబితాలో గవర్నమెంటు అథారిటీస్ అక్కౌంటులో వ్రాసుకోమని అర్జీలు పెడితే ఎ. డి. వి. రెడ్డిగారు ఆది నమ్మేదానికి లేదు, యిది పురల గవర్నమెంటు అపీలుకు పోతుందని చెబుతూ ఉన్నారుకదా, ఆవిధంగా చెప్పేటప్పుడు రెవెన్యూ డిపార్టుమెంటు వారు దానిపైన చర్య తీసుకోకుండా యెందుకు వదిలిపెట్టినారు ? ఈ విధంగా పత్రికలో ప్రకటించేటట్లు చేస్తున్నారు ? కనుక యికపైన చిత్తూర్, దామినేడు, మంగళం యీ తిరుపతి చుట్టుప్రక్కల ఉండేటటువంటి గ్రామాలలో యెవరెవరికి యీ విధంగా బోగస్ పట్టాలు యిచ్చినారు ? ఆ బోగస్ పట్టాలతో యెంతమందిని రెవెన్యూ వారి ఎక్కౌంటుతో జాయిన్ చేసుకున్నారు ? శక్తిహీనులుగా ఉండేవారిని యెంతమందిని జాయిన్ చేసుకోకుండా వదిలివేసినారు ? వీటిపైన యిప్పుడయినా రెవెన్యూ వారు సరియైన చర్య తీసుకుంటారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఎస్టేటు ఎబాలిషన్ యాక్ట్ క్రింద కోర్టుస్థాయిలో విచారణ జరిపి ఆ అధికారి అక్రమానికి, అన్యాయానికి పాల్పడితే గౌరవసభ్యులు చెప్పిన సమాచారం నాకు అందిస్తే దానిని విచారణ చేయించడానికి ప్రభుత్వానికి యిటువంటి అభ్యంతరం లేదు. కాని ఎజీ ఏ కోర్టు ఒక తీర్మానం చేసినతర్వాత

దానిపైన అపీలుకుకాని, రివిజనుకుకాని అంతకంటే పై కోర్టులోకి వెళ్ళాలికాని యితర త్రా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా దానిని రీఓపెన్ చేసే అవకాశం వేరేమో అనుకుంటున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబునగర్) :— ఇప్పుడు యీ రైర్వారీ పట్టా సర్టిఫికేట్ ఇచ్చినారు. అక్కడ దాదాపు 8 సంవత్సరాలుగా యీ రైత్వారీ పట్టా సర్టిఫికేట్స్ ఇవ్వడంలో కుంభకోణం జరిగింది. అక్కడసెటిల్‌మెంటు ఆఫీసరును గత ప్రభుత్వంలో వీరిపై అవినీతి ఆరోపణలు వచ్చినాయని ట్రాన్స్‌ఫర్ చేసిన తర్వాత కూడా, అప్పుడు రెవిన్యూ మంత్రిగా ఉన్నవారు వీరికే రికమెండు చేసి ఆ ట్రాన్సఫర్ కేన్సిల్ చేయించి మూడుసార్లు అక్కడనే ఉంచి యీ కుంభకోణానికి తోడ్పడినట్లు తెలుస్తున్నది. కనుక ఆ మొత్తం రైత్వారీ పట్టాలన్నింటిపైన ప్రభుత్వం తిరిగి విచారణ చేయించి చెప్పడానికి సిద్ధంగా ఉందా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— గౌరవసభ్యులు చంద్రశేఖర్‌గారు లాయరు. ఆ కారణం చదివి అవకాశం ఉందని చెబితే పరిశీలిస్తాము.

శ్రీ పి. చంద్రశేఖర్ :— అక్కడ అక్రమాలు జరుగుతున్నాయని ప్రజల నుంచి ప్రభుత్వానికి వినతి పత్రాలు వస్తున్నాయి. అటువంటి దానిలో విచారణ జరిపించడానికి అభ్యంతరం యేమి ఉంది ? సస్పెండెడ్ కేన్సిల్ చేయడానికి వీలు ఉందా ? లేదా ? అనేది కాదు. ప్రొసీజర్ రాంగ్ ఉంటే దానిని తెలుసుకోవచ్చును కదా ? దానిని తెలుసుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— నేను యిప్పుడే మనవిచేసినాను. సెటిల్‌మెంటు ఆఫీసరు వ్యక్తిగతంగా శాసనానికి విరుద్ధంగా అక్రమాలు జరిపి ఉన్నట్లయితే ఆ సమాచారాన్ని నాకు అందచేస్తే దానిని విచారణ చేయిస్తానని చెప్పినాను.

శ్రీ ఎమ్. వెంకటరామ నాయుడు :— సెటిల్‌మెంటు ఆఫీసరు ఇనాం పట్టా భూముల విషయంలో అనేక దురాగతాలు చేస్తున్నారు. గతంలో డిస్మిస్ చేయడానికి ప్రయత్నిస్తే, ఆనాటి మంత్రి వర్గం ఏమి చేయలేకపోయింది. ఆయన నవాబు రాజులాగా కాలం గడుపుతున్నాడు. ఆయనపై వున్న రిపోర్టులను బయటికి తీసివేయ విచారణ చేస్తారా ?

శ్రీ టి. సీతారాం (ఆముదాలవలస) :- శోభనాద్రి అనే అడ్వకేట్, ఎ.డి.వి. రెడ్డి అనే సెటిల్‌మెంట్ ఆఫీసరు, ఇద్దరు కుమ్మక్కయి, ఇనాం పట్టా భూములపై దురాక్రమణలకు పాల్పడినట్లు తెలుస్తున్నది. శంకర్‌రెడ్డి అనే ఆసామి ఎంతో దికి అన్యాయంగా పట్టాలు యిచ్చారు. శంకర్‌రెడ్డి గాని, ఎవరయినా గాని, గిన ఈ అవకతవకల మీద సరియైన దర్యాప్తు జరపడానికి ప్రభుత్వము చర్యలు కొంటుందా ? లేక దర్యాప్తు కమిటీని వేస్తుందా ? సెటిల్‌మెంటు ఆఫీసరును

గతములో రెండు పర్యాయాలు బదిలీ చేస్తే, ఆనాటి రెవెన్యూ మంత్రి తిరిగి అక్కడే రీయిన్‌స్టేట్ చేశారు. సెటిల్‌మెంట్ ఆఫీసరును అక్కడ నుండి బదిలీ చేస్తారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— గౌరవ సభ్యులు చెప్పినదంతా కరెక్టయింట్ మాపములో నాకు అందజేస్తే, పరిశీలన చేయిస్తాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— వాస్తవాన్ని మంత్రిగారు సభ ముందు పెట్టారా ? పట్టాలు ఎప్పుడు ఇచ్చారు ? పట్టా రద్దు ఎప్పటికప్పుడు అప్లికేషన్స్ యిచ్చారు ? ఎలమంచి విషయంలో ఈ అవకతవకలపై ఎంక్వయిరీ చేశారు ? ప్రభుత్వము ఎంక్వయిరీ చేసిన రెవెన్యూ ఎలమంచికి పట్టాలు యిచ్చారు? తిరుపతి చుట్టుప్రక్కల భూములను యిప్పుడు, పరిశ్రమలను పెట్టించడం, ముఖ్యమంత్రి గారి అన్నదీయులకు ఇస్తే మాకేమి అభ్యంతరములేదు. ఏదో ప్రజలే తీర్పు ఇస్తారు?

(ఇంటరప్షన్స్)

ప్రతిసారి కాంగ్రెసు మంత్రుల మీద, మెంబర్ల మీద మాట్లాడుతూ పుంటే మేము వింటూ వూరక వుండాలా ? ? .... (ఇంటరప్షన్స్)
వాళ్లు మాట్లాడుతున్నపుడు మేము ప్రశాంతంగా పున్నామా లేదా ?

I am on may legs I am putting two supplementaries They have no business to interrupt me. Whatever it is Sir, I made an observation, whether it is passing observation or relevant observation, the Hon'ble Minister knows it. Let not the Members feel and unnecessarily be alarmed over that.

కొన్ని వివరాలు అడిగాను. వాస్తవం ఇక్కడున్న సభ్యులకు తెలియాలి. దీన్ని కంప్లీటుగా సెక్రటరీతోనో, విచారణ జరిపించడానికి మంత్రిగారు సిద్ధంగా పున్నారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఇప్పుడే మనవి చేశాను. శంకరరెడ్డిగారు ఈ భూమిని 10—11—81 న స్టేట్ అబాలిషన్ యాక్ట్ క్రింద 13 ఎకర్లాల 59 సెంట్లను తమచేత రైతువారి పట్టా పొందారు. ఈ భూమి 7—7—1957 లో వారి తండ్రిగారు కొన్నట్లు,వారు కొన్ని కాగితాలు వారి ఎదుట పెట్టారు. దానితోపాటు ఇంతకాలం 1957 నుండి విచారణచేసే తేదివరకు వారి అనుభవంలో వున్నట్లు సాగుచేస్తున్నట్లు రశీదులు చూపారు. వీటన్నిటి ఆధారంపైన సెటిల్‌మెంట్ ఆఫీసరు ఫయినల్ ఫయిండింగ్స్ ఇచ్చి, వారి పట్టా వారికి యిచ్చారు. దీనిలో సాధారణంగా ఏ దోష కనబడలేదు. గౌరవ సభ్యులు వారు లా తెలిపినవారే. వారిదగ్గర ఇంకను ఏమయినా అధనంగా సమాచారముంటే, వారు నాకది పంపితే, అది ప్రభుత్వ విచారించతగ్గ విషయం అయివుంటే తప్పకుండా విచారణ చేయిస్తాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— మంత్రిగారు నన్ను లా తెలిసినవారని అన్నారు.

With your permission, on behalf of the Minister for Law & Municipalities I beg to lay on the Table a copy of the Rules of the Assistant Accounts Officer of the Andhra pradesh Housing Board issued in G. O. MS; no: 40. H.M.A. & U.D Department (Housing) dated 25-8-1982 and published at pages 84,85 of the Andhra pradesh Gazette dated: 10-2-1983, as required under sub-section (3) of section 70 of the Andhra pradesh Housing Board Act, 1956.

4) Re- Ad-hoc (recruitment) Rules for public Relation Officer of A P. Housing Board'

Sri S. Ramamuni Reddy:- Sir, with your permission, on behalf of the Minister for Law and Municipalities, I beg to also lay on the Table of the House a copy of the Adhoc (Recruitment) Rules for the post of public Relation Officer of the Andhra pradesh Housing Board issued in G O; Ms: No: 43, HMA & UD:, Department dated: 8-10-1982 and published at pages 15-16 of the Andhra Pradesh Gazette dated; 13-1-1983 as required under sub-section (3) of section 70 of the Andhra Pradesh Housing Board Act, 1956.

MR: SPEAKER :- Papers laid!

GOVERNMENT BILL

Andhra Pradesh Prevention of Dangerous Activities of Communal offenders Bill, 1984.

శ్రీ ఎన్. టి. రామారావు : అధ్యక్ష, ఆనాడు గౌరవనీయులైన కొంతమంది సభ్యులు సభా సమావేశములు దగ్గర ఉన్నప్పుడు దీని మీద యింత ఆలస్యం యెందుకు జరిగిందని అన్నారు. ఆ విషయం మనవిచేస్తున్నాను. ఇది మన గౌరవనీయులైన అధ్యక్షులు అక్కడ అనుమతి పొందిరావడానికి 3 మాసాలు తీసుకున్నారు. అ ప్రవిడెన్షియల్ యినస్ట్రక్షన్ తీసుకురావడానికి ఆలస్యం జరిగింది. కాబట్టి యిప్పుడిది ప్రవేశపెట్టడం జరిగింది. ఈ ఆలస్యానికి కారణం తెలియ జేస్తున్నాను. అదే విధంగా ఒకరిని నిర్దేశించింది కాదు. ఈ నాడు ఉన్నటువంటి మతకల్లోలాలను వీటిని నివారించడానికి పరిశుద్ధమైనటువంటి శ్రద్ధతీసుకొని సమాజాన్ని కాపాడడానికి శాంతిభద్రతలను పరిరక్షించడానికి యిది ఉద్దేశించబడింది. కనుక తమ ద్వారా గౌరవసభ్యులు యీబిల్లును అంగీకరించవలసిందిగా కోరుతున్నాను.

SRI A. MADAN MOHAN :- Sir' it is very unfortunate that so many issues have been raised in the House by me and the other opposition Leaders in opposing this Bill. The Chief Minister has not been able to answer to any one of those points. I said it is nothing but a duplicity of Legislation. It is a tyranny of the Legislation.

(INTERRUPTIONS)

SRI A. MADAN MOHAN :- Sir. I am not to be dictated here by any Member. I have told many times. I have also told that I know as to in what language I have to speak. The Hon'ble Members should bear it in mind.

It is a Legislative tyranny. We have said there is already an Act which has been contained under I. P. C. That has been contained in Criminal Law Amendment Act. This has been contained under Prevention of National Security Act and it has been contained under various other legislations. In spite of the fact that they have already been contained in so many provisions, well the Government through this situation can certainly, effectively use this legislation if at all it is seriously and sincerely interested in trying to exercise the power for a democratic and for a justifiable reason. There is no need-what so ever for this Bill to be brought about and I have also made it very clear as to why the Ordinance was passed at a time when there was no communal trouble. In fact I can understand if an ordinance has been issued by this Government at the time when the communal trouble fomented in the twin cities. It has happened some where in the month of August and then - this has been brought somewhere in the month of January in

the next year and at a time you have brought it when absolutely either before or after - there was no incident. That only speaks, that you wanted to clothe yourself with more autocratic powers. This is what I said - that this is not a correct approach. This is not a democratic approach. Unless he explain as to where was the need for him to have issued such an ordinance and under what convincing grounds and how did he justify in issuing such an ordinance and how, now it can come here for the legislation of this particular aspect

Second thing is - about political approach. In Calcutta conclave, the Chief Minister - who was a party to that Calcutta conclave, has stoutly opposed NASA. I would like to ask - whether this piece of legislation is more draconian or not. It is a draconian legislation that you are bringing about You speak in the name of democracy and now - when you oppose NASA - how you come in the same breathe asking for this Legislation? It is alright - you have a brute majority.

You can pass this legislation. That is a different issue - but people are there to question your motives that you are not democratic - because people must have placed you without understanding the political limits. or the merits and demerits, when you stoutly opposed in the Calcutta conclave about NASA. Now you got much worse legislation here and you are saying that well, that is not sufficient and you want to clothe yourself with more autocratic powers! How can one understand that you are a democratic? And in what way you con convince this House and to the Members that you meen what you say—and that you are a democratic. This is nothing—but I told many time to you that this is a typical dictatorian approach. This is not a democratic approach. I am sorry to make this observation

we have brought it to your notice that there are enough provisions under various Acts where the Government, if it has a will for a sincere purpose, to make use of such legislations to clothe its Officers to really lay its hands on those who are found guilty. But this gives us a feelling that you are trying to clothe yourself and your officers with greater powers with an ulterior motive as to lay your hands at any time that you would like to, orbitratily, with out proper justifiable grounds. Why do you want six months - and when it is six months probably it is only the parliament which has the competence to legislate. I do not know whether the Chief Minister knows it or not. Many of your Acts passed are not proved in the High Court and the Supreme Court. People are laughing over your legislation. Our unfortunate feeling is that we are also becoming a party to your [illegible] and legislation. These are repeated to many times. [illegible] Government many

a time that your bringing such a type of legislation will not stand to the scrutiny and test of law when it goes to the Court of Law This has happened on several occasions This again I am sorry to say and make an observation. I would like to go on record that this piece of legislation also is going to be fast eroded in the High Court and the Supreme Court because it does not conform to the spirit that contained in Article 20, 21 and 19 of the constitution of India. It does not confrom to the basic concepts of democracy, It does not confrom to the real spirit of democracy.

I would like the Hon'ble Chief Minister to explain the reasons and convince this House has to what made him and warranted him to bring this type of draconian legislation here and to have the sanctity of this House

Sri N. T. Rama Rao :- Sir, there is Law Department and everything is processed correctly throgh this Department and by the department, which has been accepted. So this has been introduced. Obviously whatever may be our experiences, I think the Hon'ble Members will Co-operate with the Government and see that we should curb these communal offenders and offences For that only it has been brought. NASA has not been satisfied there. In this Law, more powers are given to take preventive and promulgatory action. The procedure of NASA is more complex. This amounts only for communal offenders while NASA applies for various types of other persons also. Particularly in our city we are experiencing so many times - anything that comes out, it comes out in the shape of communal offences Every small incident that has happened in this society has been turned out to that effect by some self-motivated persons. So they are offenders and they are practically professionals So, to curb all of them and to curb their activities, it is necessary that the Government feels that it must promulgate this Law and we must rather strictly observe the communal offenders, who are the cause for the unrest in the city to-day. So for that purpose only particularly it has been brought into this House to-day and I request the Hon'ble Members through you to first of all understand the motivation of the Government. This is not to rather suppress any feelings of the persons in the democracy. It is only to control the offenders who cause so many things coming in the communal way. So, I request the Hon'ble Members to go through the real spirit of the Act and support it.

Sri D K. Samarasimha Reedy :- Sir, the other day, when discussing, the trouble of those Press-men arose and we could not continue the discussion.

Sri A. Madan Mohan :- We were all under the impression that the discussion should take place to-day. I only initiated;

Mr. Speaker :- Alright; Now Mr. Owaisi will speak;

Andhra Pradesh prevention of Dangerous Activities of Commuanl offenders Bill 1984

شری سلطان صلاح الدین اویسی - یہ جو بل پیش کیا [illegible] وقت چیف منسٹر موجود نہیں تھے - لیکن دوسرے منسٹر [illegible] انھوں نے یہ بل پیش کرتے ہوئے یہ کہا کہ چیف سیکریٹری اور کمیشنر پولیس نے اس کی سفارش کی ہے اور یہ کہا ہے کہ یہ قانون آنے سے ہم کو سہولت ہوتی ہے - آپ چیف منسٹر صاحب یہ کہنے ہیں کہ لا ڈیپارٹمنٹ نے بھی اس تعلق سے رائے دی ہے - یہ خلاف قانون نہیں ہے - میں لا ڈیپارٹمنٹ کے تعلق سے کہوں گا کہ لا ڈیپارٹمنٹ آپ جیسا چاہیں ویسا رائے دیگا - لا ڈیپارٹمنٹ کے بہار میں فینانس کارپوریشن قائم کرنے کی اجازت دیتا ہے، لیکن ہمارا لا ڈیپارٹمنٹ یہ کہا ہے کہ قائم نہیں کر سکتے ہمارے پاس کا لا ڈیپارٹمنٹ عجیب و غریب قسم کا ہے جیسا چاہئے آپ اسکو استعمال کر سکتے ہیں - دوسری بات یہ ہے آخر بل پیش کرنے کی نوبت کیوں آئی - سوال یہ پیدا ہوتا ہے کہ، لیکن آج ہمارے سامنے یہ بات آئی ہے کہ یہاں کوئی قانون موجود ہیں جیسے ناسا، میسا، اور دوسرے قانون ہیں - اسکے باوجود آپ اگر چاہتے ہیں تو ہمارے سمجھ میں صرف ایک چیز آئی ہے اس قانون سے دوسرے قانون کا تقابل کیا جائے تو صرف ایک ہی چیز سمجھ میں آئی ہے کہ آپ اخبارات پر پابندی لگانا چاہتے ہیں - اگر آپ قانون دیکھیں تو ہر جگہ ایک ہی چیز ہے 153 فوجداری کے تحت آپ اقدام کر سکتے ہیں نا سا اور میسا کے تحت بھی کرسکتے ہیں ، لیکن آپ نے اخبارات کو بند کرنے کا ایک اقدام کیا ایک روزنامہ اخبار "منصف" کو - لیکن اس تعلق سے ہائی کورٹ نے آپکے خلاف فیصلہ دیا - پریس کونسل کے چیرمین جو سابق میں سپریم کورٹ کے چیف جج تھے مسٹر کرشنا ایر صاحب ، انہوں نے بھی یہ کہا کہ اخبار کو بند کرنے کا اختیار ہوگز نہیں ہے اس پر سخت لفظ کے ساتھ ریمارک کیا - اس رپورٹ کو چھپانے کیلئے اخباروں پر پابندی لگانے کیلئے یہ بل لا رہے ہیں ، بڑی افسوس کی بات ہے آپ دیکھئے کہ پارلیمنٹ کے اندر ہوم منسٹر صاحب مسٹر سیٹھی نے یہ بیان دیا کہ حیدرآباد میں کمیونل رائٹس ہوئے تھے انہوں نے کہا کرفیو نافذ نہیں کرنے کی وجہ سے رائٹس ہوئے یہ واضح طور پر آچکا گورنمنٹ آف آندھرا پردیش نے غلطی کی جس کی وجہ سے اتنا بڑا فساد ہوا - پارلیمنٹ کے اندر مسٹر سیٹھی صاحب نے یہ بات بھی کہا کہ ہم نے ریاستی حکومتوں کو یہ ہدایت کی تھی کہ ہر 3 مہینے میں اپنے اپنے ریاستوں کی رپورٹس بھیجی جائے اور اس وقت یہ بھی کہا کہ ریاست آندھرا پردیش

سے اپنی رپورٹ آج تک نہیں بھیجی ۔ وزیر اعظم شریمتی اندرا گاندھی نے نیشنل انٹی گریشن کونسل میں 15 نکات رکھے تھے ۔ اور یہ بھی کہا تھا کہ اقلیتوں کو پولیس میں ملازمتیں دی جائیں ، لیکن افسوس کے ساتھ کہنا پڑتا ہے کہ ایسا کوئی بھی اقدام آپ نے نہیں کیا ۔ ایسے قانون کو پنجاب میں نافذ نہیں کیا گیا حالانکہ وہاں پر ہنگامہ آرائی ہو رہی ہے ، ایسے قوانین لائے جاتے ہیں جو سراسر جمہوریت کے خلاف ہے اسکے ساتھ میں یہ کہونگا کہ یہ قانون سلطانوں کو کچلنے کیلئے آپ بنانا چاہتے ہیں انکے سروں پر تلوار لٹکانا چاہتے ہیں ، جس سے اقلیتوں کی ناراضگی ظاہر ہوچکی کہ اگر گورنمنٹ ایسا کرتی ہے تو کیجیئے اسے اسکا خمیازہ بھی بھگتنا پڑیگا ۔ اقلیتوں نے آپکو اقتدار میں لایا ہے اور اقلیتیں نے ہی آپکو اقتدار سے نکال بھی سکتے ہیں ان میں اتنا دم و خم ہے ، آپکی حکومت نے کسی بھی مسئلہ کو حل نہیں کیا ۔ آپ سر پر ایک تلوار رکھنا چاہتے ہیں بہتر یہی ہوگا کہ آپ فوری اس قانون کو واپس لے لیں اور عملی طور پر اقدام کریں ۔ آپ پولیس کے ہاتھ میں ایسی چیزیں دینا چاہتے ہیں جو ایک نااہل ہے یہ پریس کے لوگوں کو ماری کیمرہ میں گولی ماری ان کے کیمرے چھین لئے گئے ۔ پھر ایسا قانون بنا کر ان کے ہاتھ میں دینا چاہتے ہیں ، جو قانون انکے پاس ہے اس کا ناجائز استعمال کر رہے ہیں ۔ آپ جو ڈیٹرینل اتھوری قائم کرتے ہیں آپ لوگوں کے تعلق ہے ایک مثل مشہور ہے ایک دیوانے کے ہاتھ میں تلوار دے رہے ہیں جو خود اپنے کو بھی مارلیگا اور دوسرے کو بھی زخمی کریگا ایسے قانون بنانا چاہتے ہیں جسکی اصلاح کرنا چاہیئے آپ کو غور کرنا چاہیئے جب آپ یہ کہتے ہیں کہ شہر حیدرآباد میں فساد ہوا تو ، سوال یہ پیدا ہوتا ہے کہ کیا آپ نے کبھی غور کیا ؟ 10 ہزار پولیس فورس کو باہر سے منگوایا گیا ۔ خود یہاں کی پولیس کے علاوہ ، اسکے باوجود بھی قابو نہ پا سکے کون نااہل عہدیدار ہیں جو اتنی جمعیت رکھنے کے باوجود فسادات پر قابو نہ پاسکے ، تو پھر آپ ان عہدیداروں کے خلاف کیا کاروائی کی ؟ آپ نے ان کے خلاف کیا کاروائی واقدام کیا ؟ اور شہر میں گنبد خانے اور قحاشی کے اڈے قائم ہیں ۔ کیا آپ نے اسکے خلاف کوئی قانون لایا ؟ کیا یہ عوام کیلئے تکلیفدہ نہیں ہیں ۔؟ جوے اور شراب خانے موجود ہیں جسکی وجہ سے آئے دن فسادات ہوتے ہیں ۔ یہ جو گڑبڑ ہوتی ہے پولیس اس کو توازنہ رنگ اختیار کرنے کا موقع دیتی ہے ، خاص کر اپنے بچاؤ کے لئے گنبد خانے کے اندر جو ہنگامہ آرائی ہوئی تھی جو دو قتل ہوئے آپ جانتے ہیں ؟ کیا یہ دو کون تھے انمیں ایک شریف لڑکا تھا لیکن اس میں مرنے والے دو تھے مارنے والا اور مرنے والا آپس

میں بیٹھکر شراب پیتے تھے - عیاشی کرتے تھے پولیس نے اپنے آپ کو
چھپانے کیلئے کہا انہیں دوشمنی تھی ، حالانکہ [illegible] روڈی شیٹ
کے اندر انکے نام ہیں آپ کو معلوم ہوگا - لیکن آپ تحقیقات کرنا
نہیں چاہتے - آپ دیکھنا نہیں چاہتے - پولیس جو مشورہ دیتی ہے
اسکی تائید کرتے ہیں - میں کہنا چاہتا ہوں کہ کیا سب چیزوں
بھیدبار ہی چلائیگے ؟ کیا ہم غور و فکر نہیں کر سکتے ؟
آج عوام یہ کہتی ہے کہ کیا بغیر چیف منسٹر کے آندھراپردیش کی حکومت
نہیں چل سکتی - ! یہاں عجیب و غریب قسم کی
حالات پیدا ہو رہے ہیں آپ اس بل کو فوری واپس لے لیں -

(శ్రీ డి. కె. నరసింహారెడ్డి :— అధ్యక్ష, ఈ బిల్లు విషయంలో....

గౌరవసభ్యుడు :— ఈ సభలో ప్రతిసభ్యుడికి మాట్లాడడానికి ఎట్లాహక్కుందో ప్రతి సభ్యుడికిహూడా అర్థము చేసుకోవలసిన అవసరముకూడా అంతే వుంది, ఆ అవకాశాన్ని కల్పించవలసిన అవసరము స్పీకర్‌గారికి వుంది. అర్థము చేసుకోనేవారు కొద్దిగా వుండవచ్చు. వారిభాష మాకు అర్థం అయ్యేలోగా ఒక ట్రాన్స్ లేటరును పెట్టేటందుకు తమరు రూలింగ్ యివ్వాలని కోరుతున్నాను.

(శ్రీ డి. కె. నరసింహారెడ్డి :— ఈ బిల్లులో ప్రభుత్వ పైఖరి చూస్తూవుంటే ఆశ్చర్యము కలిగిస్తున్నది. క్లాస్‌వైజ్ డిస్కషన్ కాలేదు. ఇంకనూ ఇతర సభ్యులు మాట్లాడలేదు. మా అభిప్రాయాలను చెప్పకుండానే పాస్ చేయమని ముఖ్యమంత్రిగారు అంటున్నారు. ఎలా పాస్ చేయాలి? ఆ రోజు మొట్టమొదట బిల్లును ప్రవేశపెట్టినేపుడుకూడా నేను పార్లమెంటరీ ప్రాక్టీసు ప్రకారం దీనిలో తగిన కారణాలు చూపలేదని అన్నాను. అంతేకాకుండా అబ్జెక్ట్స్ ఎండ్ రీజన్స్‌లో, సెప్టెంబరులో కమ్యూనల్‌రైట్స్ జరిగాయి అని అన్నారు. అయితే ఆ ఆర్డినెన్స్‌ను ఎపుడు ప్రొమల్‌గేట్ చేశారు? 27 జనవరిలోచేశారు. అంటే కొద్ది రోజులలో అసెంబ్లీ జరుగబోతుందనగా ఆర్డినెన్స్‌ను ఇస్యూచేశారు. ముఖ్యమంత్రి గారు దానికి సరియైన జవాబు చెప్పలేదు. ఎందుకంటే వారికి మెజారిటీవుంది. ఎలాగూ బిల్లు పాసవుతుందని ఒక ధైర్యంవుంది. ఇప్పటికైనా

Let wiser sense prevail. I will point out one or two points which are relevant so that the Chief Minister may have rethinking about the Bill. If wiser counsels prevail, he will withdraw the Bill, I am sure about it.

ఈ బిల్లుకు నేషనల్ సెక్యూరిటీ యాక్ట్‌కి రెండు ముఖ్యమైన పాయింట్స్‌లలో తప్పితే మిగతాచోట్ల భేదం ఏమీ లేదు.

This is nothing but duplication of that Bill.

ప్రెస్ ప్రీడం కంపెల్ చేయడం ఒకటుంది. నేషనల్ సెక్యూరిటీ యాక్ట్ క్రింద ఎవరినైనా డిటెన్షన్‌లో పెడితే, దాన్ని కేంద్రానికి రిపోర్టుచేసి, వారియొక్క కన్సెంట్ తీసుకోవలెను. దాన్ని గెజోవర్ చేయడానికి ఆంధ్రప్రదేశ్‌ను సావరిన్ స్టేట్‌లాగా చేయాలని వుందేమో నాకు కనిపించడంలేదు.

ఈ ప్రెస్ విషయంలో చెప్పాలంటే ఎక్కడయినా గాని మన ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా స్వాతంత్ర్యము కాపాడవలసిన బాధ్యత మనపైన ఉన్నప్పటికీ ఈ పత్రికలవారిని to the mercy of the smallest man in the administrative set-up. కు వదలివేయడం అనేది చాలా దురదృష్టకరమైన పరిణామాలకు దారితీస్తుందని మంత్రిగారికి గుర్తుచేస్తున్నాము. ఈ ప్రపోజ్‌చేసిన బిల్లులో

Sec: 17; Power to order for closur e of press a dengrous weapon is given in the hands of the Government

ఒక ప్రొవిజో పెట్టారు. దానిని తమకు చదివి వినిపిస్తాము. అదేమంటే

Provided that no such order shall be made in less the press or the person incharge of the press has been given an opportuinty of expalining within twenty four hours as to why such on order shall not be made;

No notice' no opportunity is given at the time of touching the fundamental rights which are Part of art· 12 and 35 of the Constitution.

దానిని దెబ్బతీసేవిధంగా యీ ప్రొవిజెన్ రూపొందించారు. మరి ప్రజాస్వామ్యం పైన, పత్రికలపైన ఉపన్యాసాలు చెబుతూ ఇంతకుముందు మా సోదర సభ్యులు మదన్‌మోహన్‌గారు చెప్పినట్లు. కలకత్తా సభలో యీ డిటరింగు మోరల్ కోర్సు పత్రికా స్వేచ్ఛగురించి ఎన్నోమాటలు చెప్పి మరి యీ బిల్లు తీసుకురావాలంటే వారు చెప్పేదానికి వ్యతిరేకంగా వుందా లేదా? అతి జాగ్రత్తగా ఆలోచించాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. యీ పత్రికా స్వాతంత్ర్యమును అణగద్రొక్కేవిధంగా వున్న యీ ప్రొవిజన్ తీసివేయాలి. మిగతా ప్రొవిజన్స్ లోపల యిది ప్రజాస్వామ్య వ్యవస్థకు భంగకరంగా ఉంటుంది కాబట్టి కేంద్ర ప్రభుత్వం అనుమతి పొందకుండా మా యిష్టము వచ్చినట్లుగా డిక్టటోరియం పెంపర్‌మెంటుతో యీ బిల్లు చేస్తామంటున్నారు, కాబట్టి It is a dangerous act that this Government is doing and let them not do it:

తరువాత బిల్లులో సెక్షను 2 లో చూశారు, "Acting in any manner prejudicial to the maintenence of public order"; Section 3 is about 'Power to make an order retaining Communal Offenders:" This ordinary mainteance of law and order has been adequately safeguarded by the NASA' why again here ?

(Mr: Speaker in the chair)

ఇవన్నీకూడా ముఖ్యమంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. ఇంకా సెక్షను 2-బి లో కమ్యూనల్ అఫెండర్సు అనికూడా పెట్టినపుడు

"Communal offender means a person who, either by himself or as a member or as leader of a gang or an organisation commits or attempts to commit..."

What is gang ? Is there any definition ? There is no definition for this! Then 'Organisation' Which organisation ? Is it prohibited organisation or legal organisation ? There is no definition for Organisation. All this is again subject to satisfaction of either a Constable or a Revenue Serishtadar in a taluk office!

ఆ కమ్యూనల్ అఫెండరు అంటే ఎవరు అనేది డిఫైన్ చేస్తున్నారా ?

Then attempts to commit or abets or incites the commission of offences punishable under section 153A and section 153B of the Indian Penal Code.

Already adequate safeguards about these are there.

ఇదివరకు యిచ్చిన ఆంధ్రప్రదేశ్ ప్రివెన్షన్ ఆఫ్ యాంటి సోషల్ అండ్ ప్రివెన్షన్ హెజడార్స్ యాక్టు 1981 లో పాస్ చేయడం జరిగింది. దానిలోకూడా వీలైన రక్షణలు కల్పించారు. దానిప్రకారం ఏ ఏ అధికారాలు యీ ప్రభుత్వానికి కావాలో అన్నీ అందులో ఉన్నాయి. అయినా యిలాంటి చట్టం తీసుకు వస్తున్నప్పుడు ఎలాంటి రీజన్స్ చూపకుండా యీ చట్టాన్ని తీసుకున్నారు.

National Security Act is there if you commit a mistake and if you are going to act detrimental to the public interest and there is central government to safeguard. You have to obtain the consent of the Central government. If you take yourselves away and declare sovereignty or independence by making such a measure' the Constitution will take its own course. They are not going to achieve anything. Their achievement will be, they will be troubling the press and they will be able to snap the press because of the extraordinary provisions that have been made in this Act.

Let wiser counsels prevail. It is not too-late now.

Let no the Chif Minister stand on certain technicalities or for any other reason Let him withdraw the Bill.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— అధ్యక్ష, యీ బిల్లు ఏ ఉద్దేశ్యంతో తీసుకు వచ్చారో నాకు అర్థం కావడంలేదు. ముఖ్యమంత్రిగారు చెప్పినదానిప్రకారం మతకలహాలు అణచడానికి అవకాశం యీ బిల్లు కల్పిస్తుందని అన్నారు. యీ బిల్లు ప్యాను చేసుకోవడం ద్వారా మతకలహాలు ఆగిపోతే యీ పాటికి దేశంలో చాలా బిల్లులు ప్యాసయినవి. బిల్లులు ప్యాస్ చేసినంతమాత్రాన మతకలహాలు అరికట్టాలి. ప్రభుత్వానికి విల్, పైప్లీ యాక్షను వుండాలి. మతకలహాలు సృష్టిస్తున్న వ్యక్తులను, శక్తులను గుర్తించి వారిని ఏరివేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి కాని చట్టాలు తీసుకువచ్చి ఆ శక్తులను ఆపుదామనుకోవడం పొరపాటు అవుతుంది. పైపెచ్చు ప్రభుత్వానికి ఇప్పుడు అధికారాలు లేవా, ముఖ్యమంత్రిగారు దీనిమీద వివరణ యిచ్చినది వింటే నాకు నవ్వు వస్తున్నది. లా డిపార్టుమెంటువారు దీనిని పరిశీలించి మనకు పంపిస్తే యిదా బిల్లు తెచ్చామన్నారు. లా డిపార్టుమెంటువారు యీ అసెంబ్లీలో ప్యాస్ అయిన ప్రతిచట్టాన్ని పరిశీలించి పంపారు. కోర్టులో కొన్ని కొట్టివేస్తున్నారు. కోర్టులో ఎవరూ ఛాలెంజి చేయకపోతే అవి ముందుకు నడుస్తున్నాయి. లా డిపార్టుమెంటు సలహా తీసుకొని స్క్రూటినైజ్ చేసిన తరువాతనే యీ చట్టాలు వచ్చాయి. కాని యీ చట్టాలలో అనేక ప్రొవిజన్స్ విషయంలో యింతకుముందు ప్రజాస్వామ్య వాదులుగా ఉన్న వారు అనేక విధాల వ్యతిరేకిస్తున్నారు. దాసాలు వచ్చాయి. మీసా, ఎస్మా, గూండా చట్టాలు వచ్చాయి. అనేకరకాలైన యాక్టులు పెట్టి ప్రజలయొక్క స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను హరించడంకోసం చట్టాలను దుర్వినియోగం చేయడం ఇంతకు ముందు చరిత్రలో చూస్తున్నాము. మన మిత్రులు ఇందాకా ఒకటి చెబుతున్నారు. మీరు సెంట్రల్ గవర్నమెంటుకు చెప్పకుండా సెంట్రల్ గవర్నమెంటు పవర్ తీసివేయడం కోసము యీ చట్టాన్ని తీసుకోవచ్చని అన్నారు. సెంటరు అయినా, స్టేటు గవర్నమెంటు అయినా
whoever does it, it is absurd. It has no meaning.

It cannot be a vlid order or democratic order. We have seen number of times how the Central Government has misused the provisions of the Act. Even in the State also.

చట్టము చేసినపుడు ఒకేమాట మేము చెబుతాము. మన ఉద్దేశాలు ఒక రకంగా ఉంటాయి కాని చట్టాలు ఆచరణలోకి తీసుకువచ్చినపుడు క్రింది అధికారులకు అధికారం యిచ్చినపుడు అవి వేరుగా వర్తించబడతాయి. ఉదాహరణకు

యం. ... , సరి ప్రభుత్వ హయాములో నాసా క్రింద బుద్ధిచేశారు, ఆయనను ... ఉంది. రాజ్యాంగం ఎనిమిది ... చ్చారు. దానిప్రకారంగా చేస్తున్నాముంటే ఎన్టీఆర్ ఆర్డినెన్సు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని చెప్పి ఆయనను అరెస్టుచేసి రెండవ రోజు ఆయనతో చర్చలు జరిపించడం ... రెండు బయటనుంచి ప్రభుత్వమే లీనుచేసుకోవడం జరిగింది. ఎవరు అయితే సంస్థలను, సిద్ధాంతాలను, స్మగ్లర్లను, ఒరిజినల్ గూండాలు, చట్టాన్ని ... చేతిలోకి తీసుకొని రెచ్చిపోయేవారిని ప్రోత్సహిస్తున్నారో వారి మీద ... ప్రభుత్వం గాని యింతమంది రాష్ట్ర ప్రభుత్వం కాని యిప్పుడు ప్రభుత్వంకాని చర్యలు తీసుకోవడంలేదు.

12-00 noon.

అధికారాలు, తప్పుడు అయినాయని ఇంకా పెంచుకోవడమవుతోంది. ఈ చట్టాన్ని తయారుచేస్తే రోలికి కొబ్బరికాయ దొరికినట్లుగా అవుతుంది. ఈ చట్టాన్ని అమలు చేయించవలసిన, ఆమోదించవలసిన అవసరం ఏమాత్రం లేదని మనవి చేస్తున్నాను. ప్రజాస్వామ్య స్వేచ్ఛను అడ్డుకుని, ప్రభుత్వాధికారాన్ని పోలీసులను. దాఖలు చేసి, వారి చేతులలో ప్రజల యొక్క, సంస్థల యొక్క స్వేచ్ఛను పెడితే, పోలీసులు వారి ఇష్టానుసారంగా ఉత్తర్వులు పాస్ చేస్తారు. ఎమర్జెన్సీలో 'మీసా'క్రింద అరెస్టులు జరిగాయి. అప్పుడు ఒక డిస్ట్రిక్ట్ మాజిస్ట్రేటు ఖాళీ ఫారాలలో సంతకం చేసి ఇచ్చారు. పోలీసు అధికారులు వారి ఇష్టం వచ్చిన పేర్లు వారు వ్రాసుకుని అరెస్టులు చేశారు. తెన్నేటి విశ్వనాధం, జయప్రకాష్ నారాయణ వంటి ఎంతో మంది మహనీయులను అరెస్టు చేశారు.

In the name of maintenance of public order, in the name of threat to the country, and in the name of welfare of the people, all the great people who fought for the freedom of the country were arrested and harrassed.

అటువంటప్పుడు ఈ ప్రభుత్వం ప్రజాస్వామ్యం అంటూ కూడా ఈ విషయంలో ఎందుకు తప్పటడుగు వేస్తున్నదో తెలియడం లేదు. పత్రికా స్వేచ్ఛను హరిస్తోంది. మత కలహాలను రెచ్చగొడుతోంది. ఫలానా సంస్థ లేదా వ్యక్తి పౌర బాటు చేస్తే, వారిని డీల్ చేయమని సి. ఆర్. పి. లలో గానీ మామూలు క్రిమినల్ ప్రొసీజర్‌లో గానీ చాలా ఆవకాశాలున్నాయి. అధికార యంత్రాంగం కదలి, సమయానికి చర్య తీసుకోకుండా ఓటు యొక్క కన్సిడరేషన్ మనసులో పెట్టుకుని ఎవరిని అరెస్టు చేస్తే ఏమవుతుందో అని, వీరిని అరెస్టు చేశాం కనుక వారిని చేయాలి అని, వాళ్ళను నగం, వీళ్ళను నగంలోవల పెడదాము అనే తత్వానికి వచ్చి మొత్తం ఇష్యూనే పొలిటికరైజ్ చేస్తున్నారు. పొలిటికల్ వల్ల కమ్యూనల్ వస్తుంది

కానీ కమ్యూనల్ వల్ల పొలిటికల్ కాదు. వోట్లరో ఇంటర్‌లింక్‌డ్‌గా ఉంది. నిజం మాట్లాడిన వారు హిందూ కమ్యూనలే అంటూ అరెస్టులు చేస్తారు. వారిని చేశాం కనుక నిన్ను కూడా అరెస్టు చేయకపోతే బాగుండదు అంటారు. తప్పు చేసినవారు ఏ పర్టీనికి చెందినా, వారి మీద చర్య తీసుకుంటే ఏ కోర్టు కొట్టివేయదు. ఎవరూ విమర్శించరు. కాని జరుగుతున్నది అది కాదు.

We are making arrests on political considerations. We are taking action on political considerations.

ఇంతకుముందు జరిగిన పరిస్థితి అది. యీ రోజుప్రభుత్వం ఎందుకు యీచట్టంతెస్తోంది అంటే

The Government have not offered satisfactory remarks or reasons to the House

కమ్యూనల్ అపెండర్ అంటే, the definition given is as follows:

"(2b) 'Communal offender' means a person who, either by himself or as a member or as leader of a gang or an organisation commits or attempts to commit or abets or incites the commission of offences punishable under section 153A and section 153B of the Indian Penal Code, or under Chapater XV of the said Code;"

అని స్పష్టంగా చెప్పారు. ఇండియన్ పీనల్ కోడ్‌లో ఒక ప్రొవిజన్ పెట్టి అఫెన్స్ అంటే అఫెన్స్‌గా వారిని చూడకుండా ఒక వారంరోజులపాటు జైలులో వుంచి, సకల సౌకర్యాలను రాజకీయ ఖైదీలుగా చూసి, గొడవ తగ్గిన తరువాత బయటకు వంపుతాము అనే తత్వం ఏమిటి? ప్రాపిక్యూషన్ మీద ఇంట్రెస్టా? లేక కేవలం ఏదో తాత్కాలికంగా సమయం గడపడమా? ఈ చట్టం ఇల్‌కన్‌సీవ్‌డ్ ప్రభుత్వానికి ఈ రకంగా రాంగ్ అడ్వయిజ్ ఎవరు ఇచ్చారు? ముఖ్యమంత్రిగారు తెలిపికూడా చేస్తుంటే, ఇంతకంటే పొరపాటు మరొకటి ఉండదు. ఒక కాంగ్రెసేతర ప్రభుత్వం చేయవలసిన పని ఇదికాదు. చట్టాన్ని తెస్తే ఈ ప్రభుత్వంకూడా కాంగ్రెసువారి అడుగుజాడలలోనే నడచినట్లు అవుతుంది. కలకత్తా సభలలో ఇటు వంటివాటికి వ్యతిరేకంగా మాట్లాడ్డం కదా, అంటే కలకత్తా సభలేం ఖర్మ, మీటింగులు పెట్టుకొనికూడా ఇది ఒప్పని చెబుతూనే వున్నారు. వారు చేస్తే తప్పు, మనం చేస్తే మెప్పునా? గత ప్రభుత్వంకూడా మత కలహాలను రెచ్చగొట్టిన వారిని, అందులో పాల్గొన్నవారిని అరెస్టు చేస్తామన్నారు. యునఫ్ పబ్లిక్, హజీ మస్తాన్‌లను అరెస్టు చేయడం, మర్నాడే విడుదలచేయడం జరిగింది. జయప్రకాశ్ నారాయణ, తెన్నేటి విశ్వనాధం, గౌతు లచ్చన్న మొదలైన ప్రజాస్వామ్య వాదులను అరెస్టు చేస్తే కోర్టుకు పోయినా రక్షణ లేకుండా పోయింది. ప్రజలే

ఉన్నేత్తున్న ఉన్మత్తంగా చేసి పైశాచిక, అరాచకకృత్యాలను వ్యతిరేకించగా, వారే విడిపించుమని బయటకు పొమ్మనే చట్టబద్ధంగా కాదు. స్మగ్లర్లను అరెస్టు చేశామనే పేరుతో ఎటువంటి కారణాలు చెప్పారో, ఎటువంటి కారణాలతో వారు విడుదల అయినారో అందరకూ తెలిసినదే. నేను చెప్పేది అది కాదు. పొలిటికల్ పైట్ చేయాలి. శక్తులను ఎక్స్‌పోజ్ చేయాలి. పర్సన్స్‌ను గుర్తించి, ఉన్న ప్రొవిజన్స్ ప్రకారంగా చర్య తీసుకోవాలి. కానీ అది పదలిపెట్టడం పంచిది కాదు. విచారణ లేకుండా ఎవరు ఎటువంటి వారైనా కానీ ఒక్క రోజు రన్నా జైలులో పెట్టే అధికారం ఎవరు ఇచ్చారు?

అసలు ఇన్‌వర్మేషన్ కరెక్టు చేయకుండా ఏవో కారణాలు పెడితే, రేపు వారు దేశ రక్షణపేరుతో ఆవిధంగా చేయరేరా? చట్టాలు లేకుండా పంజాబు మండి పోతుంది. కాశ్మీరు, అస్సాం మండిపోతున్నాయి. భారతదేశంలో ఉంటూ, అందరిదీ ఒకేధర్మం అని చెబుతూ పంజాబులో నడిబజారులో ఒకరినొకరు చంపుకుంటూవుంటే.

Is it for lack of Acts of Legislatures or lack of political will? Or is it for lack of political conviction that is destroying the State of Punjab? The State Government and Central Government, they are not in a position to act upon because, it is inter-linked.

ఈ రోజు మనం చూస్తున్నాము. పంజాబు విషయం వచ్చింది. కనుక చెబుతున్నాను. పంజాబులో కాని, బయట ఎక్కడైనా కాని ఈ చట్టాన్ని ధిక్కరించి ధ్వంసం చేసినవారు దేవాలయాలలో దాక్కుంటే, పవిత్ర మందిరాలలో దాక్కుంటే, ఏ మతం ప్రకారం, ఏ భగవద్గీత ప్రకారం రక్షణ పొందవచ్చునని నేను ప్రశ్నిస్తున్నాను. ఇది ఏ చట్టంలో వుంది? ఇది తప్పు అయినా కేంద్ర ప్రభుత్వం కాని, రాష్ట్ర ప్రభుత్వం కాని నిస్సహాయంగా వుంది. ఎందుకంటే ఓట్లతో ఇంటర్ లింక్ అయివుంది కనుక. కనుక నేనుచెప్పేదేమంటే పొలిటికల్ విల్ కావాలి. కాని విల్ రాదు. దానిని రాష్ట్రిప్రభుత్వం గుర్తించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రతి విషయానికి మతం రంగు పూసి, మత కలహంగా చిత్రించి, తనకు వ్యతిరేకంగా ఉన్న వారిని ఎవరినైనా ఏమైనా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. నిన్నగాక మొన్న బెంగుళూరులో ఒక ఎం. ఎల్. ఎ. ఏదో అన్నాడని పత్రికలో వస్తే, ఇవాళ పెద్ద గందరగోళం జరిగింది. ఆ సందర్భంలో ఆ ప్రభుత్వం ఏమి చేసిందంటే, ఏ పేపర్ అయితే తప్పు వార్తలు ప్రచురిస్తాయో, అనవసరంగా ఒక వర్గానికి మరొక వర్గానికి ద్వేషం రగిలించేట్లుగా చేస్తే, వారిని ప్రాసిక్యూట్ చేస్తామని, అరెస్టు చేస్తామని కర్ణాటక ముఖ్యమంత్రి అన్నారు. ఆ రకంగా

పర్సన్స్‌ను ఐడింటిపై చేయాలి కానీ పత్రికలను- పత్రికాఫీసులను మూసివేస్తామనడం కాదు. ఆఫీసులు మూసివేయగలరు కానీ వారి భావాలను మూసివేయగలరా? ఆఫీసు మూసివేస్తే, ఏ మూడు నెలలకో లేదా ఆరు నెలలకో మళ్ళీ తెరుస్తారు. ఆగి పోడం కదా? ఆరోపణలు రుజువు కాకుండా, వ్యక్తులను ఆ రకంగా అరెస్టులు చేయడం వల్ల బయట ఆందోళన పెరుగుతుంది. ఈ విషయం ప్రభుత్వం గుర్తించాలి.

What is the reason for the N T. R 's massive victory? It is because there has been the freedom of Press and people. If you also try to tamper the freedom of the Press and People, in the name of some action, you will know the action.

కాంగ్రెసు హయాంలో ప్రజలకు భద్రత లేదనీ, స్వేచ్ఛ లేదనీ, తెలుగు దేశం పార్టీ ప్రతికా స్వాతంత్ర్యాన్ని కాపాడుతామని చెప్పడం వల్లనే, ప్రజలు వారికి ఫూకు కూడా ఓట్లు వేశారు. ఈ అవకాశం కల్పించారు.

You have enough provisions in the Indian Penal Code Why should you bring another one which is unnecessary and extra-ordinary.

దీని గురించి ప్రజలేమనుకుంటారో అనే విషయం ఆలోచించాలి. క్రింది స్థాయి పోలీసు అధికారికి ఇంత ఎక్స్‌ట్రార్డినరీ పవర్ ఇస్తే, వారు ఎక్కడ అందోళన జరుగుతోందో, ఎవరు కారకులో అనే విషయం నిర్ణయించేది? ఈ చట్టం వల్ల ఏ ఆర్గనైజేషన్ అయినా తన గురించి లాను చెప్పుకున్నా కూడా అరెస్టు చేసే అధికారం ఉంది. అంటే రెలిజియస్ గురించి మాట్లాడకూడదా? ప్రచారం చేసుకోకూడదా? తమ కార్యక్రమాలలో పాల్గొనకూడదా? ఈ మాటకు ప్రభుత్వం అనవచ్చును. ఏమంటే ఆ మాట ఎక్కడ ఉంది అని. కానీ చట్టంలో ఉండే విధంగా జరగదని నేను చెబుతున్నాను: క్రింద ఉండే ఫాన్సీస్ ప్రకారంగా, ఆ రోజుండే ప్రభుత్వానికి అనుకూలంగా జరుగుతుంది. గత ప్రభుత్వంలో గుండాలను అరెస్టు చేసే చట్టం వచ్చింది. గూండాలను తప్ప ఎవరినీ అరెస్టు చేయమని వారన్నారు. అసలు ఈ గూండాలను అరెస్టు చేయడానికి చట్టం ఎందుకు? ఎంత మందిని అరెస్టు చేశారంటే చేసింది సున్నా. ఆంధ్ర రాష్ట్రం అంతా గందరగోళంగా తయారయింది. లాండ్ గ్రాబింగ్స్, ఎన్నో రకాలుగా ఉన్నాయి. కనుక ఈ విషయాలను ఎదుర్కోడానికి చట్టం తెస్తే కానీ లాభం లేదు. గూండాలు అదుపులోకి రారుఅని ఆ ప్రభుత్వం తలచి, ఆ చట్టం తెచ్చింది. ఏమైంది? దాని వల్ల గూండాలు వారి చర్యలను ఆపేశారా? ఏమీ లేదు. కనుక నేను చెప్పేదేమంటే ఈ చట్టం అనవసరం. దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉంది. అవుతుంది. ఇది సున్నిత

మైన సమస్య వస్తే సమస్య పరిష్కారానికి ఇది ఉపయోగపడదు. కనుక సంఘ వ్యతిరేక శక్తులను టీర్ చేయడానికి రెగ్యులర్ పీనల్ కోడ్‌లో ఎన్నో ప్రొవిజన్స్ ఉన్నాయి. ఇంకా ఎన్నో చట్టాలున్నాయి. కాంగ్రెసు వారు ఎన్నో చట్టాలు తెచ్చారు. ఆ చట్టాలనే మనం నిరసిస్తున్నాము. తిరిగి ఆ పద్ధతిలోనే ఇంకో చట్టాన్ని తీసుకురావడం మంచిది కాదు. కనుక ప్రభుత్వం దీనిని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, ఈ బిల్లు ఏమాత్రం సమర్థించలేని, బలపరచలేని బిల్లుగా ఉంది. మనం ఉదయం లేస్తే వ్యక్తి స్వాతంత్ర్యము గురించి మాట్లాడుతూ వుంటాము, ఏ నేరము లేకుండానే, రుజువు చేయకుండానే, ఎవరినైనా నిర్బంధించే, అధికారంలోకి తీసుకునే బిల్లుగా ఉంది. ఇలాంటి బిల్లును సమర్థించడం చాలా కష్టం. ఎందుకంటే బ్రిటిష్ కాలంలో బ్రిటిష్ వాడు చేసిన చట్టం ప్రివెన్‌టివ్ డిటెన్షన్. ఆ ప్రివెన్‌టివ్ డిటెన్షను తప్పు అని ఖండించి, స్వాతంత్రము వచ్చిన తరువాత, అలాంటి చట్టాలు కొకొల్లలుగా కేంద్రప్రభుత్వం చేస్తుంటే, ఒక దిక్కు వ్యతిరేకిస్తూ, కాంగ్రెసేతర ప్రభుత్వం ఉన్నటువంటి ఆంధ్రప్రదేశంలో కూడా ఇలాంటి బిల్లు రావడం చాలా దురదృష్టకరమైన విషయం. ఈ బిల్లులో విషయాలన్నీ కూడా ఇప్పుడు మన మిత్రులు చెప్పారు. దానిలో నాసాలో ఉన్న ప్రొవిజన్స్ అన్నీ కూడా ఉన్నాయి, ఒక్క 17వ సెక్షను తప్ప. ఆ 17వ సెక్షనులో ప్రెస్ స్వతంత్రం లేకుండా ఉంది. మత కల్లోలాను అరికట్టడానికి ఇది నిజంగా పనికి వస్తుందా అనుకోవలసి ఉంటుంది. ఈ బిల్లు ఉద్దేశం అదే అన్నారు. పోలీసు డైరెక్టరు జనరల్ గారు. కమిషనర్ గారు. సి. ఎస్. గారు, ఇంకా ఇతరులు ఈ యొక్క కమ్యూనల్ రైట్స్ అరికట్టాలంటే ఇలాంటి బిల్లులు ఉండాలన్నారు కనుక మేము ఇలాంటిది చేస్తాము అని. వారు అనేది దానికి కాదు. వారు కనుక నిజంగానే అరికట్టడానికి ఈ బిల్లు అవసరం కనుక తెచ్చామంటే, ఈ బిల్లు తీసుకుపోయి పోలీసుల చేతికి ఇస్తే, వారు ఏవిధంగా చేస్తారో అందరికి తెలుసు. మనం రోజూ వారి చర్యలు చూస్తూనే ఉన్నాము. మనం చర్చిస్తూనే ఉన్నాము. అసలు బిల్లు లేకుండానే, ఏ చట్టం లేకుండానే, కర్ర చేతిలో పట్టుకుంటే చాలు ప్రాణం పోయే వాళ్ళను కొడ్తేస్తారు. వాళ్ళకు ఏమీ అడ్డం లేదు. ఈ బిల్లులో ఏ నేరం లేకుండానే వాళ్ళను తీసుకుపోయి నిర్బంధించే చట్టం చేస్తే ఎలా ఉంటుంది. అవి వేరేగా చెప్పవలసిన పని లేదు. మత కల్లోలాలు అరికడతాము అన్నారు. మతం మానవత్వం పెంచాలని చెపుతోంది. మత కల్లోలాలు పూర్తిగా మత విశ్వాసంతో వచ్చేది అనుకుంటే, సంఘ వ్యతిరేక శక్తులు వల్ల వస్తున్నాయని. అందరికీ తెలుసు. ఈ

వ్యవహారాలలో ఎప్పటికప్పుడు కఠినంగా వ్యవహరించి వాళ్ళను వాటినుండి అరికట్టాలి. మొత్తం పట్టణాలన్నీ దాదాపు గుండాల నిలయాలుగా ఉన్నాయి. వాటిని ఈ చట్టం ద్వారా అరికడతాము అంటే కాదు. ఏ చట్టం అక్కరలేదు, నిజంగా చేయదలచు కుంటే, ఆ చట్టాలు నుండి వారికి రక్షణ ఇస్తున్నది ఎవరు అనేది వేరే చెప్పవలసిన అవసరం లేదు. వాళ్ళను వివిధనేరాల నుంచి అరకట్టడానికి అవకాశం ఉంది, శిక్షించే అవకాశం ఉండి కూడా వదిలి వేస్తున్నారు. నేరం వాళ్ళను శిక్షించడంలేదు. అందువల్లనే వారు పురి విప్పి నాట్యం ఆడుతున్నారు. అందు వల్లనే వాళ్ళను అరికట్టవలసిన అవసరం ఉంది. మరో వైపున ఈ మత ఘర్షణలకు ప్రధానంగా ఏ ఏ సందర్భాలలో వస్తున్నాయి అని ఆలోచించాలి? ప్రభుత్వమే ఒక దిక్కు లౌకిక వ్యవస్థను కావాలని చెబుతున్నాది. అన్ని మత ప్రదర్శనలకు, లేకపోతే మత చిహ్నాలకు పోయి ప్రారంభోత్సవాలు చేస్తుంటె, మతాలను ప్రోత్సహించే పద్ధతిగా వీటిని చేస్తున్నాము. రెండో వైపున ఈ అసాంఘిక శక్తులను పెంట తీసుకోవడానికి చేస్తున్నాము. మూడో వైపున వీటిని అరికట్టడానికి నిరంకుశమైన ఈ చట్టాలు, బిల్లులు తెచ్చి పోలీసుల చేతికి ఇస్తున్నాము. మతం అఫెండర్ కాదు. అంటే మత కలహాలను ప్రోత్సహించేది కాదు కానీ ఈ మత కలహాలకు చాలా దూరంగా ఉండే వాళ్ళు అరెస్టు కావడానికి ఎక్కువ అవకాశం ఉంది. ఇది ఏమాత్రమూ సమర్థించతగిన బిల్లు కాదు. దీని వల్ల వ్యక్తి సాతంత్ర్యము పోతుంది. పత్రికా స్వాతంత్రము పోతుంది. కనీసం చెప్పుకోవడానికి అవకాశం ఇచ్చేటటు వంటి స్థితిలో ఇది లేదు. ఒక అధికారి అనుకుంటే చాలు. ఇప్పుడు వెంకయ్య నాయుడుగారు చెప్పారు. మేము కూడా ప్రత్యక్షంగా చూసాము. మీసా సంతకాలు పెట్టి మేజిస్ట్రేటు చేతికి, వట్టి పైప్ కాగితాలు ఇచ్చారు. ఎవరిపేరన్నా వ్రాసి అందులో పెట్టమని. దాని క్రింద మేము కూడా ఉన్నాము, ఎమర్జెన్సీ కాలం అంతా జైలులో ఉన్నాము. అయితే ఆ మీసా కాలంలో, అయ్యా, మాకు గ్రౌండు సబ్ డివిజన్ను ఇవ్వాలి అంటే, అది అక్కరలేదని ఎమెండుమెంటు వచ్చింది. ఆ తెల్లారి ఆర్డినెన్సు వచ్చింది. ఆ తరువాత కోర్టుకు పోతే, కోర్టుకు పోగూడదని తెల్లారి ఇంకొక ఆర్డినెన్సు. ప్రొద్దున లేస్తే ఈ ఆర్డినెన్సువచ్చి అఖరికి అది ఎందాక వచ్చిందీ అంటే, మేము అడిగేదే లేదు. ఆ తరువాత హైకోర్టు ఆర్డరు వేసింది. హైకోర్టు విడిచి పెట్టమంటే, జైలులో పక్కల మీద మమ్మల్ని విడిచి పెట్టినట్లు వ్రాయించుకుని తెల్లారి ఇంకొక ఆర్డరు తెచ్చి మమ్ములను అరెస్టు చేసామన్నారు. అదే పక్క మీద విడిచిపెట్టారు. ఆ పక్కమీదే మమ్ములను అరెస్టు చేసారు. జైలులోనుంచి బయటకు కూడా వెళ్ళలేదు. అంత దుర్మార్గమైన స్థితి ఇది కలిగిస్తుంది. అందుకొరకు అసలీ చట్టాలన్నిటినీ వ్యతిరేకించి, డెమక్రసీని బల

పరచాలంటే, దానికి బదులు ఇప్పుడున్న నిరపరాధులకు శిక్షలు లేపడం ఏమాత్రం సమర్థనీయం కాదు. ఎందుకంటే దీనిని ఉపసంహరించుకోవాలి అని కోరుతున్నాను.

శ్రీ కె. దామోదరరాజు :— అధ్యక్షా, ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ఇటువంటి బిల్లు ప్రవేశపెట్టినదానికి నాకు చాలా బాధగా ఉంది. ఇదూరు 30 సంవత్సరముల నుంచి చూడా, స్వరాజ్యం వచ్చినప్పటినుండి చూడా ఎన్నో మత కలహాలు జరుగుతున్నాయి. అసలు ఇటువంటివి జరుగుతున్నప్పుడు ఇవ్వాళకదా ఈ బిల్లు పెట్టడమంటున్నాయి. ఈ బిల్లు లేటయినా ఎంతోకాలం నుంచి పలరిపాన చేశారు. కాబట్టి వారు ఎలా చేశారనేది ఆలోచించి లా సెక్రటరీని సంప్రదించి, ఈ మత కలహాలు ఈ 30 సంవత్సరములనుంచి ఎలా వచ్చాయి ? దానిని ఎలా కంట్రోలు చేశారనేది సర్వే చేశారా ? ఇది ఏపయినా ఒక బిల్లుపల్ల, పోర్స్‌పల్ల న్యాయం చేసి దానికి ఈ కాలానికి మరీ అపసరం. ఇవ్వాళ యూత్ పోర్స్ ఎక్కువగా ఉంది. వారిని మానవత్వంలోకి మార్చుకోవాలి కానీ ప్రెషర్‌తో అయితేమటుకు ఎక్స్‌ప్లోడ్ అయ్యే ప్రమాదం ఉంది అనే ఆందోళనతో నేనీమాట చెబుతున్నాను.

ముఖ్యమంత్రిగారు కాషాయవస్త్రాలు ధరించారు. ఎంతో విచిత్రమైన భావం లేకపోలే గాని ఆ ఆలోచన ఆయనలో రాదు. కాషాయం ధరించిన వ్యక్తి హృదయంలాడా, కాషాయం అనేటటువంటి శక్తి సంపాదించుకోవాలి. కాషాయం ధరించినటువంటి వ్యక్తికి ఇటువంటి బిల్లులను చెళ్ళడం ఏమిటి ? డ్రెస్ చూస్తే కాషాయం. భావం చూస్తే.... నో డౌట్. వాడు ఏమనుకున్నప్పటికీ కూడా ఇది చేయాలనే ఒక లపన ఉన్నట్లుగా నా భావన ఉంది. కాబట్టి అటువంటి భావన ఉన్న మనిషి ఈ యొర్క్ ధోరణితో, ఇటువంటి బిల్లును చెళుతున్నారూ అంటే some thing is lacking in him again.

ఇటువంటి హృదయంలో ఉండి ఇంత చేయాలనే తపన ఉండి మళ్ళీ ఇటువంటి బిల్లును చెళుతున్నారూ అంటే Some incompetency is again in him, I want the Hon'ble Chief Minister to once again realise this.

మనకు బలం ఉందికదా ఓట్లు తీసుకుంటాము కదా, బిల్లు పాపై పోతుంది ఇబ్బంది లేదు. ఆఫ్టరాల్ ఒక లాఠీచార్జీకి వచ్చిన దానిగురించి, లాయర్లగురించి, ప్రెస్ గురించి, ఏమిచేయాలో తెలియక, ఇచ్చిన ఆదేశాలు ఏమయ్యాయో తెలియక సతమతమయ్యే మీరు, మరి ఇటువంటి పవర్సు ఇచ్చి మళ్ళీ ఎందుకు గోచెట్టాలి అనేటటువంటి ఆందోళనతో నేను చెబుతున్నాను. ముఖ్యమంత్రిగారు దీనిని విశాల హృదయంతో ఆలోచించి, మానవత్వాలను ఎక్కువగా పెంచి మనం ప్రజలయొక్క

పన్నవలను పొందే అలవాటు మంచిది కానీ, ఈ యొక్క బిల్లు పాస్‌చేసి ఒక ప్రెషర్ క్రింద మనం వెళితే, definitely, it will have its own effect.

పవర్ అనేది హౌటు హ్యాండిల్ ది పవర్ ? దటీజ్ మోర్ ఇంపార్టెంటు. ఈ యొక్క పవరు వాడే నిపుణులు లేకపోతే. the power will destroy you when you are not able to handle properly.

After all, you are not able to handle the situation and control the lathi charge.

మినిస్టీరియల్ గానీ, కలెక్టరు గానీ, తహశిల్దారు గానీ, వచ్చి చెపితే గానీ, ఆలోచన లేనటువంటి స్థితిలోనే తుపాకీ దెబ్బలుకి ఆన్సర్ చెప్పలేక ఏడవవలసిన రోజుల్లో, ఇటువంటి బిల్లు పాస్ చేసి, ఆయన చేతులు కాల్చుకోవద్దని ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని తమ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ :— ఇటీవలి కాలంలో దేశ వ్యాప్తంగా మత కలహాలు వస్తున్నాయి. ప్రత్యక్షంగా మన రాష్ట్రంలో చాలా చూసాము. ఇటీవలి కాలంలో చాలా జరిగినాయి. వాటిని ఎట్లా ప్రివెంట్ చేయాలనేది గవర్నమెంటుకు వున్న సంకల్పం అని అర్థంచేసుకుంటున్నాను. కానీ దీనిని ఇలాగా ఆ భావం తోటి ఆచరణలో శఠ చట్టం పెడితే దానిలో నిర్వచించిన ప్రొవిజన్స్‌ను చూస్తూ వుంటే చాలా ఇబ్బంది కరమైన నిర్వచనాలు కనపడుతూ వున్నాయి. ప్రమాదకర మైనటువంటి చట్టాన్ని పాసు చేసే భస్మాసురుని లాగా ఇతరుల నెత్తి మీద పెట్టే చేతులు మన నెత్తి మీదనే పెట్టుకుంటే అట్లా అవకాశం యిచ్చిన వాళ్ళను అపుతాము. అందులో నిర్వచనాలు డేంజరస్‌గా వున్నాయి. అలాంటి వాళ్ళను అరికట్టడానికి, అరెస్టు చేయడానికి చేసే సందర్భాలు అందులో ఏవి అయితే నిర్వచించబడినాయో, అవి అనామకులమ సైతం అరెస్టు చేసి పెట్టడానికి వుపయోగ పడుతుంది. ఇది ప్రజాస్వామ్యానికి భిన్నం అయినటువంటి ఆలోచనగా వుంటుంది. ఆ వుద్దేశ్యం ప్రభుత్వానికి మంచిదే కావచ్చు కానీ అపార్థాలకు తావు యిచ్చే పద్ధతులలో వున్నది కాబట్టి సెలెక్ట్ కమిటీకి దీనిని రెఫర్ చేసి సాధక బాధకాలను గ్రహించి విషయాలను పున: పరిశీలించిడానికి ప్రయత్నించడం మంచిదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :— ఈ బిల్లు యొక్క వుద్దేశ్యాలు నిజానికి శ్లాఘనీయమైనవి కానీ వుద్దేశ్యానికి తగ్గట్టుగా సాధన కూడా వుండాలి. వుద్దేశ్యమే ప్రధానం కాదు. ఈ వుద్దేశ్యాన్ని ఎలాంటి పరికరాల ద్వారా మనం పటిష్టం చేయదలచుకున్నాము అనేది ప్రధాన అంశం. ఒక దృక్కోణంతో ఈ బిల్లు

పరిశీలించిన్నట్లయితే ఇది పౌరుల యొక్క ప్రాథమిక హక్కులను భంగపరంగా పున్నది. అంతేగాక ఇది రాజ్యాంగ సమ్మతమైనది కాదు. నేషనల్ సెక్యూరిటీ యాక్ట్ యస్మా ఇలాంటి చట్టాలను వాడుకోవడని కాంగ్రెస్ ప్రతిపక్ష నభ్యు చెప్పుచూ వచ్చాయి. మన ముఖ్యమంత్రిగారు ప్రభుత్వోద్యోగుల సమ్మె సందర్భంగా యస్మా' ప్రయోగించవున్నారు. మరి ఇదే మత కలహాలు వచ్చి నప్పుడు నాసా' ప్రయోగించారు. కానీ చెప్పేదానిలో, చేసే దానిలో మధ్య అంతరం గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన పని లేదు. ప్రివెంటివ్ డిటెన్షన్ అవసరం అని ప్రభుత్వం భావించినట్లయితే మిగతా చట్టాలు పున్నాయి గదా! నేషనల్ సెక్యూరిటీ యాక్ట్ పున్నదని మీరన్నిలు చెప్పారు. దానికి ముఖ్యమంత్రిగారు ప్రమాదకరమైన సమాధానం చెప్పారు. శ 'నాసా' యాక్ట్ ఇన్‌వోక్ చేయాలంటే దానిలో చెక్కలేనన్ని సేఫ్‌గార్డ్స్ పున్నాయి. దానిని ఇంప్లిమెంట్ చేయడమనేది చాలా ఇబ్బందిగా పుంటుంది. శ సేఫ్‌గార్డ్స్ 'నాసా' యాక్ట్‌లో పున్నాయి. కనుకనే ఇది ప్రమాదకరమైన చట్టం అయినప్పటికీ సుప్రీం కోర్టు రాజ్యాంగ సమ్మతమని చెప్పింది. నాసా యాక్ట్‌లో పున్న అధమమైన, ప్రాథమిక కనీసం సుప్రీం కోర్టు, శ ఈ బిల్లులో లేవు. అని చెప్పి ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు. ఇలాంటి ప్రివెంటివ్ డిటెన్షన్ లాను సూత్రప్రాయంగా నేను చెప్పాను. దేశం మొత్తంలో ఎక్కడెక్కడ ప్రివెంటివ్ డిటెన్షన్ లా వినియోగించబడింది? అది ఎక్కువగా డెటెన్షన్ కొరకే వినియోగించబడింది తప్ప ప్రాసిక్యూషన్ కోసం వినియోగించబడలేదు.

This is more palliative and not a preventive. Whenever a person is taken into custody it must be followed by prosecution;

నాసా యాక్ట్‌క్రింద కాని, ప్రివెంటివ్ డిటెన్షన్ లా క్రింద కాని ఎవ్వరిని అయినా అరెస్టు చేసినట్లయితే, వారిలో ఎంతమందిని మీరు ప్రాసిక్యూట్ చేశారు? ఆంధ్రప్రదేశ్ వరకు మనం పరిమితమై చూసినట్లయితే ఈ ప్రివెంటివ్ డిటెన్షన్ లా క్రింద అరెస్ట్ అయిన ఏ వ్యక్తిరూడా ఇంతవరకు ప్రాసిక్యూట్ కాలేదు. కాబట్టి ప్రివెంటివ్ డిటెన్షన్ లా

Preventive detention can never be a substitute for the ordinary law' It only supplement and cannot be allowed for the ordinary law. It only will supplement and cannot be allowed to supplaent:

ఇప్పుడు ప్రెస్ గురించి సమరసింహారెడ్డి చెప్పారు. ప్రెస్‌పైన ఎంత తీవ్రమైన ఆంక్షలు విధించేందుకు అవకాశం వుంది. ఇలాంటి అధికారులు

వున్నప్పుడే పోలీసువాళ్ళు ఎలా వ్యవహరిస్తున్నారో మనకు తెలుసు. ఈ రెలిజియస్‌తో రెషియర్ గ్రూప్‌రోపాటు కాస్ట్‌కూడా కలిపారు. See clause 17 ; Feelings of enemity, hatred or ill-will between different religious or racial groups or castes or communities

మరి హరిజనులపైన అత్యాచారాలు జరిగాయి. ఎవ్వరయినా పేపర్లలో హరిజనులపైన అత్యాచారం జరిగిందని తెలిపిలే, ఆ పేపరువాళ్ళుకూడా ఈ యాక్ట్ క్రింద వచ్చే ప్రమాదం వుంది. కేవలం ఇది మతకల్లోలాల విషయంలో కాదు. కులాలపేరిట కూడా ఏవయినా కార్యక్రమాలు చేస్తే ప్రభుత్వం ఇలాంటి చర్య తీసుకోడానికి అవకాశం వుంది. మరి ఇంతప్రమాదం వున్న బిల్లు విషయంలో ఆర్డినెన్స్ రూపంలో ప్రమోల్‌గేట్ చేసే టైమ్‌లో అన్నీ కొట్టివేయడం న్యాయం కాదు. ప్రభుత్వాన్ని ఎందుకు పునసంహరించుకోమని కోరడం లేదని వాళ్ళు గట్టి పట్టుదలతో వున్నారు. కనీసం దీనిలో ఇలాంటి ప్రొవిజన్ వున్నదే. ప్రెప్ విషయంలోకాని, కాస్ట్‌విషయంలోకాని, వాటిని కన్సిడర్ చేయాడానికి సెలెక్ట్‌కమిటీకి రెఫర్ చేయవలసిన అవసరం వుంది. కమ్యూనల్ రైట్స్ అయినప్పుడే మనకు కమ్యూనల్ విషయాలు జ్ఞాపకం వుంటాయి. కమ్యూనల్ రైట్స్ చాలా వస్తున్నవి. ఇందిరా కాంగ్రెస్ అధికారంలో వున్నా, ఆ తరువాత మీరు వచ్చినా, ఎవరు అయితే ఈ మతకల్లోలాలను చెలరేగగొడుతున్నారు. రైట్స్ లేనప్పుడు ఎవరితోనో కలసి పనిచేస్తున్నారో, సంప్రదింపులు చేస్తున్నారో వారికి సమాజంలో గౌరవం కలిగిస్తున్నారు. ఈ కమ్యూనల్ రైట్స్ అనేవి ఎలాంటి రైట్స్ లేనప్పుడు ద్వేషం కలిగించే ప్రచారంవల్ల రైట్స్ ఏర్పడుతున్నాయి.

We are taking note of the communal tension only when actual riots break out. We must be able to take serious and continuous note of malicious communal propaganda that is going on in many cities of the country, more particularly in Hyderabad city.

ఈ నాడు హైద్రాబాద్ నగరంలో కమ్యూనల్ రైట్స్ ప్రాపగండ అనేది కంటిన్యూయస్‌గా జరుగుతున్నది. ఒక్క కులాలలో జరుగుతున్నప్పుడుమాత్రమే కాదు. ఈ ప్రాపగండ జరగడంవల్లనే రైట్స్ ఏర్పడుతున్నాయి.

Riots are an expression of the hatred generated during peace time. It is not on account of hatred generated during a period of riots. During the so-called period of peace it is hate campaign which is being mounted in Hyderabad city The climate in Hyderabad city has become so throttling that any reasonable person cannot hope to breath free air in Hyderabad city.

కాబట్టి పోలీసువారు కాని, ప్రభుత్వంకాని, రయట్స్ అయినపుడు కొందరిని డిటెన్షన్‌లో పెట్టడం వల్ల ప్రయోజనం లేదు. ఆ రయట్స్ జరిగినపుడు హాడ

Let the ordinary course of law be allowed to come into play

కమ్యూనల్ ఆఫెన్స్‌స్ చేసినవారిని పైకి చేయడానికి స్పెషల్ కోర్టులను పెడుతూ బిల్లు తెస్తే నేను సంతోషిస్తాను. కమ్యూనల్ రయట్స్ విషయంలో ఒక అభిప్రాయం వుంది. ఈ రయట్స్ జరిగినపుడు పోలీసువారు లాఠీ విసురుతారు. కర్ఫ్యూ విధిస్తారు. ఆ తరువాత మరచిపోతారనే అభిప్రాయంవుంది. కమ్యూనల్ రయట్స్ సందర్భములో ఏమిచేసినా ఫరవాలేదనే భావము ప్రజలలోవుంది. దానిని తొలగించాలంటే ప్రివెంటివ్ డిటెన్షన్ పెట్టడం కాదు. 365 రోజులు జాగరూకతతో చూడవలసిన అవసరం వుంది.

This ordinary law will be sufficient provided, as Mr. Venkaiah Naidu rightly said they should have the political will.

రాజకీయ కారణాలవల్ల అందరితో కులికే ప్రయత్నంవల్ల ఏమీ ప్రయోజనం లేదు. ఈబిల్లు రాజ్యాంగ సమ్మతమైనదికాదు. ఉపసంహరించుకోవడం మంచిది. లేక చర్చిద్దామంటే సెలక్ట్ కమిటీకి రిఫర్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. టి. రామారావు : అధ్యక్ష, గౌరవసభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలన్నీకూడా అతి శ్రద్ధగా విన్నాను. రెడ్డిగారు చెప్పిన భావాలు చాలా చక్కగా వున్నాయి. ఈనాడు సమాజములో ప్రతివారుకూడ సంక్షేమకరమైన, భద్రతతో కూడిన జీవనాన్ని చేయాలని ఆశిస్తున్నారు. ఏకులము కావి, ఏవర్గము కాని, ఏ తరగతివారుగాని ఎప్పుడో అకస్మాత్తుగా, దురదృష్టవశాత్తు సంభవించే ఒక చిన్న సంఘటనను తీసుకొని, ఎవరో యిద్దరు పిల్లలు కొట్టుకొంటేనో, ఏదో మాట మాట పెరిగి రెండు వర్గాలవారు హింసాకాండకు పాల్పడి మత కల్లోలాలుగా తిప్పి సామరస్యాన్ని చెడగొట్టి, స్వార్థానికి వినియోగించుకుంటున్నారు, అశాంతిని రేకిస్తున్నారు ప్రజలకు భద్రతలేకుండా చేస్తున్నారనే విషయం మనకందరకుతెలుసు. హైదరాబాదు నగరంలో ఎన్నోయుగాలుగా, దశాబ్దాలుగా, శతాబ్దాలుగా ముస్లిమ్ సోదరులువున్నారు, హిందూసోదరులు వున్నారు. ఒకరినొకరు ప్రేమ చేసుకొని సోదరభావముతో వుంటున్నారు. దురదృష్టకరమైన ఏదైనా చిన్న సంఘటన జరిగితే దానిని మత కల్లోలముగా తిప్పి తమ స్వార్థానికి వాడుకొంటూ, సంక్షోభ పరిస్థితి కల్గించాలనే ఉద్దేశ్యముతో కొన్ని దుష్టశక్తులు వాటిని అవిధంగా మలుస్తాయని మనకు అనుభవము చెబుతోంది. అటువంటి దురదృష్టకర సంఘటనలు ఏ కొద్దిమందివల్లనో కలుగ కుండా సమసమాజాన్ని ప్రశాంత వాతావరణాన్ని సృష్టించడానికి ఈ బిల్లు ఉద్దేశించ

బడింది. మత కల్లోలాలను సృష్టిస్తున్న దుష్టశక్తుల ఆటలు అరికట్టాలనేది ఈబిల్లు ఉద్దేశ్యము. ఈ బిల్లును ఎప్పుడో ప్రవేశపెట్టాలని నిర్ణయం తీసుకొనడం జరిగింది.

This ordinance was approved when there were communal in September.

సెప్టెంబరు నెలలో మత కల్లోలం జరిగినపుడు ప్రవేశపెట్టడం జరిగింది. 18 అక్టోబరు 1983న కేంద్రప్రభుత్వ ఆమోదంకోసం పంపడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ ఆమోదము 21_1_84న రావడం జరిగింది. ఆలస్యము జరిగింది, మతకల్లోలాలు పోయినతరువాత ఈ నాడు ఈ బిల్లును తీసుకువచ్చారనుకొనడం సమంజసం కాదు.

Prevention is better than cure.

జబ్బుదాకుండా అరికట్టడం మంచిది. వచ్చినతరువాత మందు తేసుకొవడం అనే భావము మంచిదికాదు. దుర్జనశక్తుల ఆటలు అరికట్టాలని ఉద్దేశించబడిందని మరొకసారి మనవిచేస్తున్నాను. లోకమాన్య జయప్రకాశ్ నారాయణగారిని మీసా క్రింద అరెస్టుచేశారు. ఈ బిల్లు కేవలం కమ్యూనల్ అఫెండర్స్‌కోసము ఉద్దేశించబడింది. వాసా కాదు, మీసా కాదు. మత విద్వేషాలను రెచ్చగొడుతూ, అశాంతి వాతావరణాన్ని సృష్టించే దుష్టశక్తుల ఆటలు అరికట్టాలని ఉద్దేశించబడింది. ఇక్కడ వున్న ప్రతి వాళ్ళకూడా రక్షణ కావాలనే భావముతో ఈ బిల్లును తీసుకురావడం జరిగింది.

This Act is ont superfluous. It is a comprehensive Act for taking quick' preventive and promulgative action It is disigned to prevent and control communal trouble and to safeguard public peace and tranquility.

మత కల్లోలాలను ప్రకోపింపచేయడానికి ప్రయత్నించే శక్తులను అరికట్టాలనేది ప్రధాన ఉద్దేశ్యము. బాధ్యతతో కూడిన అధికారులకే వీటినీ అమలుపరిచే వీధానం యిచ్చడం జరిగింది. ప్రతిపోలీసువాడికి పంపకమిచ్చేయలేదు. జిల్లా మేజిస్ట్రేట్ కాని, కమిషనర్ అఫ్ పోలీసుకు ఈ బాధ్యత అప్పగించినది. అన్యాయము జరిగినప్పుడు శిక్షించి సరియైన న్యాయం చేయడానికి అధికారాన్ని ప్రభుత్వం వుంచుకుంటూ బాధ్యతగల అధికారులకే యివ్వడం జరిగింది. మామూలు ప్రతి కానిస్టేబులు ఈ బాధ్యత అప్పగించలేదు. కేంద్రప్రభుత్వం ఆమోదించినమీదట ఈ బిల్లు అమల్లోకి తీసుకొన్నది. పంజాబ్ ప్రభుత్వంపై ఏవైన కోపం చేసిన వుగ్రవాదులు కాని, వీళ్ళుగాని రావచ్చును. దానిని దృష్టిలో పెట్టుకొని చేశాము. ఇతరత్రా సైనికులు, ఇక వ్యవస్థపెట్టడాని, బలప్రయోగం

చేయడానికి ఈ బిల్లు తెచ్చారు. సమాజములో సామరస్యాన్ని పెంచాలనే ప్రయత్నంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు దెబ్బతింటున్నాయి. దొరికిన దొంగలని ఏమీ చేసినా లాభములేదు. ఈ బిల్లులో ఎక్కడా సమాజానికి అశాంతి కలిగిస్తున్న కారణాలను కనుగొనడం చూడలేదు. ఏదో ఒకవైపు నుంచి ఎవర్నో ఒకర్ని అరెస్టు చేయడానికి ఉద్దేశించినదిగా ఉంది. సమాజ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని, వ్యక్తుల అభిప్రాయాలు తెలుసుకొన్నతరువాత ఈ బిల్లును తీసుకురావడం జరిగిందని ఉంటే బాగుండును. దీనిని ఆమోదించాలని కోరుతున్నాను.

Sri. A. Madan Mohan: If you want to kill a dog call it mad. This can be applied to this piece of legislation How is going to distinguish which is communal and which is not communal. Our apprehension is that you are trying to clothe the executive with excessive powers where the utilisation of the powers could be more arbitrary, whimsical and subject-oriented than object-oriented. This is our protest against this piece of legislation.

If you have to say it is only about communal elements, how are you going to distinguish and identify as to whois communal and who is not communal. You can call anybody communal and put him behind the bars and if you are really interested or this Government is sincere about trying to create communal harmony and peaceful atmosphere suitable and congenial to the public tranquility —(I do not know - somebody is passing the chits to the C. M.,— I am not able to see who is that officer and whether he is a Law Officer or Police officer who is passing the chit tothe ChiefMinister which, he is also repeating like a 'Parrot' -) I want the Chief Minister to apply his own mind He should not depend upon some of the official agency! Official agency can be depended up on for only two things! One is - for the execution of a job and the second thing is - whatever you have to think - how to create and formulate into Law or Rules, whatever it is Beyond that, where a particular piece of legislation is made harmonious or not, whether it is going to be congenial to the society or not, whether it is going to help create public tranquility or not - it is for the Chief Minister or the Minister to take a decision! It is not for the officer to tell and advice. Here requires the political will and Sri M! Venkaiah Naidu has very rightly pointed about the political will: If only you have the will to create real and good atmosphere wherein all communities will live in harmony, I think the provisions contained under the various acts including Indian Penal Code and Criminal Law Amendments Act - are more and more than selfsufficient for you to really make use of them!

It is unfortunate. It is a superflucus Act. What cur apprehension is that you are deliberately willfully and intentionally trying to bring this piece of legislation in spite of the fact that you have other provisions contained in other Acts Our apprehension is that you are not going to make use of this piece of legislation in the right direction - or atleast if you are honest, your Officers and your officialdom is not sincere enough to really exercise this in a most objective and dispassionate way. These are our apprehensions and even now the time is not lost. Let the Chief Minister not stand on false ego and false prestige. He can as well withdraw the Bill and try to give a sort of an impression to the out side world - that - "Here is a well democrate and he is amenable to reasoning and rationale and he would like to stick on upto efficacy or otherwise..."

Mr. Speaker :- Please don't repeat whatever is already said.

Sri S. Jaipal Reddy :- Sir, what are we to do? We have to merely repeat the same points we have already made previously, if they are not answered.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :— సుశీల్‌కుమార్ డిల్లీలో వున్నప్పుడు తెల్లకాగితాల మీద సంతకాలు పెట్టించుకుని తరువాత ఇంటర్నల్ సెక్యూరిటీ యాక్ట్ క్రింద ఫిలప్ చేయడం జరిగిందని ఎంక్వయిరీలో రుజువు అయింది.

He is a responsible officer - District Magistrate and it was proved beyond doubt after emergency He will depend upon the information supplied by the police officers.

నాసా, మీసా పవర్స్ జిల్లా మెజిస్ట్రేట్‌కే వుంటాయి. పోలీసులు ఏ ఇన్ఫర్మేషన్ ఇస్తే దాని ప్రకారం ఆయన ఆర్డర్ ఇస్తారు. They will never apply their mind. They have no agency to use their own enquiry. It was proved beyond doubt that this sort of powers were mis-used even by the District Magistrate previously.

ఫలానా సుబ్బారావు మర్డర్ చేయబోతున్నాడు అంటే సుబ్బారావును జైల్లో పెడతారు. కమ్యూనల్ అనేది ఒక వ్యక్తికి సంబంధించినదికాదు. దానిని చాలా జాగ్రత్తగా టాకిల్ చేయాలి. మేము పవిత్రభావంతో చేస్తున్నామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. కాని ఆది అమలులో సాధించలేము. పవిత్రభావంతో, మత సామరస్యం కోసం చేస్తున్నామంటున్నారు. మీసా చట్టం చేసినప్పుడు పార్లమెంటులో ప్రధానమంత్రి, హోంమంత్రి చెప్పారు. దేశం ప్రమాదపరిస్థితిలో వుంది, అటు చైనా పొంచివుంది ఇటు పాకిస్థాన్ పొంచివుంది. విదేశీ దుష్టశక్తులు భారత

శ్రీ ఎన్. భాస్కరరావు : స్వంత యిల్లు అంటే వాటు పుండే యిల్లు. నేను వుండే యిల్లుకూడ డాయింటు యిల్లే, నా ఒక్కడిది కాను లది. పోలీ హౌసింగు బోర్డుకు 250 లక్షలు హైదరాబాద్ ఏరియాస్‌లో కట్టడానికి యిమ్మనిలసి పచ్చింది. సదన్ డెవలప్‌మెంటు. షేర్ కేపిటల్ యిన్వెస్ట్‌మెంటుకు 300 లక్షలు యిన్వెస్ట్ చేయవలసి వచ్చింది. గ్రాంటు యిన్ ఏడ్ టు రూరల్ డెవలప్‌మెంటు ప్రోగ్రాం అని కేంద్రం నుండి కొంత డబ్బు వచ్చింది, ఆ సందర్భములో మనము కొంత వేయవలసి వచ్చింది. అలాంటి స్కీమ్సు ఎప్పటికప్పుడు వచ్చినవి వీనివున్నవి తప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను. ప్రతి ఒక్క బడ్జెట్ అవసరం పుంది ఖర్చు పెట్టింది గాబట్టి గౌరవసభ్యులు ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : నేను అడిగిన దానికి ఒక్క దానికి సమాధానం చెప్పలేదు. శ్రీశైలం ప్రాజక్టుకు ఎందుకు ఖర్చు పెట్టలేదు. టీచర్లకు జీతాలు ఎందుకు యివ్వలేదు. మధ్యాహ్న భోజనానికి నెలనెలా డబ్బు ఎందుకు పంపలేదు. హాస్పిటల్స్‌లో పది శాతం సీట్సు ఎందుకు పెంచలేదు, కొత్త హాస్పిటల్స్ ఎందుకు ఓపెన్ చేయలేదు. ఇవి అన్ని అడిగాను.

శ్రీ ఎన్. భాస్కరరావు : వాటు యిండ్ల స్కీం గురించి అడిగారు. దానికి 40 కోట్లు ఆ రోజే తీసిపెట్టడం జరిగింది. 80 కోట్లు బ్యాంక్సునుండి తీసుకొని మొత్తం 120 కోట్లతో 2 లక్షల 30 వేల యిండ్లు కట్టాలనుకున్నాము అని యిది వరకు నా బడ్జెట్ రిప్లయిలో చెప్పటం జరిగింది. ప్రకృతి వైపరీత్యాల వల్ల మనం అనుకున్న టార్గెటు రీచ్ కాలేదు. ఫస్ట్ స్టేజీలో లక్ష 45 వేల యిండ్లు పూర్తి అవుతున్నాయి. 80, 90 వేల యిండ్లు పూర్తి అయినవి. మిగిలిన యిండ్లు కూడా పూర్తి అవుతున్నవి. సెకండ్ స్టేజి తీసుకుంటున్నాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : ఎప్పుడు? సంవత్సరం అయిపోతున్నది.

శ్రీ ఎన్. భాస్కరరావు : ఇవ్వుడు తీసుకుంటున్నాము సెకండు స్టేజిని. శ్రీశైలం ప్రాజక్టుకు యిచ్చిన డబ్బును ఖర్చు పెట్టడం జరిగింది షార్ట్‌ఫాల్ లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : శ్రీశైలం ప్రాజక్టు ఎడమ గట్టు కాలువకు 3 కోట్లు కేటాయించి ఖర్చు పెట్టారా?

శ్రీ ఎన్. భాస్కరరావు : ఆ యిన్ఫర్మేషను యిస్తాను. మిడ్డే మీల్స్ గురించి యీ సంవత్సరం తగ్గించి దాని అవసరం ఎట్లా వుంటుందో మార్పు

చేసుకోవలసిన అవసరం వుంటుంది. నేను టూర్సు చాలా తక్కువ పోతాను. పోయినప్పుడు కలెక్టర్లు చెప్పారు. సాంక్షను అయిన డబ్బు చేరలేదని చెప్పారు. నా దృష్టికి వచ్చింది, వెంటనే రిలీజ్ చేయడం జరిగింది. నల్గొండ జిల్లాలో ఎందుకు రిలీజు కాలేదో తెలుసుకుంటాను. వారు అడిగినప్పుడు ఆడబ్బు మాత్రం సాంక్షను చేసిన ప్రకారం ఏంతెంత రిలీజు అయినది పూర్తి వివరాలు యిచ్చారు. పోతే హాస్టల్సు గురించి అడిగారు. క్రిందటి సంవత్సరం కంటే యీ సంవత్సరం పెంచామని నా రిప్లయిలో చెప్పడం జరిగింది. వందహాస్టళ్ళు అన్నారుగదా ఎక్కడ పెట్టారు అని అడిగారు. మోస్ట్

Most of the hostels proposed were already established as per the information In fact, the Hon. Member knows...

ఆ జిల్లాలో ఎక్కడెక్కడ వచ్చింది తెలుసుకోవడం జరుగుతుంది. శ్రీనైలం ప్రాజక్టు గురించి వేరే వ్రాస్తాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : 395 రూపాయల వంతుళ్ళను మూడు నెలల నుండి జీతభత్యాలు లేకుండా పుద్యోగాలు చేయించుకోగల సత్తా తమకే వున్నది.

శ్రీ ఎన్. భాస్కరరావు . రెండు నెలల నుండి జరుగుతున్న కార్యక్రమాలు చూస్తే, కొన్ని జిల్లాల్లో రోడ్సు వేసే కార్యక్రమం ఎంత ముమ్మరంగా జరుగుతున్నదో చెప్పడానికి లేదు. అన్ని కార్యక్రమాలు ఒకేసారి పేకప్ చేశాము. ప్రతి జిల్లాలో ఎక్కడ చూచినా వర్కు పికప్ అయి వుంది. ఎలాంటి కోతలు లేకుండా నడిపించాలని అఫీసర్సుకు తాకీదులు యివ్వడం జరిగింది. ఇక టీచర్సుకు జీతాలు అంటున్నారు. జనరల్‌గా అందిరికి పే చేస్తున్నాము. నిన్న ఆందోళన అయింది, వారు కొన్ని కోరికలు కోరారు. దానికి సంబంధించిన సబ్‌కమిటీతో నేను మెంబరును. ఆ సబ్‌కమిటీ తీసుకున్న నిర్ణయాలు అన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రిగారు ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది—కేబినెట్‌లో—దాని ప్రకారం డిమాండ్సు అన్ని కన్సీడ్ చేయడం జరిగింది. కొత్త డిమాండ్సు వుంటే తెలియదు. పాత డిమాండ్సును కన్సీడ్ చేశాము. మేము కన్సిడరు చేస్తామన్న

విషయాలలో కొన్ని Partly they were already conceded and benefits also were given.

వారు జీతాలు చేరలేదంటున్నారు. అన్ని ప్రాంతాల్లో ఆ విధంగా లేదని నాకు యిన్ఫర్మేషను వుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : వారి కోరికలు కావు. మీరు నిర్ణయించిన 16 వేల మంది స్పెషలు టీచర్సుకు యింతవరకు జీతాలక్రింద ఏమీ విడుదలచేయలేదు.

వారికి ఒక పైన అందలేదు. కొంతమందిని నియమించి మూడు నెలలు అయింది, జీతాలు లేవని వాళ్ళు లబోదిబో అంటున్నారు. డిమాండ్సు విషయం కాదు.

శ్రీ ఎన్. భాస్కరరావు : ఆ జీతాలు అందకపోతే అందేటట్లు చేసే చర్య తీసుకుంటాను. నాకు ఆభ్యంతరం లేదు.

Sri A. Wadan Monan : I have asked specifically as to how certain amounts were shown as savings. Either exaggerated amounts were asked to be voted in favour of Government and they have not been spent or deliberately it was spent. The Finance Minister has not explained on this aspect. For example, in regard to the additional expenditure which was already voted in this House grants to Panchayat Samithis - Rs. 66 lakhs and odd, maching grants to Osmania University, Andhra University, Sri Venkateshwara University, Kakatiya University etc, is Rs. 132 28 lakhs and for open University Rs. 15 lakhs and grants for Rural water supply - Rs. 429 lakhs. How can they show so much savings why it was not spent? The Finance Minister should be able to pull up and asked as to why so much amount was insisted. What is the Finance Minister going to do in this respect? Secondly, one of the items of expenditure that is shown here is in respect of payment of compensation on the abolition of posts of part-time village officers to the tune of Rs. 8 to 9 crores. We have always been saying that this is the unimaginative approach of the Government Even if you think that it is hereditary system which is not, it was done away with during the Congtess regime. These are the monthly salaries. We have nothing to complain or grudge atainst but without creating an alternaeive you have done away with the system as a result to-day the whole of the sural administration is in chaos. Now, you are coming for supplementary demand to be voted to the tune of Rs. 8 to 9 crores, which is not a small amount Where was the need to pay this amount, when the Government is in a very difficult situation? You are asking all these troubles for yourself. It is your own figment of imagination which has landed you in trouble. How far is the Government justifitd in trying to ask this amount? For these figures when he comes to the House for voting he should explain sufficiently, Sir.

శ్రీ ఏన్. భాస్కరరావు :— పార్ట్‌టైం విలేజ్ ఆఫీసర్సును ఎబాలిష్ చేసినప్పుడు వారికి ఇవ్వవలసిన కాంపెన్సేషను 8 కోట్ల 26లక్షలు ఆ రోజు ఎస్టిమేట్ చేయడం జరిగింది. ఇది సబ్‌సీక్వెంటుగా వచ్చింది అందుకని దీనిలో పెట్టడం జరిగింది. అల్టర్నేటివ్ ఎరేంజ్‌మెంటు చేయలేదని లీడరు ఆఫ్ ది ఆపోజిషనుగారు

అన్నారు. మేము ఆల్టర్నేటివ్ అరేంజ్‌మెంటు అలోచన చేసేలోపలనే సుప్రీంకోర్టు నుండి స్టే వచ్చింది.

శ్రీ ఎ. మదన్‌మోహన్ :— ఆల్టర్నేటివ్ ఎరేంజ్‌మెంటు చేసుకొని ఆ సిస్టమ్‌ను ఎవాలిష్ చేస్తారా ? ఎబాలిష్ చేసి ఒక వాహ్యూం క్రియేట్ చేసి ఆల్టర్నేటివ్ సిస్టం ఆలోచన చేయాలనే లోపలనే సుప్రీంకోర్టు నుండి వచ్చిందనే సాకు చెప్పడం సబబా ?

శ్రీ ఎస్. భాస్కరరావు :— ప్రతిపక్ష నాయకులకు మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు యిప్పుడే లేదినెటుకు యిన్‌ఫార్మ్ చేశారు, యింతకుముందే సుప్రీంకోర్టు నుండి ఒక వార్త వచ్చింది, అందులో యీ స్టే ను వెకేట్ చేశారని. వెకేట్ చేసి కొంచరరీగా విలేజ్ ఆసిస్టెంట్సును ఎపాయింటు చేసుకోవచ్చనే అవకాశం యిచ్చారు. ఇప్పుడు అలాంటి వాహ్యూం వుండడానికి వీలు లేదు. అలాంటి లోపం జరుగకుండా వెంటనే దానిని సరిదిద్దడానికి గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహింపుగా జరపడానికి వెంటనే స్టెప్స్ తీసుకోవాలని అప్పుడే చెప్పడం జరిగిందని మనవి చేస్తున్నాను.

తర్వాత యీ ఖర్చుని గురించి అడిగినారు. నేను చెప్పడం జరిగింది ఒక్కొక్కసారి టి. ఎ. బిల్స్ వారివారి ఆఫీసులలో జరిగిన దానికి, ఖర్చు పెట్టని దానికి యేమిటి అని అన్నారు. ఖర్చు పెట్టనిది మూడా వారు అనుకున్న దానికంటె తక్కువగా ఖర్చు రావడానికి కొన్ని సందర్భాలలో లేకపోలేదు. మనము కొన్ని ఐటెమ్స్ కొనుక్కుందామని అ ఐటెమ్స్ కొనలేకనో, దొరకకనో లేకపోతే వీలు చిక్కకనో యేదో కారణంగా ఆ ఐటెమ్స్ ఖర్చుకాలేదు. అందువల్ల అది తీసికొని యింకొక దానిలో ఖర్చు కావడం జరుగుతుంది. ఇది సామాన్యంగా జరిగేదేనని మనవి చేస్తున్నాను. కనుక గౌరవ ప్రతిపక్షనాయకులు, తదితర నాయకులు దీనిని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఏ. మదనమోహన్ :— ఒక రూ. 1,000, రూ. 10,000, రూ. 10,000,00, లు రూ. 20,000,00 లు, అంచే అనుకోవచ్చును. కాని ఇంత పెద్ద స్టేగరింగ్ ఫిగర్స్ యిప్పుడే వినిపించినాను, రూ. 128 లక్షలు, రూ. 66 లక్షలు రూ. 82 లక్షలు యివి చిన్న ఫిగర్స్ అంటారా ? ఇది సేవింగ్స్ అని చెప్పడానికి వారి మనస్సుకు యెట్లా ఒప్పుతుంది ? చెప్పమనండి.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— తెలుగుగంగ ప్రాజక్టుకు రూ. 60 కోట్ల రూపాయలు యిచ్చినారు, ఖర్చు పెట్టలేదని మా ఆరోపణ. ఎంత ఖర్చు పెటినారు? రేపే 31వ తేది వస్తున్నది.

శ్రీ ఎన్. భాస్కరరావు : అధ్యక్ష, మొదటి రూ. 30 కోట్లు యిచ్చినారు. రెండవ రూ. 30 కోట్లు వారింకా యివ్వలేదు. మొదటి రూ. 30 కోట్లు పూర్తి అవుతున్నదని నాకు ఎస్టిమేషను యిచ్చినారు. రెండవ రూ. 30 కోట్లు వారి దగ్గర నుంచి యింకా రాలేదు. వారికి ఓవర్ డ్రాఫ్ట్ పొజిషను వచ్చి యిబ్బంది పడుతున్నారు. అందువల్ల టు ఫెసిలిటేట్ దెమ్ మరి వారిని ప్రొసీడ్ చేయనిండా పంపించడని చెప్పడం జరిగింది. క్రిందటి సంవత్సరం ప్రభుత్వం తరపున పెట్టేది రూ. 4 కోట్లు కదా. దీనిలో యిబ్బంది లేదు. ఈ సంవత్సరం వారి రూ. 60 కోట్లు కర్చు పెడతామని బడ్జెట్టులో చూపించడం జరిగింది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు . మనకేమో లేదు. వారేమో యివ్వలేదు. జరిగేదేమో మనకు తెలుసు. శ్రీశైలం ప్రాజక్టు రెడ్ట్ చేంక్ రెగ్యులేటర్స్‌కు రూ. 3 కోట్లు చిల్లర బడ్జెటులో చూపించడం జరిగింది. ముఖ్యమంత్రిగారిచేత దానికి ఫౌండేషన్సుస్టోన్ వేయించడం జరిగింది. దానికి కర్చు యేమిటని అడిగితే మంత్రిగారి దగ్గర వెంటనే సమాధానం లేదు.

శ్రీ ఎన్. భాస్కరరావు : అది లేవ్స్ అయిందో లేదో తెలియదు—ఆ రూ. 3 కోట్లది అది తెలుసుకొని మీకు తెలియజేస్తాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : క్లియర్‌గా లేవ్స్ అయింది. దానిని గురించి అనుమానం అవసరం లేదు. పని జరగక పోతే లేవ్స్ కాకపోవడం యేమిటి? రేపు 31వ తేదీకి టైము అయిపోతూ ఉంటే. ' తర్వాత విలేజ్ ఆఫీసర్స్ గురించి ఒక క్లేరిఫికేషను చెప్పినారు సంతోషం. సుప్రీంకోర్టు స్టే తీసివేసింది. కాని నా పాయింట్ యేమిటంటే మొత్తం 27,000 గ్రామాలకు మనము నియమించిన 5000, విలేజ్ అసిస్టెంట్స్.

The Government policy is and the saying of the Government is to take the administration nearer to the Village...

ప్రతి ఊరిలో ఉన్న గ్రామాధికారిని తీసివేసి 5 ఊళ్ళకు కలిపి ఒక విలేజ్ అసిస్టెంటును వేసి అందరినీ వారి దగ్గరకు పొమ్మంటే how can you say that the administration is going nearer to the people ? You should at least sufficient number of Village assistants ? If not will the Finance Minister assure that the Village officers will be appointed now in view of the Supreme Court's clearance, Sir ?

మనము డబ్బులు యిచ్చినప్పుడు కనీసం ఆ హామీ అయినా పొందాలి కదా. జనానికి చెప్పుకోవాలి కదా.

శ్రీ ఎన్. భాస్కరరావు : దీనికి సంబంధించిన బిల్లు వస్తోంది.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి (మధుర) : మద్రాసు గవర్నమెంటు తెలుగుగంగకు రూ. 60 కోట్లు యివ్వలేదని అన్నారు. 1984కు ప్లాన్ అయిపోవస్తోంది. రూ. 878 కోట్లు పెట్టినారు. అందులో రూ. 30 కోట్లు పెట్టినారా? రూ. 60 కోట్లు లెక్క తీసుకున్నారా? అయితే యీ రూ. 30 కోట్లు ఖర్చు కాకపోతే యే సెక్టార్‌లో యీ రూ. 30 కోట్లు కట్ చేసినారు? శ్రీశైలం లెఫ్ట్ బేంకు కెనాల్ సంగతి వారికి అనుమానం ఉండవలసిన అవసరంలేదు. పైసాకూడా ఖర్చుపెట్టలేదు. పెండర్స్ అయితే ఒకసారి పిలిచారు. కాని అప్పుడేమీ ఖర్చుపెట్టలేదు. అయితే వచ్చే సంవత్సరం యీ రూ. 3 కోట్లను మామూలుగా యిచ్చే రూ. 3 కోట్ల కన్నా అదనంగా యిస్తారా? లేదా? ఈ సంవత్సరం యేదైతే ఉందో అది ఈ రూపంలో రూ. 3 కోట్లు పోయింది.

Whatever grant you normally give, it must be in addition in case Srirsailam Left bank is to be completed...

శ్రీ ఎస్. భాస్కరరావు :— ఇది పెన్సటీవ్ పాయింటు. అందులో శ్రీశైలం లెఫ్ట్ బేంక్ కెనాల్ రెగ్యులేటర్స్‌కు పెండర్స్ పిలిచినారు. పెండర్స్ ఓపెన్ చేయడానికి రడీగా ఉన్నాయని రాజారావుగారు, చెప్పినారు. కనుక అది యే స్టేజ్‌లో ఉందో తెలియజేస్తాను. వారు అడిగింది యేమిటంటే 1983—1984 లో రూ. 3 కోట్లు ప్లస్ వచ్చేది యీ రెండూ కలిపి చేస్తారా ? అని అడిగినారు. దీనికి యింకా సైమ ఉంది. నపోజ్ యీ పెండర్స్ ఒప్పుకుంటే వారు ఈ రూ. 3 కోట్లు డ్రా చేసుకొని ఎల్. సి. ఎక్కౌంట్స్ క్రియేట్ చేసుకొని వర్క్‌స్టార్ట్ చేసుకోవచ్చును. కనుక అది 1983—84 కే వస్తుంది. అందువల్ల ఆ వివరాలు తెలుసుకొని చెబుతాను.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి : ఈ నాడు 14వ తేదీ అయితే 31వ తేదీకి అంటే 15 రోజులలో యీ రూ. 3 కోట్లు యెట్లా ఖర్చు పెడతారు?

శ్రీ ఎస్. భాస్కరరావు : అది యేదైనా వారికి వీలవుతుందేమో, ఎల్. సి. ఎక్కౌంట్స్ క్రియేట్ చేసుకొని వర్క్ స్టార్ట్ చేసుకోవచ్చునేమో తెలుసుకుంటాను.

Sri S. Sidda Reddy : You cannot,, unless it is booked there, you cannot spend it.

Mr. Speaker : Now, I am putting the motion to vote:

The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 290,84,79,200 for further expenditure in the year 1983-84 as per the Heads of Demands shown in the Notice, dated 6th March, 1984."

Notice : 6th Marh, 1984;

DEMANDS FOR GRANTS FOR FURTHER EXPENDITURE IN THE YEAR 1983-84.

On the recommendation of the Governor, the Minister for Finance will move that a sum not exceeding 290,84,79,200 rupees be granted for further expenditure in the year 1983-84 as per the Heads of Demands shown in the Annexure.

ANNEXURE

Demand Number.	*Service and Purpose.*	*Sums not exceeding*
(1)	(2)	(3)
		Rs.
I	State Legislature	22,73,600
II.	Governor and Council of Ministers'	7,24,000
III.	Administration of Justice	300
IV	Elections	1,92,79,100
V.	General Administrative services	79,89,100
VI	District Administration	9,44,45,000
VII	Land Revenue Department	35,86,200
VIII.	Stamps and Regsitration	14,55,000
IX.	Excise Administration	1,49,09,100
X.	Commercial Taxes Administration	56,94,700
XI.	Transport Department	10,78,300
XII.	Treasury and Accounts Administration	19,51,300
XIII.	Police Administration	4,70,61,700
XIV.	Jails Administration	14,40,300
XV.	Stationery and Printing	1,53,81,500
XVI.	Public Works	200
XVII.	Fire Services	67,84,800
XX.	Education	8,96,63,600
XXI.	Medical and Health Services	1,400
XXII.	Housing	2,52,00,000
XXIII.	Urban Development	2,35,72,700
XXIV.	Information and Publicity	98,55,700

Demand Number.	*Service and Purpose.*	*Sums not exceeding.*
(1)	(2)	(3)
		Rs.
XXV.	Labour and Employment	5,49,400
XXVI.	Civil Supplies Administration	44,02,34,900
XXVII.	Social Welfare	13,34,10,300
XXIX.	Women and Child Welfare	7,81,600
XXX	Relief on account of Natural Calamities	79,45,35,000
XXXI.	Relief and Rehabilitation	2,65,600
XXXII.	Administration of Religious Endowments	5,74,700
XXXIII.	Co-operation	25,73,27,800
XXXIV.	Agriculture	32,94,00,100
XXXV	Minor Irrigation	1,40,63,200
XXXVI	Animal Husbandry	60,63,300
XXXVII	Dairy Development	2,37,47,800
XXXIX	Forests ...	56,00,300
XL.	Community Development	10,88,87,500
XLI	Industries	11,72,89,000
XLII.	Village and Small Industries	50,17,600
XLIV.	Multipurpose River Projects ...	12,47,00,000
XLV.	Irrigation	3,25,48,200
XLVI	Power Development	9,61,21,000
XLVII.	Minor Port Development	12,76,200
XLVIII.	Road Development	200
LI.	Other General Economic Services	7,37,900
LII	Loans to Government Servants and other Miscellaneous Loans	4,30,00,000
	Total	290,84,79,200

(Pause)

The motion was adopted and the Demands were granted.

STATUTORY RESOLUTION

re : Disapproval of the A. P. Abolition of Posts of Part-time Village Officers, Ordinance, 1984 (Ordinance No. 1 of 1984)

The Leader Of The Opposition (Sri A Madan Mohan) :

Sir I beg to move :

"This House disapproves the Andhra Pradesh Abolition of Posts of Part-time Village Officers Ordinance. 1984 (Andhra Pradesh Ordinance No 1 of 1984) promulgated by the Governor on 6th January, 1984."

Mr. Speaker : Resolution moved.

GOVERNMENT BILL -

A; P. Abolition of Posts of Part-time Village Officers Bill 1984 (L. A. Bill No 3 of 1984)

The Minister For Revenue (Sri P. Mahendranath) :

Sir, I beg to move :

"That the Andhra Pradesh Abolition of Posts of Part-time Village Officers Bill, 1984 be taken into consideration."

Mr Speaker : Motion moved.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి : ఈ విలేజ్ ఆఫీసర్స్ ఎబాలిషన్ బిల్లు, యిదివరకు ఆర్డినెన్స్ వచ్చింది. కాని యిప్పుడు బిల్లు రూపకంగా తీసుకొని వస్తున్నారు. ఇప్పుడు రీఫారమ్స్ సంగతి యెట్లా ఉన్నా అది యే సందర్భంలో యే పరిస్థితులలో యే రకంగా దానిని ప్రవేశపెడుతున్నారనేది ముఖ్యం. సంతోషం. ఫైనాన్స్ మినిస్టరుగారు యిప్పుడే చెప్పినారు. హైకోర్టు వారు విలేజ్ అసిస్టెంట్స్‌ను యేర్పాటు చేయడానికి అభ్యంతరం ఉండదని, అటువంటివి చేయవచ్చునని వర్మిషను యిచ్చినారని, అది కూడా పెండరీగా అన్నారు. అసలు విలేజ్ ఆఫీసర్స్‌ను తీసివేయడానికి యెందుకు ఆలోచన కల్గించి? ఒకవైపున మీరు ప్రభుత్వాన్ని ప్రజల దగ్గరకు తీసికొని పోవాలని అని రెండవ వైపు మీరు చేసే కార్యక్రమం ప్రజలకు యిబ్బంది కల్గించే ఉన్నట్లు కనిపిస్తున్నది. విలేజ్ ఆఫీసర్స్‌ను తీసివేసి యేదో ఘనంగా జరుగుతుందని తెలిసినవారు తెలియనివారు అనుకుంటున్నారు. నా ఉద్దేశ్యంలో యిది రెవిన్యూ డిపార్టుమెంటుకు సంబంధించింది. ప్లానింగ్‌కు సంబంధించింది కాదు. ఈ రోజులలో యీ డెవలపింగ్ సోషల్ వెల్‌ఫేర్ స్టేట్స్‌లో రెవెన్యూ పద్ధతికి ప్రామినెన్స్ లేదు. ఈ రెవిన్యూ కలక్షన్స్‌కు. రెవెన్యూ అడ్మినిస్ట్రేషన్స్‌కు ఆ రకమైన పనిలేదు.

(కుమారి కె. ప్రసూన యిన్ ది చైర్)

మీరు చెప్పే పద్ధతి ప్రకారం యిదివరకు తహశీల్ కచేరి ఉంటే ప్రతి ఫిర్కాకు డిప్యూటి తహశిల్దార్ లేక యింకొకటి అనండి తీసుకుపోయి మీరు ఫిర్కా లెవెల్‌లో, మండలి లెవెల్‌లో పెట్టబోతున్నారు. నేను యిదివరకు చెప్పినట్లుగా యిది అనవసరం. ఈ నాడు రెవిన్యూవారివని కలక్టరు ఉన్నా వేరే కార్యక్రమం 90 పర్సంటు ఉంటే రెవెన్యూకు సంబంధించిన పని 5 పర్సంటు కూడా లేదు. మీరు విలేజ్ ఆఫీసర్స్‌ను తీసివేసి ఆ ప్లేస్‌లో విలేజ్ అసిస్టెంట్స్‌ను పెట్టవలసిన అవసరంలేదు. విలేజ్ లెవెల్‌లో ఒకడే ఉండాలి. ఇప్పుడు విలేజ్ సర్వెంటు అనేవాడు ఒకడే ఉన్నాడు. ఇదివరకు సేర్‌సింది అనండి నీరడీ అనండి, యెవరో ఒకరు ఉన్నారు. ఫిర్కా లెవెల్‌లో యిదివరకు గిర్దావారు అనే వారు ఉంటే యిప్పుడు రెవెన్యూ యిన్స్‌పెక్టరు అని అంటారు. ఇప్పుడు యీ విలేజ్ ఆఫీసర్సు పటేలు, పట్వారీలను తీసివేసిన తర్వాత ఒక ఫిర్కా లెవెల్‌లో యీ రెవెన్యూ యిన్స్‌పెక్టరు చేయవలసిన కార్యక్రమం యేమి ఉంది. ఈ ఒక రెవెన్యూ యిన్స్ పెక్టరు విలేజ్ అసిస్టెంటు లేకుండానే విలేజ్ సర్వెంటు సహకారంతో ఆకార్యక్రమం అంతా చేయకల్గుతాడు. మీరు అనవసరంగా విలేజ్ అసిస్టెంటును తీసుకువచ్చి. ఆ పోస్టులకు కనీసవ్వరానికి రూ. 5 కోట్లు అవుతుంది అంటున్నారు. అది రూ. 5 కోట్లు అంతకు దో, రూ. 10 కోట్లు అవుతుందో, ఒక ఉద్యోగం యిచ్చిన తర్వాత ఆయన గజిటెడ్ ఆఫీసు అనుకుంటాడు తప్ప సేవ చేయాలనే భావం ఉండదు. అందువల్ల ఈ విలేజ్ అసిస్టెంటు పోస్టును అబాలిష్ చేయండి. ఇది అనుకరణం. ఇదివరకు రెవెన్యూ యిన్స్‌పెక్టరును ఆ ఫిర్కా లెవెల్‌లో ఉన్న గ్రామాలలో ఉండే సర్వెంట్స్ సహకారంతో ఆ కార్యక్రమం చేయమనండి.

శ్రీ సిద్దారెడ్డి (రం.

రెవిన్యూమంత్రిగారు నెస్ పనులు అన్నారు. మొత్తము నెస్ లెక్కవేస్తే రు. 47 కోట్లో ఎంతో అవుతుంది. మన బడ్జెటు రు. 2 వేల కోట్లు వుంది. భూమి శిస్తు లోకల్ నెస్ కలిపితే రు. 47 కోట్లు అవుతుంది. అందులో మా కాంగ్రెసు ప్రభుత్వము 5 కోట్లు మాఫీ చేసింది, పేదవాళ్ళకోసము. 5 ఎకరాలు మాగాణి, 10 ఎకరాలు మెట్ట పున్నవాళ్ళకు శిస్తు మాఫీ చేసింది. మీరిపుడు పెద్ద వాళ్ళకుకూడా శిస్తు లేకుండాచేశారు. దీనివల్ల రు. 10–15 కోట్లు ఇపుడు అయి పోయింది. రు. 47 కోట్లలో 15 కోట్లు పోతే ఇక మీరు వసూలుచేసేది 32కోట్లు మాత్రమే వుంది. రు. 32 కోట్లకు 15 కోట్లు ఖర్చు పెట్టడం ఏమిటి? ఏ డిపార్టు మెంటులో కూడా ఇంత పర్సంటేజి దీనికొరకు ఖర్చు చేయము. లోకల్ నెస్,

ఎడ్యుకేషన్‌నెస్, ల్యాండ్‌నెస్ అనేవి వున్నాయి. తెలంగాణాలో రూపాయ కి25పైసలు ఆంధ్రలో దాదాపు ఆరు అణాలు లోకల్ నెస్ వుంది. ఇవన్నీ కూడా వెర్క్ చేసినా కూడా 6–7 కోట్లు కాదు. ఇవన్నీ లీసివేస్తే 76 లక్షలు ల్యాండ్ హోల్డర్స్ నుండి మీకు యిక 25 లక్షల మందిరోనే పనివుంటుంది. శ 25 లక్షల మంది పెద్ద పెద్ద భూస్వాముల క్రిందకు వెర్క్ అన్నమాట. వాళ్ళను వెసిన్యూనెస్ కోసం మీరు వెళ్ళి, వాళ్ళను అడుగవలసిన పనిలేదు. బ్యాంకులలో కట్టమంటే కడతారు. నోటీసు ఇస్తే వారి గౌరవం కోసమయినా బ్యాంకులలో కడతారు. ఎప్పుడు రెవెన్యూ డిపార్టుమెంటు వాళ్ళు నెస్‌పెసిఫై చేయవలసిన అవసరమువుండదు. కాకపోతే గ్రామాలలో రగాదాలు వచ్చే పరిస్థితి వుంది. సర్వేసు విషయాలలో అక్కడ ఆర్. ఐ. సి. దాధ్యానిగా పెట్టండి. అతని దగ్గర 10 గ్రామాలను సంబంధించిన రికార్డులను పెట్టండి. అతను ఫిర్కా లెవెల్‌లో వుంటాడు. గ్రామాలలో గేట్లదగ్గర తగాదాలు వస్తూవుంటాయి. సంవత్సరానికి 3–4 రంగే ఎక్కువ వుండవు. అది పెద్ద ఇబ్బంది ఏమికాదు. ఏ గ్రామంలోనైనా ఆ గ్రామపరిస్థితిని ఆ గ్రామంలో ఏ కట్టుబడినో, తలారినో పరెవరిద్వారానైనా రచ్చుకోపడం కష్టము కాదు. అపుడు విలేజ్ అసిస్టెంటు పోస్టు అనవసరము. గ్రామ సెర్వెంట్‌పెల్ల వనులన్నీ జరుగుతాయి. ఆర్. ఐ. పోస్టులను అలాగే వుంచండి? అవన్ని ఫిర్కా లెవెల్‌లో వుంచండి. డిప్యూటీ కలెక్టరుపోస్టు అనవసరము. ఇదివరకే ఎస్సెర్‌కి తహశిల్‌దార్ సూపర్‌విజన్‌లో వుండేది. దాన్ని ఇపుడు లీసివేసి, 10 ఫిర్కాలలో, 8 ఫిర్కాలకో తహశిల్‌దారుకు యిచ్చి, డిప్యూటి కలెక్టరు ఏదయితే ఇదివరకు పని చేస్తున్నాడో, ఆ పనిని తహశిల్‌దారుకు ఇవ్వండి. అపుడు జిల్లా లెవెల్‌లో ఎక్సెర్టు వుంటారు. ఫిర్కా లెవెల్‌లో ,ఇదివరకున్న ఆర్. ఐ. అన్ని బాధ్యతలలో వుంటారు. పెద్దవాళ్ళ దగ్గరనుండి నెస్సురూపంలో రు. 20 కోట్లు వసూలుచేసే ఏర్పాటు చేయండి.

గ్రామాలలో చూస్తే ఎవరికయినా శ నాడు పెయ్యి రూపాయలకు తక్కువ ఉద్యోగము లేనేలేదు. బడి పంతులు పని చేసినా 1000 రు. లు అపుతుంది. విలేజ్ ఆఫీసర్సును తీసివేసినందున రైతులు బాధపడతారు. వారికి సౌకర్యాలు ఏమీ లేవు. అందువల్ల విలేజ్ ఆఫీసర్ల పోస్టులను ఒకసారి పునరాలోచన చేయండి. లేదా దీనిని సెలెక్ట్ కమిటికి పంపే ఆలోచన అయినా చేయండి. వీలైనంతవరకు పేదవాళ్ళకు నెస్ లేకుండాచేస్తే, పెద్ద పెద్ద వాళ్ళు ఖచ్చితంగా బ్యాంకులకు వెళ్ళి డబ్బు కడతారు. ఫిర్కా లెవెల్‌లో ఎలాగూ బ్యాంకులు పెడుతున్నారు కాబట్టి, ఇబ్బంది ఏమీ వుండదు. విలేజ్ ఆఫీసర్లను తీసివేశాము. కొత్త వాళ్ళను వేసుకుంటామంటే అది పొలిటికల్ మోటివ్ వుంటే చెప్పలేను గాని,

గ్రామ లెవెల్‌లో తప్పకుండా ఒకరుండాలి. పెద్దలనుండి రు. 20 కోట్లు ఆదాయం వచ్చే ఏర్పాటుచేసి, భూస్వాములను బ్యాంకులకు సంబంధముచేసి పాస్ బుక్స్ వాటిల్లో ఎంట్రీలు వేస్తే వాళ్ళు మాటి మాటికి రికార్డులు చూపవలసిన అవసర ముండదు. ఎస్. సి, ఎస్. టి. ల సర్టిఫికేట్లపై సంతకము పెట్టమనండి. ఒకవేళ వాస్తవము తెలుసుకోవాలంటే, ఆ గ్రామంలో ఏ పటేలునో, పట్వారీనో మరెవరి నైనా అడిగి తెలుసుకోవచ్చు. అందులో పెద్ద యిబ్బంది వుండదు. ఇపుడు విలేజ్ ఆఫీసర్లను రీసివేశాము. కాబట్టి ఎవరినో ఒకరిని అక్కడ పెట్టాలనే ఉద్దేశ్యముతో ఆలోచించకుండా, చేసిందేదో చేశాము, ఇంకా కొంత ఉపయోగకరంగా పుండేటట్లుచేసి, బాగుచేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి (పెనుగొండ) :— అధ్యక్షి, గ్రామోద్యోగుల వ్యవస్థను రద్దు చేయాలనే ఉద్దేశ్యముతో తీసుకొని వచ్చిన ఈ బిల్లుని నేను త్రిరణాపిడిగా బలపరుస్తున్నాను. అధ్యక్షి, తమరికి తెలియనిది కాదు. రాజులు పోయినా, రాచరికాలు పోయినా, సామంతరాజులు సర్వ సామ్రాజ్యాన్ని పరిపాలించి పోయారు. పార ప్రభుత్వము కూడా అనేక రకాలుగా సరికొత్త విప్లవాత్మకమైన చర్యలు తీసుకొని రావడానికి దృఢ సంకల్పముతో దృక్పథముతోనే అనేక కార్య క్రమాలు చేపట్టి, వేపలము రాజకీయ కారణాలవల్ల, దాని పరిణామాలవల్ల పదవులు పోగొట్టుకోవలసిన పరిస్థితి తలెత్తించుకుందనే దృక్పథంలో మాత్రమే ఈ వ్యవస్థ ఇంతవరకు కొనసాగడం జరిగింది. కులతత్వాలతోను, కుతంత్రాలతోనూ, గ్రామ వ్యవస్థద్వారా గ్రామోద్యోగులు అనేక రకాలైన అభిప్రాయభేదాలతో శ్రమ దోపిడి చేయడం, వీళ్ళపై చేసిన పర్యవసానాలు, దాని పరిణామాలవల్ల, ప్రజలు అనేక రకాలైన ధనోత్పాతానికి గురైన విషయం యావత్తు భారతదేశానికి తెలుసు. ఏదయినా చర్య కావాలన్నపుడు, అప్పులు కావాలన్నపుడు, సలహాలు కావాలన్నపుడు ప్రతి విషయంలో కూడా గ్రామోద్యోగుల వ్యవస్థను కాదని ఏదీ సాధించడానికి వీలులేని పరిస్థితి, ప్రజాస్వామ్య విధానాలను అర్థము చేసుకొని, సామాన్యమనిషి తన జీవన ప్రవంతిని, జీవన చైతన్యాన్ని, సమాజంలో నలుగురు హర్షించేవిధంగా మెచ్చేరకంగా బ్రతకాలనే పరిస్థితి లేకుండెడిది. వారిని ఎపుడు తటస్థించినా గ్రామోద్యోగుల దగ్గరకు పోకుండా వారి సహకారం లేకుండా జరగడం అసాధ్యమైన విషయంగా పుండేది.

అనేక రకాలైన సందర్భాలలో ఏదయినా పుట్టినపేరు రిజిష్టరు చేసుకోవాలన్నా లంచం, చనిపోయిన పరిస్థితులు అలాంటివి జరిగినా లంచం అనేవారు. సహకార బ్యాంకుల నుండి గాని, భూమి తనఖా బ్యాంకులనుండిగాని, మధ్యకాలిక ఋణాలు,

గాని, దీర్ఘకాలిక ఋణాలుగాని, ఏ కార్యక్రమం కావాలన్నా అప్పుడున్న పరిస్థితి, నివురుకప్పిన అనేక రకాలైన నిప్పుఖణికలవంటి పాలకవర్గాలు, వాటికి అడ్డం వేసినట్లుగా, ఎల్లప్పుడు విభజిస్తూ, పరిపాలన హస్తగతం చేసుకోవడానికి దృష్పదంతో బూర్జువాల మనస్తత్వంతో ఈ గ్రామోద్యోగులు నిరంకుశంగా ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్న సందర్భంలో ప్రజలకు ప్రజాస్వామ్య వ్యవస్థలో అవినీతికి దూరంగా ప్రజాస్వామ్య పద్ధతులన్నీ కూడా ప్రతిఒక్కరికీ అందుబాటులో వుండాలనే దృక్పథంతో, ఈ కార్యక్రమం చేసినటువంటి మహేంద్రనాథ్‌గారి యొక్క మహోన్నత మైన మనస్తత్వం ఇక్కడ మనకు వ్యక్తమవుతున్నది. పౌర్ణమి చంద్రునికి పట్టిన గ్రహంలా అనునిత్యం వేధిస్తున్న ఈ వ్యవస్థ పోవడం అనేది నిజంగా పౌర్ణమి చంద్రునికి గ్రహణం పీడిపోయినట్లుగానే వుంది. గ్రామోద్యోగ వ్యవస్థ రద్దు కావడం అనేది తెలుగుదేశం ప్రభుత్వము యొక్క ప్రతిభను, కీర్తిని పంచితనాన్ని చాటుతున్నది. సామాన్య మానవుని యొక్క మనస్సులను గుర్తించి, ఆహ్లాదాన్ని సాధించేదిగాను, ప్రగతిని పెంపొందించేదిగాను, అన్ని విషయాలలో ముందుకు తీసుకుపోయేదిగాను ఈ బిల్లు స్పష్టంగా కనపడుతున్నది.

అనేక రకాలైన యిబ్బందులకు అకృత్యాలకు గురైన ప్రజలు, వారి కరాళ కబంధ హస్తాలనుండి విముక్తి చెందడమేకాకుండా, వారికి కావలసిన ప్రతి కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా, నిరభ్యంతరంగా. నిరాటంకంగా సాధించుకోడానికి దోడ్డా ఈ బిల్లు ఎంతో ఉపయోగపడుతుందని సభా మూలంగా చెప్పడానికి సంతోషిస్తున్నాను. కొన్ని గ్రామాలలో ప్రజలు ఈ గ్రామ వ్యవస్థ ఎప్పుడు మానిపోతుందాయని ఎదురు చూచేవారు. ప్రజలకు స్వాతంత్ర్యము ఎపుడో సిద్ధించినప్పటికీ, ప్రజలలో వున్న సామాన్య రైతునకు మాత్రం స్వాతంత్ర్యము ఈరోజే సిద్ధించిందన్న విషయం చెప్పకతప్పదు.

ఇదివరలో కొన్ని సందర్భాలలో గ్రామోద్యోగుల కరాళ కబంధ హస్తాలలో నలిగి, నశించి, నిర్జీవ ప్రతిమల్లాగా జీవశ్చవాలుగా వున్న అనేకమంది ప్రజలు కొన్ని కరపత్రాలుకూడా వేసిన విషయం కూడా తమరి దృష్టికి తెస్తున్నాను.

శతాబ్దాలుగా మనపై దొరతనముచేసి తెల్లదొర జారుకొనెన్, కరడుగట్టిన కరణాలు, రెడ్లు రద్దుకారే సుగుణా అన్నారు. అదే విధంగా కరణము రెడ్డియు కలసిన మరణాంతకమవును జనులు మనలేరు సుమీ, కరణము రెడ్డియు పెనగిన యిరువైపుల విరుగును జనుల ఎముకలు సుగుణా కరణమునకేమీయక తిరనమున 5 ఎకరములు తెరగరాదే తిరుపతి గిరిపతి అయినను వరమీడు లంచమీయని వారికి సుగుణా'' అని అన్నారు. అనేక సందర్భాలలో అవినీతికి అక్రమాలకు కుయు

క్తులకు, సూక్తులకు, సర్వస్వానికి నిలయమై ప్రతిరూపమై ప్రజలను పీడిస్తూ ఏ రకమైన అభివృద్ధిని సాధించడానికి వీలుకాని దౌర్జన్య స్థితిలో యీ గ్రామోద్యోగుల రద్దు అమోఘమైనది, అమ్యులమైనది. ఈ తెలుగుదేశం పార్టీ కీర్తి ప్రతిష్టలు సృజనాత్మకమైన స్థాయిలో పెంచే విధంగా యీ పని జరిగిందని మనవిచేస్తున్నాను. ఈ గ్రామోద్యోగుల రద్దు బిల్లు ద్వారా విప్లవాత్మకమైన ప్రజోపయోగకరమైన మార్పులు వస్తాయని ధృఢనిశ్చయంతో భావిస్తూ యీ బిల్లును బలపరుస్తున్నాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి : ఈ బిల్లును నేను బలపరుస్తున్నాను. ఎందుకంటే దీనిలో ప్రధానంగా తరతరాలుగా ప్రజలను పీడిస్తున్నటువంటి వ్యవస్థ అవతరించింది. కానీ దీని స్థానంలో ఏమి చేయాలి అనేది ప్రభుత్వానికే స్పష్టత లేదు. దీనికి సిద్ధారెడ్డిగారు ఒక పరిష్కారం సూచించారు. దాని ప్రకారం 10 ఎకరాలు లోపల వారికి నీటి తీరువ, భూమి శిస్తు లేయాలన్నారు. అది మంచి సూచన. అ సూచనను ఎప్పటినుంచో మేము అడుగుతున్నాము. 10 ఎకరాలు పైన ఉన్న వారికి యీ మినహాయింపు అవసరంలేదు కాని వి. ఓ. స్థానంలో ఏమి చేయాలి అనేది ప్రశ్న వస్తున్నది. రైతులకు పాస్‌బుక్‌లు ఇవ్వండని ఈ శాశనసభలో 15 సంవత్సరాలనుంచి మొత్తుకోగా ఆ పాస్ బుక్కులు రైతులకు యిచ్చారు. కాని ఆ పాస్‌బుక్ ఎట్లా ఉన్నదంటే అది సర్వే పేపరులాగా ఉంది. ఆ బుక్కు చట్ట సమ్మతంగాచేసి? రికార్డు ఆఫ్ రైట్స్ వ్రాయించారు కాని దానికి విలువలేదు. కాబట్టి కరణం మునసబులు రైతులకు అవసరం అపుతున్నారు. అధికారయుతంగా పాస్ బుక్కు పెద్ద సైజులో ఏర్పాటుచేసి సరైన బైండింగుచేసి రైతులకు భూమి ఎంత ఉంది, దాని విలువ ఎంత, దానిమీద రైతుకు అప్పు తీసుకునే అర్హత ఉందా అనేది బుక్కులో వ్రాసి, ఆ బుక్కులో ఉన్న భూమిని ఎవరైనా కొంటే పాస్ బుక్కులో దానిని డిడక్ట్‌చేసి, కొనేదానిని యాడ్ అయ్యేలా చూసే విధంగా చట్ట బద్ధంగా రిజిష్టారు చేస్తే దాదాపు యీ కరణాలు మునసబులు అవసరం ఉండదు. రైతులకు ఒక విధమైన రెమిడీ దొరుకుతుంది. ఈ పాస్‌బుక్ ఆధారంగానే అప్పులు కూడా యివ్వాలి. ఈ బుక్ ప్రకారంగా పట్టా సర్టిఫికేటు తీసుకున్నట్లుగా రైతులకు ఉపయోగపడాలి. లేకపోతే యీ రైతులకు పటేలు, పట్వారీలు ఉన్నా మరొక మధ్యవర్తి ఎవరు ఉన్నా డబ్బు యిచ్చుకొని పనులు చేయించుకునే అవసరం ఉంటుంది. పాస్ బుక్ ద్వారా రైతుల డబ్బు లంచంగా యిచ్చే పరిస్థితి నుంచి తప్పించవచ్చును. తరువాత గ్రామోద్యోగుల బదులు వేరొకరిని పెడుతూ 5 వేలమంది పెట్టారు. మొత్తం రాష్ట్రంలో శివారు పల్లెలు కాకుండా రెవిన్యూ విలేజీలు 27,000 ఉన్నాయి. ఈ 27,000 గ్రామాలకు 5,000 మందిని పెడితే 5 గ్రామాలకు ఒకరు అవుతారు. అటువంటప్పుడు ఆ విలేజీ ఆఫీసరు ఎక్కడ

వున్నాడో తెలియదు. కాబట్టి ఏ గ్రామంలో ఉండేవారిని ఆ గ్రామంలోనే వేస్తే మంచిది పేదవారుగా ఉండి 35 సంవత్సరాలుగా ఉన్నవారిని యీ పనులకు వేస్తామన్నారు. 35 సంవత్సరాలే ఉండనక్కరలేదు. పంచాయితీ క్లర్కులకు యీ విలేజ్ ఆఫీసరు అధికారాలు యివ్వండి. వి. డి. ఓ. కు హుదా అధికారం యిచ్చే ఏర్పాటు చేస్తే ప్రజలకు యిబ్బంది కలుగదు.

గ్రామ స్థాయిలో ఏదో ఒక యూనిట్ ఉండాలి. అదిగ్రామ పంచాయతీగా ఉంటే బాగుంటుంది. యీ గ్రామ మునసబు, కరణం పనులు గ్రామ పంచాయితీకి ఆ పనులు అప్పగిస్తే మంచిదని సూచిస్తున్నాము. తుపాకుల గ్రామోద్యోగులను తీసివేసినవారికి 15 రోజులు జీతం నష్టపరిహారంగా చెల్లిస్తామన్నారు. ఇది చాలా అన్యాయం. బీదవారికి 15 రోజులు నష్టపరిహారం సరిపోదు. అది కనీసం ఒక నెల జీతం అయినా నష్టపరిహారంగా యివ్వాలని సూచిస్తున్నాము. లేకపోతే బీదవారు ఎంతోమంది గ్రామోద్యోగులు నష్టపోతారు. గ్రామోద్యోగులను ఆల్టర్‌నేటివ్ ఏర్పాటు గ్రామ స్థాయిలో పంచాయితీలకు యిస్తే చాలా లాభాయి ఉన్నవి. తెలంగాణా ప్రాంతంలో సేట్ సిందీలు అని వాడుతున్నారు, వీరిని పంచాయతీలకు స్వాధీనం చేయించి పంచాయతీ బోర్డులను గ్రామ పరిపాలనలో విలేజ్ యూనిట్‌గా చేస్తే పంచాయితీలకు ప్రయోజనకరంగా ఉంటుంది. రైతులకు యిబ్బంది కలిగించే విధంగా యిపుడు విలేజ్ ఆఫీసర్సు దస్త్రములు తహశీల్‌దారు ఆఫీసులో పెట్టి సీలువేసారు. అందువల్ల రైతులకు కావలసిన సర్టిఫికేట్లకు యిబ్బంది అవుతోంది. గ్రామాలలో వి. డి. ఓస్. దగ్గరకు పోయినా తహశీల్ ఆఫీసరుదగ్గరకు పోయినా రికార్డులు లేవంటున్నారు. దానివల్ల ఐ. ఎం. ఎస్ లోన్సురు యిలర లోన్సుకు దిక్కులేకుండా రైతులు బాధపడుతున్నారు.

దీని వల్ల రైతులలో తిరిగి వ్యతిరేకత రాకుండా చూడాలి. కాస్ట్ సర్టిఫికేట్ గానీ, ఇన్‌కం సర్టిఫికేటు కానీ ఏమైనా సరే అవసరమైనపుడు ఇచ్చే సమస్య ఒకటి ఉంది. ఏ ఆధారంగా ఇవి ఇవ్వాలనే సమస్య వస్తుంది. జనన మరణాల లెక్కలు ఇది వరకు పంచాయతీ చూసేది. ఈ విషయాలన్నీ సక్రమంగా అమలు చెయడానికి పూనుకోవాలని కోరుతున్నాను.

(Mr. Speaker in the Chair)

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— అధ్యక్షా, ప్రభుత్వం తీసుకుపచ్చిన ఈ బిల్లును స్థూలంగా మా పార్టీ బలపరుస్తున్నది. ఈ విప్లవాత్మకమైన మార్పు ప్రజలఉపయోగాన్ని దృష్టిలోపెట్టుకొని చేయడంజరిగింది. కానీ దురదృష్టం ఏమంటే ప్రభుత్వం దీనియొక్క పూర్వాపరాలు చూపించకుండా, ఆల్టర్‌నేటివ్ సిస్టంపెట్టకుండా

లొందరపాటుగా వ్యవహరించింది. Tough it was tasty, it was hasty. ఈ ప్రభుత్వం మంచివనులు చేస్తున్నా, మంచి మార్గంలో చేయాలి. ఐ. నరసింహా రావుగారనే అధికారి తమిళనాడు, కర్ణాటక మొదలైన రాష్ట్రాలలోని పరిస్థితిని పరిశీలించారని చెపుతున్నారు. గ్రామాధికారుల వ్యవస్థలో అనేక అవస్థలున్నాయి. గ్రామాధికారులకు, గ్రామాలలోపుండే వారికి మధ్య విబేధాలు వస్తున్నాయి. గ్రామస్తులను వేధిస్తున్నారు. వారి సమస్యలను పరిష్కరించకుండా ప్రజాకంటకులుగా తయారైన భావం ఏర్పడినందున, ప్రభుత్వం ఈ రోజు తెచ్చిన మార్పును ప్రజలు సమర్థిస్తున్నారు కాని సక్రమమైన అరేంజిమెంటు లేకుండా చేయడం మంచిది కాదు. విలేజ్ ఆఫీసర్లు చేసే పనేమిటి? ఆ మాత్రం విలేజ్ అసిస్టెంట్స్ చేయలేరా అని సంజాయిషి ఇవ్వడం కాదు. దీనిని గురించి కూలంకుషంగా ఆలోచించాలి. పాస్ బుక్స్ పంపిణీ చేస్తామని ఆ వర్గీభుత్వం చెప్పింది. ఈ ప్రభుత్వం కూడా చెబుతోంది, కానీ ఇంకా అనేక చోట్ల పాస్ బుక్స్ ఇవ్వలేదు. ఇచ్చినవి కూడా కాంప్రెహెన్సివ్‌గా లేవు. వాటిలో కావలసిన వివరాలు లేవు. ఈ విషయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. గ్రామాధికారులు లంచగొండులుగా తయారయి ప్రజలను పీడిస్తున్నారు కనుక కరణాలను తీసేసినంత మాత్రాన సరిపోదు. ప్రభుత్వం తప్పు చేస్తు వారు చూచి సంతోషడతారు. ఈ మార్పులవల్ల ఇప్పుడు సంతోషపడుతున్న ప్రజలే రేపు రియార్టయి, పాత వ్యవస్థను రద్దుచేసి, ఇటువంటి అవస్థను తెచ్చిపెట్టారని అనుకునే ప్రమాదం వుంది. అది లేకుండా చేయాలి. ఆర్థిక మంత్రిగారు సుప్రీంకోర్టు ఇంటిరం ఆర్డర్ ఇచ్చినట్లుగా చెప్పారు. వివరాలుంటే రెవెన్యూ మంత్రిగారు సభలో చెప్పవలసిన అవసరం వుందా. తాత్కాలికంగా చేసే నియామకాలను చేయరాదని అంతకుముందు సుప్రీంకోర్టు చెప్పింది. మరిఇప్పుడు సుప్రీంకోర్టు ఆ ఉత్తర్వును వెనక్కి తీసుకుందా? అదే వాస్తవం అయితే ప్రత్యామ్నాయ ఏర్పాటుచేసే అధికారం ప్రజలకు వచ్చింది. 37 వేల మందికి పైగా గ్రామాధికారులను తొలగించి, ఇవాళ 5 వేల గ్రామ అసిస్టెంట్లను చేయడంవల్ల సమస్య పరిష్కారంకాదు. వారికి ఏ భూమి ఎక్కడవుందో తెలియదు రికార్డులు. వారికి స్వాధీనంకాలేదు. వాటిని అర్థం చేసుకోవడానికే సమయంపడుతుంది. అసలు గ్రామాలలో ఉండే కరణాలనే పట్టుకోవడం కష్టం. ఎక్కడో ఉండే విలేజ్ అసిస్టెంట్లను ఎట్లా పట్టుకుంటారు? ఒక్క విలేజి అసిస్టెంటు కూడా తాలూకా కేంద్రంలో ఉండడం లేదు. హెడ్‌క్వార్టర్స్‌లో ఉంటారు. ఇక్కడ అడిగితే అక్కడున్నారు, అక్కడ అడిగితే ఇక్కడున్నారనే జవాబులు వస్తాయి. [illegible] కూడా ఇబ్బందులున్నాయి. మొత్తం గ్రామాధికార వ్యవస్థలోనే లోటుంది కనుక వ్యక్తులందర్నీ కండెం చేయడం, తీసేయడం మంచిదికాదు, ఇంత కాలంగా

గ్రామంలో గల వారికి ఏ ఇతర అవరోధం చూపకుండా, లోటుపాటులు ఎదురించకుండా చేయగలిగితే. అవినీతిపరులయితే, వారిని శిక్షించవలసిందే, కానీ హోర్ సేర్‌గా అందరిని లొంగించడం మాత్రం మంచిదికాదు. లోపభూయిష్టంగా ఉన్న వ్యవస్థను రద్దుచేశారు. మంచిదే. ఈ మాట్ను తెచ్చేటప్పుడు కనీసం ఎటువంటి జీవనవృత్తి లేకుండా ఉన్నవారికి, అవినీతి ఆరోపణలు లేనివారికి ప్రభుత్వం తగు అవకాశాన్ని కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయం మరచి పోకూడదు. గ్రామాధికారులు లేకపోతే అవినీతి దూరం అవుతుందని అనుకోవడం పొరపాటు. తాలూకా ఆఫీసులో, రిజిస్ట్రార్ ఆఫీసులో, మునిసిపాలిటీలలో ఎల్. డి. సి. లు యు. డి. సి. లున్నారు. అక్కడ కరప్షన్ లేదని అనుకుంటే ఆత్మ హత్యాసదృశ్యం. అక్కడా ఉంది. రేపు ఇక్కడా ఉంటుంది. ఇది వరకు కరణం ఒక వర్గాన్ని దూరం జేసి ఒక వర్గాన్ని స్పేర్ జేసేవాడు. ఇప్పుడు రెండు వర్గాలకు సోషలిజం వచ్చే దుస్థితి వస్తుంది. ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్యవహరిస్తేనే కానీ, ఏ డిపార్టుమెంటులో కూడా అవినీతి దూరం కావడం కష్టం. ఈ విషయాన్ని, మరొక మార్గం చూపకుండా చేయడం మంచిదికాదు. మనకు క్లారిటీ లేదు. తమిళనాడు అనుభవం మనకు అర్థం కాలేదు. ప్రతి గ్రామానికి అసిస్టెంటును చేయాలని రాఘవరెడ్డిగారు సూచించారు. వారికి ఎల్. డి. సి. స్థాయిలో జీతం అంటే నెలకు రు. 600 ఇవ్వాలి. 36 వేల గ్రామాలకు, 36 వేల ఎల్. డి. సి. లను వేస్తే, కేవలం ఉండే కొద్ది బాధ్యతకే ఇంత జీతం ఇస్తే, ప్రభుత్వం ఖజానాకు ఎంత భారం పడుతుందో ఆలోచించాలి. కనుక విలేజి డెవలప్‌మెంట్ ఆఫీసర్లున్నారు. వారిని ఉపయోగించుకుందామా? లేక గ్రామాధికారులకు కూడా ఇతర అభివృద్ధి కార్యక్రమాలు కోఆర్డినేట్ చేసి, అదనపు బాధ్యతలు ఇచ్చి వారి సర్వీస్‌ను కూడా ఉపయోగించుకుందామా? ఈ విషయాలన్నీ ఆలోచించాలి. నరసింహారావు గారు వెళ్ళారని చెప్పారు. మనకు మద్రాసు అనుభవం తెలియదు. కర్ణాటక పాట్రన్ తెలీదు. అనేక కమిటీల రిపోర్టులున్నాయి. ప్రభుత్వం చేసే పీస్ ఆఫ్ లెజిస్లేషన్ ఫార్ రీచింగ్ కాన్సిక్వెన్స్‌గా ఉన్నప్పుడు, ఫలానా తెలుగు దేశం ప్రభుత్వ కాలంలో, ఫలానా మహేంద్రనాథ్ గారు రెవెన్యూ మంత్రిగా ఉన్నప్పుడు ఈ విధమైన మంచి పని జరిగింది అనిపించుకునే ప్రయత్నం చేయాలి. కాని ఉన్న వ్యవస్థను తీసేయడం కష్టం. దానికి కూడా మేము తప్పు పట్టడం లేదు. మొత్తం వ్యవహారాన్ని లెజిస్లేచర్ సెలెక్ట్ కమిటీకి రెఫర్ జేసి, కమిటీ సభ్యుల అభిప్రాయాలను తెలిసికోవాలి. ఇతర రాష్ట్రాల అనుభవం సూచనలు పొందు పరిచి, డెవలప్ మెంటల్ ఆక్టివిటీస్ ప్లస్ రెవెన్యూ వర్క్‌ను కోఆర్డినేట్ చేసి విలేజ్ ఆఫీసర్లు గ్రామాలకు దగ్గరగా ఉండే విధంగా ఏ రకంగా వ్యవస్థీకృతంగా చేయాలి

అనేది ఆలోచించారి. సెలెక్ట్ కమిటీ తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకువెళ్ళి, అక్కడుండే పీపుల్ రిప్రజంటేటివ్స్‌ను కలుసుకుని వారి అభిప్రాయాలను, అనుభవాలను తెలుసుకుని, మంచి ప్యాపస్థగా కల్పించే దానికి అవకాశం వచ్చేట్లు చేయవచ్చును. అందువల్ల సూత్రప్రాయంగా ప్రభుత్వ విధానంతో మాకు అభిప్రాయ బేధం లేదు కాని నిజాయితీ పరులైన వారిని గుర్తించి వారికి అన్యాయం లేకుండా చూడాలి. అందుకుగాను క్వాలిటీరియా ఏమిండాలి? వయస్సా? సర్వీసా? రికార్డా? అంటే హఫ్‌హాండ్‌గా అడిగితే మేము చెప్పలేము. ఎలిజిబిలిటీ ఉన్నవారిని తీసివేయడం జరగదని మంత్రిగారు అన్నారు. అసలు ఎలిజిబిలిటీ ఉంటేనే కదా వారికి విలేజ్ ఆఫీసర్ల పదవులు ఇచ్చింది. కేవలం ఈ పదవి మీదే ఆధారపడిన వారికి, ఎటువంటి ఆరోపణలు లేనివారికి న్యాయం చేయాలి. వాళ్ళూ సమాజంలో మనుషులే. కనుక రెవెన్యూ సిస్టం మీద రిపోర్టులన్నీ పెడితే, ప్రక్క రాష్ట్రాలలో గల పరిస్థితులను, అనుభవాలను పరిగణనలోకి తీసుకుని, చక్కని ఆదర్శప్రాయమైన చట్టాన్ని చేపడానికి వీలుంటుంది. కనుక ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపాలని మీ ద్వారా రెవిన్యూ శాఖ మంత్రిగారిని కోరుతున్నాను. అలస్యం జరిగినందువల్ల మునిగిపోయేదేమీ లేదు. రికార్డులివ్వరని అంటున్నారు. కానీ ఎందుకు ఇవ్వరు? రాతు మెత్తనైతే గుర్రం ఆడు కాళ్ళ మీద నడుస్తుంది. గట్టివాడైతే సరిగ్గానే నడుస్తుంది. ప్రభుత్వానికి విల్ ఉంటే, వైల్ దేరీజ్ ఎ విల్, దేరీజ్ ఎ వే. నేను కోరేదేమంటే పాస్ బుక్స్ ఇవ్వని వారందరికీ ఇప్పించాలి. రికార్డులు కాంప్రెహెన్సివ్‌గా చేయించాలి. ప్రతి కేంద్రంలోనూ గ్రామ కార్యాలయాలను ఏర్పాటు చేసిన పర్మనెంటుగా రికార్డులు ఉండేలా చేయాలి. ప్రజాస్వామ్య విధానంలో ప్రజలకు కష్టం లేకుండా చేయాలి. ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపాలని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె. సత్యనారాయణరాజు (గజపతినగరం) : అధ్యక్షా, ఈ మన రెవిన్యూ మంత్రిగారు ప్రవేశ పెట్టిన మునసబు, కరణాలను తీసివేసే బిల్లు గురించి నేను పూర్తిగా మద్దతు ఇస్తున్నాను. నేను నా తాలూకా ప్రజలు చాలా సంతోషిస్తున్నాము. విలేజ్ ఆఫీసర్సుని తీసి వేసారంటే, ప్రతి గ్రామంలో గ్రామ దేవతల వండుగలు, కూడా అక్కడ ఉన్న ప్రజలు చేసుకుంటున్నారు. మీకు బాగా తెలుసు. మునసబులు, కరణాలు, గ్రామాల్లో తగువులు పెట్టి ఒకే వర్గంచేసి అక్కడి ప్రజలను అన్యాయం చేస్తున్నారు. అమాయక ప్రజల దగ్గర కిస్తులు వసూలుచేసి, రసీదులు ఇవ్వకుండా ప్రజలను ఎంత బాధ పెడుతున్నారో అందరికీ తెలుసు. గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన రాయితీలను చాలా వరకు అమలు జరపకుండా వాళ్ళను ఎంత బాధ పెడుతున్నారో మనకు బాగా తెలుసును. 37,000 మందిని తీసివేశాము అన్నారు.

4,000 మందిని హోల్‌టైము వర్కర్సుగా వేస్తామన్నారు. వాళ్ళను వేగంగా వేయమని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఈ మొనసబు, తరణాలను తీసి వేసినందుకు, నేను, నా ప్రజలు కూడా పూర్తిగా మద్దతునిస్తున్నాము.

శ్రీ మహ్మద్ రజాబ్ అలీ : అధ్యక్షా, జనరల్‌గా రద్దుచేసి నటువంటి ప్రకటనలనుమేము బలపరుస్తూ, ప్రభుత్వం కొంచెం చిక్కులలో పడిందేమో అని చెప్పదలచుకున్నాను. విలేజ్ అడ్మినిస్ట్రేషను అంతా ఊడా స్థంభించి పోయింది. వాస్తవంగా గవర్నమెంటు ప్రాపర్టీస్ గాని, పబ్లిక్ ప్రాపర్టీస్‌గానీ, అజా పజా లేకుండా పోయింది. దానికి సంబంధించిన సూచనలు కూడా నా దగ్గరకు వచ్చాయి. వాళ్ళు ఊడా ఇంతమందిమి విరుద్యోగులమయ్యామని చెప్పి సుప్రీంకోర్టుకు వెళ్ళారు. వివాదంలేని విషయం. అది మీకు తెలియనిది కాదు. అసలు వీటిపైన స్పష్టమయినటువంటి వైఖరి ప్రభుత్వానికి ఉన్నట్లుగా కనపడడం లేదు. ఒక పాత ఇళ్ళను శిధిలం చేసేటప్పుడు, దాని స్థానంలో కొత్త ఇళ్ళు కట్టాలనే ఒక ఐడిల్ ప్లాన్ వాళ్ళకు ఉండాలి. ఆప్లాను ఊడా వీళ్ళ దగ్గరున్నట్లు కనపడడంలేదు. అందువల్లనే నష్టాలనుకూడా చేరీజు వేసుకోలేక పోతున్నారు. రెవిన్యూ మండలులను మన దగ్గర గదాగబా చేయించారు. తీసుకు పోయారు. సెలెక్టు కమిటీ ఒప్పుకోలేదు. సింగిల్ కన్వెషను మొనటు రాలేదు. చివరకు జాయింటు సెలెక్టు కమిటీ ఎంతో ఇబ్బందిలో ఒప్పుకున్నారు. వాస్తవంగా ఇప్పటికీ దీనిని అంత వేగిరపాటుతో చేయకుండా, విషయాలను ఆలోచించి, విలేజ్ ఆఫీసర్సు పోయిన తరువాత గ్రామాలలో పరిస్థితి ఏమిటి అనేది చూడాలి. మీ ప్రాంతంలో తలారి అంటారు. మా ప్రాంతంలో సేక్‌సింధీలంటారు. జనన మరణాలు, శిస్తులు, ఎవరికి కట్టాలి? ఎవరు ఏమి చేయాలనేటటువంటి డైరక్షన్సు తహశిల్దారు, రెవిన్యూ గిర్దారుకిస్తున్నాడు. రెవిన్యూ గిర్దారు గ్రామ నౌకరుకు ఇస్తున్నాడు. గ్రామ నౌకరునుంచి తలారీకి ఇస్తున్నాడు. ఈ తలారీలు ప్రజలలో గుర్తింపు కలుగలేదు. వాళ్ళు ఫోర్త్ క్లాసుగా ప్రాధమిక నౌకరుగా చెప్పిన మాట పాస్ ఆన్ చేసేవారుగా వీరిని వుంచారు. నిజంగా మీ ప్రభుత్వం జనవరి నుంచి గ్రామాలలో రెవిన్యూ ఉంది అనుకోవడం, మీకు మీరు మోసం చేసుకోవడం జరుగుతుంది. ఆ రకంగా ఆలోచిస్తే నాకు తెలిసినంతవరకూ గ్రామాలలో జనన మరణ కబురు చెప్పేవాడు లేడు. ఇతర విషయాలను చూసేవాడు లేడు అలనా పాలనా లేదు. ఏప్రాపర్టీస్ అయినా, ఏ ప్రొడ్యూస్ అయినా, గవర్నమెంటుకు కనీసం చావు కబురు చేప్పేవాడు లేని స్థితిలో ఉన్నది. అందుకని పటిష్టమైనటు వంటి, ఆల్టర్‌నేటివ్ లేకుండా ప్రత్యామ్నాయం ఆలోచించకుండా మీరుచేసిన పని తొందరపాటు అని మేము అభిప్రాయపడుతున్నాము. మీరు చేసిన విలేజ్

యూనిట్స్ ఉన్నాయి. 27 గ్రామాలను మీరు ఏదో కుదింపు చేసి తక్కువ చేసుకుంటున్నారు. ఇది చాలా గజిబిజిగా ఉంది. ఒక గ్రామంలో నాలుగువేల ఎకరాలు భూమి సాగులోకి తెస్తున్నామంటే ఈ నాలుగువేల ఎకరాల భూమి, ఖండాలుగా, ఉప ఖండాలుగా, ఖండికలుగా, చిన్న ఖండికలుగా అయిపోయాయి. ఒక 18 ఎకరాల సర్వే నెంబరు తీసుకున్నా ఎన్నో ఖండాలుగా, ఉప ఖండాలుగా ఖండికలుగా అయిపోయి ఉన్నాయి. లెక్కలు కావాలంటే ఈ రికార్డు కీపర్ చేసిన వాళ్ళు చెప్పవలసినదే. అంతూ పంతూ లేని, ఏ విషయం దొరకని స్థితిలో గ్రామాలు ఉన్నవి. 25 గ్రామాలకు గిర్దావరు ఉన్నాడు. విలేజ్ ఆఫీసరు మీద డిపెండు అయి, ఆయన అభిప్రాయాన్ని వ్రాస్తుండేవాడు. ఈ వర్క్-లోడ్ అంతా ఆయనకు తగిలించి ఆయన ఈ పని చేయలేనంటే, మీరు ఎట్లాగూ రద్దు చేస్తున్నారు కాబట్టి దానికి తోడయ్యే మాటలు చెపితే సరైనటువంటి పినలైనటువంటి, ప్రభుత్వం ఇస్తున్నది, సెటప్‌కాదు. దీనిని మీరు ఆలోచించండి. అనేక సమస్యలు తెలిసిన వాడు, రికార్డు వ్రాసినవాడు, ఆ ప్రాంతాలతో సంబంధం ఉన్నవాడు ఈ విలేజ్ ఆఫీసరు. ఎందుకో మరి ఈ విలేజ్ ఆఫీసరంటే పెద్ద ద్వేషమే ఉంది. వాళ్ళంతా ఏమి చేసారో మనకు తెలియదు. ఆ విషయాలలోకి మేము పోము. పటేలు, పట్వారీకి వ్యతిరేకంగా పెద్ద స్ట్రగుల్, విలేజ్

ఇవి చారిత్రక అనుభవాలు మనకు ఉన్నాయి. ఆ వ్యవస్థ పోతోంది అంటే ఒక రకంగా గ్రామ స్థాయిలోని రైతాంగాన్ని ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు అంటే అటువంటి ధోరణి ఉంది. ఫ్యూడల్ అవశేషాలు మూర్తీభవించిన అక్షరాలు వాళ్ళల్లో కన పడుతున్నాయి. అందుకని వాళ్ళు పోతున్నారంటే అంతా హర్షిస్తున్నారు. కానీ దాని స్థానంలో మంచి ప్రభుత్వం రావాలి. వెంకయ్యనాయుడుగారు కూడా ఈ విషయం చెప్పారు. మంచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలి, దీనికి ఏముంది మీ దగ్గర. ఏమీ లేదు. ఏమీ లేకుండా మంచి ప్రభుత్వం అనే మరుగుతో ఒకమూట అని దానికి ప్రత్యామ్నాయం చూపించకుండా ఏదో చేసేస్తే అరిచేతిలో వైకుంఠం చూపారు. ఇప్పుడు మీరు ఉన్నారు. తరువాత ఇంకొకడు వస్తాడు. అందువల్ల దీనికి జరిగేది ఏమిటి? అందుకని మనం ప్రత్యామ్నాయ మార్గం వటిష్టవంతంగా ఆలోచించి చేయాలి. ఇవాళ ఈ ప్రభుత్వం ఉండవచ్చు రేపు ఇంకొక ప్రభుత్వం ఉండవచ్చు. కానీ పునాది అనేటటువంటిది రైతాంగానికి గట్టిగా లేకపోతే కష్టం. పెద్ద పెద్ద ప్రాపర్టీస్ ఉన్నవారి గురించి చెప్పను. టాటా బిర్లాలకు ఉన్న ఆస్థులు గురించి చెప్పను. చిర చరాస్థులుగా చారెడు భూమి కలిగి ఉన్నవారి రికార్డులను నిజంగా మెయిన్‌టెయిన్ చేయగల దక్షత కలిగినవాడు ఉండాలి. లేకపోతే వాడి భూమి స్మశానమో, కుంటో, చెరువో ఏదో చెప్పలేని దీనావస్థలో ప్రభుత్వ యం

క్రాంగం ఉంటే, అది విలేజ్ ఎడ్మినిస్ట్రేషనులో అడిగినచి ఏమిటి అనేటటువంటి విషయాలు చెప్పలేకపోతే, చెప్పడానికి కాస్త మెకానిజం కొత్త ప్రొవిస్థలో సృష్టించకపోతే జరగదు. అది ప్రభుత్వాన్ని ఆడిపోసుకుంటారు. విమర్శిస్తారు. అందుకని రూ 40 వేల కుటుంబాలను మేము తీసివేశాము అంటేకాదు. రూ 40 వేల కుటుంబాలు వెనకటి వచేలు, పట్వారీలు కాదు, అనంతరామన్ కమిటీ చెప్పినా, ఉన్నతన్ కమిటీ చెప్పినా, అనేకమంది పెద్దలు వ్యవస్థలోనే మార్పు తీసుకురావాలి అని చెప్పారు. కాని వడపోసి చివరకు వచ్చింది. మీరు కూడా అన్నారు, దీనికి తోడు ఏదో చేస్తాము అని. ఏది ఏమయినప్పటికి రామారెడ్డిగారు చెప్పినట్లుగా వారికి మీరు ఇచ్చే జీతాలు, జీవిత విషయాల్లో కనీసం అంవకం చేసేటప్పుడు నోట్లో కరక్కాయ కొట్టి వంపించకుండా, ఏపయినా రెమ్యూనరేషన్‌కు కూడా ముట్ట చెప్పాలనే ఒక ఆలోచన జాగ్రత్తగా చేయాలి. అందులో పని చేసేటటువంటి వారిలో మెరిట్ ఉన్నవారిని, విద్యావంతులైన వారిని, ఉద్యోగానికి అర్హత రరిగిన వాళ్ళను ఇందులో తీసుకోవడానికి ప్రయత్నం చేస్తే బెస్ట్ ఎడ్మినిస్ట్రేషను పెట్టిన వాళ్ళు అవుతారు.

ఈ సూక్ష్మీకరణ, ఈ క్రైటీరియా మనం తీసుకోకపోతే కష్టం, సుప్రీంకోర్టు మనకు ఏదోక్లారిఫికేషను ఇచ్చింది కనుక స్టే ఉన్నాకూడా ఆ స్టేను ఓవర్ క్రో చేయడానికి మనం ఏదో చేద్దాం. కాస్త తెలివితేటలతో మనం ఆలోచించి ఆచరిస్తే కష్టాలు నష్టాలు ప్రభుత్వం పైన ఉండవు. అందుకని ఈ విషయంలో పట్టుబట్టరాదు. ఇప్పుడు ఇక్కడ చాలామంది ఉన్నారు. ప్రెస్ చేసి పాస్ చేసుకుంటామనే పట్టుదల పనికిరాదు. మంత్రిగారు ఈ విషయంలో వినడంలేదు. ఏ జాయింటు పెలెక్టు కమిటీ కో వంపి ఒప్పించుకునేదానికన్నా ఇక్కడ మేము చెప్పేదానికి విలువనిచ్చి, మాకు బలం ఉంది, మీరు కొద్దిమందే ఉన్నారు అని మమ్ములను బుకాయించకుండా అక్కడ మీరు వాళ్ళ బుకాయింపులకు లోనయ్యి పట్టుపడితే అటు మళ్ళీ దీనిని మరొకటి చేసే దానిబదులు కాస్త మంచి దృష్టికలిగి, సద్భావంతో మేము చెప్పిన లోటుపాటులను స్వీకరించి దీనిని పరిష్కారం చేస్తే బాగుంటుంది. కమిటీకి పంపించడం ఉత్తమోత్తమమైన మార్గం. త్వరపడవద్దు. మండలంలు ఏర్పడ బోతున్నాయి. రెవిన్యూ మండంలకు, విలేజ్ ఆఫీసర్సుకు, దీనికి ఇంటర్ లింక్డ్ పాయింట్ ఉన్నది. అందుకని దీనికి, దానికీ అవినాభావ సంబంధం ఉందికాబట్టి అది పరిష్కారమయ్యేంత లోపల ఇది పరిశీలనకు వస్తుంది. అది కూడా పరిశీలనలోకి వస్తుంది. ఇది కూడా పరిశీలనలోకి వస్తుంది. కర్నాటకలో, ఇతర రాష్ట్రాలలో

రాడికల్ ఛేంజ్ వచ్చిందని చెపుతున్నారు. ఇదికూడ అధ్యయనం చేయవచ్చు. అధ్యయనం చేసినతరువాత ఏపున్నా పునరు ఉపయోగపడితే దానికి ఇక్కడ అప్లయి చేసుకుని పునరాష్ట్రంలో చెస్ట్ ఎడ్మినిస్ట్రేషను పెట్టుకోవడానికి వీలు ఉంటుందని చెప్పి నేను తమ ద్వారా తెలియజేస్తున్నాను.

Sri M. Venkaiah Naidu :- Sir, I beg to move :

"That the Andhra pradesh Abolition of posts of part time Village Officers Bill, 1984 be referred to the Joint Select Committee consisting of 21 Members, 15 from the Assembly and 6 from the Council"

Mr. Speaker :- Motion Moved.

శ్రీ కె. పాపయ్య (రామన్నపేట) :— అధ్యక్ష, గ్రామోద్యోగులను తొలగిస్తూ ప్రభుత్వం ఒక ఆర్డినెన్స్‌ను జారీ చేసిన తరువాత మళ్ళీ దానిని శాసన రూపంలో తీసుకురావడానికి ఈ నాడు శాసన సభలో బిల్లును ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకునే ముందు చాలా త్వరపడింది. ఎందుకంటే ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగారు, మంత్రులు, కార్యదర్శులు, ఎంతోమంది వుద్యోగులు, ఎవరు పున్నప్పటికి కూడా వారందరితో గ్రామాలలోవున్న ప్రజలకు సంబంధాలు లేవు. వారితో అవసరాలు కూడా సామాన్య జనానికి లేవు. మరి పూర్వ కాలంలో మాదిరి కాకుండా ఈ పటేల్, పట్వారీలు ఈనాడు గ్రామాలలో ఎంతో కీలకమైన పాత్రను నిర్వహిస్తున్నారు. సామాన్యుడు ఏది కావాలన్నా ఆగ్రామంలో పటేల్ కానీ, పట్వారీ దగ్గరకు కానీ వెళ్ళి వాళ్ళ సహకారం పొందేవారు. వాళ్ళు ఈ భూమిశిస్తు వసూలు చేయడమే కాదు. మూతన కాలం నుంచి, వారి తల్లి, తండ్రుల కాలం నుంచి బౌండరీస్ విషయం పటేల్ పట్వారీలకు తెలుసు కాబట్టి, సామాన్యుడికి ఏది అయినా బౌండరీస్ తగాదాలు ఏర్పడ్డవారు పోయి నక్ష తీసుకుని దాని ప్రకారంగా చూపెట్టే వాళ్ళు. గ్రామాలలో ఏ విధమైన నేరాలు జరిగినా కనీసం రిపోర్టు చేసే వాళ్ళు లేరు. ముఖ్యంగా ఐ. ఆర్. డి. పి. కార్యక్రమాలలో పన్నకారు, చిన్నకారు రైతులకు గుర్తింపు గురించి ఒక దృవీకరణ కావాలంటే ఆ గ్రామంలో వుండే పట్వారీ చేయాలి. వాళ్ళు లేకపోవడం వల్ల ఐ. ఆర్. డి.పి. కార్యక్రమాలు కుంటువడుతున్నవి. అదే విధంగా ఏ రైతు సర్వే నెంబరులో ఏ పంట వేయవలసింది సీజన్ ప్రకారంగా వాళ్ళు రిపోర్టు చేసే వాళ్ళు. దాని వల్ల మన దేశంలో ప్రణాళిక తయారు జేసుకోడానికి ఎంతో అనువుగా వుండెను. ఇప్పుడు సీజన్‌వైజ్ క్రాప్ రిపోర్టు చేసేవాళ్ళు ఎవరు లేరు. అదే విధంగా ఏ కార్తిలో ఎంత వర్షం పడింది. కుంటలలో చెరువులలో ఎంతవరకు నీరు వున్నది

రిపోర్టు చేసేవారు. ఇప్పుడు అదికూడా లేదు. ఇప్పుడు మన మందరం కూడా గ్రామంలోని విషయాల గురించి ఏ మూరిలో వున్న పంచాయతీ బోర్డు సర్పంచ్ మీద ఆధారపడి వున్నాము. పంచాయతీ బోర్డు సర్పంచ్‌ల సంగతి ఎవరికి తెలియంది కాదు. వారు గ్రామంలో హౌస్ టాక్స్ వసూలు చేయడం లేదు. ఈ హౌస్ టాక్స్ పటేల్, పట్వారీలే వసూలు చేసే వాళ్ళు. ఈ విధంగా జనన మరణాల లెక్కల దగ్గరనుంచి ఎన్నో కార్యక్రమాలు గ్రామాధికారులే నిర్వహించే వాళ్ళు. ఈనాడు ఎంతోమంది వుద్యోగులు రాజకీయాలతో సంబంధం కలిగి వున్నారు. అదేవిధంగా పార్ట్ టైమ్ వుద్యోగులు కూడా వున్నారు. ఈ వుద్యోగులు రాజకీయాలతో సంబంధం కలిగి వున్నంత మాత్రాన రాజకీయాలకు ఆవరోధం ఏర్పడుతున్నదని నేను అనుకోను. ఉద్యోగస్తుల వల్ల కూడా ప్రజలకు ఎన్నో బాధలు వున్నాయి. వాళ్ళను మనం తీసి వేయగలుగుతాము. ఏదో పార్ట్ టైమ్ వుద్యోగులు గ్రామంలో వుండే వారికి సేవలు చేసుకుంటూ వున్నవాళ్ళను తీసివేయడం వల్ల సామాన్య జనానికి ఏమి మేలు చేసినట్లు. వాళ్ళను తీసివేసినా కూడా ఈ నాడు ఆల్టర్‌నేట్‌గా ఏమి చేయలేకపోతున్నాము. ఏదో రెండు, మూడు గ్రామాలకు ఒక రెవిన్యూ అసిస్టెంట్‌ను పెడతామంటున్నారు. ఆయన ఆ గ్రామస్తులు ఆడిగితే ఆ గ్రామంలో వున్నాను అంటున్నారు. ఇంకొకరు అడిగితే ఇంకో గ్రామంలో వున్నామని చెబుతారు. కాబట్టి ఈ పార్ట్ టైమ్ గ్రామాధికారులను తీసి వేయడంలో ప్రభుత్వం ఖచ్చితంగా ఒక పొరపాటు పని చేసింది. ఎంతమంది అధికారులు రాజకీయాలలో పాల్గొంటున్నారు. అటువంటప్పుడు ఈ గ్రామాధికారులు ఏమి పొరపాటు చేసినారు. వారుతలచుకుంటే ఏ పార్టీని కూడా గెలిపించలేరు, ఓడించ లేరు. వాళ్ళచేతిలో ఏమి లేదు. ఈ నాడు వుద్యోగస్థులు ఎంతో మంది సామాన్య జనులను అనేక రకాలుగా బాధిస్తున్నారు. మీరు రెవిన్యూ టాక్స్ మాఫీ చేసిన తరువాత వాళ్ళు చేయగలిగింది ఏమి వున్నది. గ్రామంలో వుండే పట్వారీ కేవలం భూమిశిస్తు మాత్రమే వసూలు చేస్తారు. అది కూడా తీసివేసినారు. కాబట్టి వాళ్ళు చేసింది ఏమీలేదు. యీ విషయంలోకూడా వారు సామాన్యులకు ఏదో అన్యాయం చేస్తున్నారు అని చెప్పి భావించడంలో పొరపాటు జరిగిపోయింది. గొప్ప నిర్ణయం తీసుకున్నామని అనుకుంటున్నారు. ఎడైనా గ్రామంలోకి వెళ్ళి మేము పటేల్ పట్వారీలను తీసివేశాము. మీకు ఏమైనా మేలుచేకూరుద్దామని అడిగితే వాళ్ళు మాకు ఏమీ మేలు చేకూరలేదు. కనీసం మాకు ఏ సర్టిఫికేటు కాని ఇచ్చే వాళ్ళులేరు. కనీసం బొండరీస్ చూపించేవాళ్ళు లేరు. రశీదు యిచ్చేవాళ్ళులేరు. యీ విధంగా సామాన్యులందరు బాధపడుతున్నారు. మీరు ప్రతి గ్రామానికి ఎంత ఎస్టాబ్లిష్‌మెంట్, ఖర్చు ప్రతి మండల్‌కు ఒక తహశీల్దారు పెట్టబోతున్నారు. అంతా

కూడా వృధా కార్యక్రమము. ఒక రెవిన్యూ ఇనస్పెక్టరు ఉంటే సరిపోతుంది. ప్రతి గ్రామంలో తప్పకుండా ఒక రెవిన్యూ అసిస్టెంట్ వుండాలి. అప్పుడే యీ బిల్లు తీసుకువచ్చినందుకు మీకు ప్రజలనుంచి సహాయ సహకారాలు లభిస్తాయి. లేకపోతే లేదు. యీ పటేల్ పట్వారీలు పూర్తిగా యీ పార్టీపైమే జీతంమీదనే ఆధారపడిబ్రతుకుతూ వున్నారు. యీఆర్డినెన్స్ తీసివేసిన తరువాత వాళ్ళపిల్లలుకూడా స్కూలుకు వెళ్ళుట మానివేశారు. వాళ్ళ పరిస్థితికూడా అతి దీనావస్థగా తయారు అయిపోయింది. వాళ్ళకు చేరే ఏ రకమైన ఆదాయాలులేవు. మీరు ఆకస్మికంగా యీ నిర్ణయం తీసుకున్నారు. కాబట్టి ప్రతి కుటుంబంలో 10వ తరగతి పాసై ఎదిరిలోనిది వున్నవాళ్ళకు మీరు రెవిన్యూ అసిస్టెంట్‌గా అవకాశం కల్పించాలి. ఒకవేళ ఆటువంటిది లేనట్లయితే వాళ్ళ పిల్లలలో ఎవరయినా 10వ తరగతి పాసై నట్లయితే వాళ్ళకుకూడా అవకాశం కల్పిస్తే అక్కడ వారిని తీసివేసినందుకు వాళ్ళకు కొంత ఊరట కలుగుతుంది. ప్రతి గ్రామంలో ఒక రెవిన్యూ అసిస్టెంట్‌ను పెట్టి నట్లయితే కొంత ప్రజా సహకారం పొందుతారని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. కిషన్‌రావు : మంత్రిగారు ఏదైతే ప్రవేశపెట్టారో వాస్తవంలో యీ గ్రామ పరిపాలనా వ్యవస్థలో ఒక విప్లవాత్మకమైన మార్పు తీసుకువచ్చిన సంగతి గౌరవసభ్యులకు తెలుసు. ఇన్ని సంవత్సరాలనుండి వున్న వ్యవస్థను ఎప్పుడైతే మనం మార్పుచేశామో, చేసినటువంటి వ్యవస్థను ఒక చక్కని రూప కల్పనతో తీర్చిదిద్దాలనే బాధ్యత ప్రభుత్వంమీద వుంది. యీనాడు గ్రామీణ వ్యవస్థ నరైనదళలో, సరైన పద్ధతిలో నడవడానికి నిజానికి చాలా విజ్ఞతతో ఆలో చించి నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

ఈ బిల్లును జాయింట్ సెలక్ట్ కమిటీకి రిఫర్ చేసి లోతుపాతులు అవగాహన చేసుకొని గ్రామీణ వ్యవస్థను ఏవిధంగా రూపకల్పన చేయడానికి వీలవుతుందో ఆ పద్ధతిలో ఒక కాంప్రెహెన్సివ్‌లెజిస్లేషన్‌గా రూపొందిస్తే బాగుంటుందనే భావన నాకు కూడ వుంది.

శ్రీ బి.హెచ్. భూపతిరావు :— అధ్యక్ష, గ్రామాధికారుల రద్దు బిల్లును నేను మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను. చాల కాలముగా గ్రామీణ వ్యవస్థ స్థంభించి పోయింది. గ్రామీణ ప్రజలు చాల బాధలకు గురయినారు. ఈ బిల్లు ద్వారా గ్రామీణ ప్రజలు ముక్తిపొందారనే చెప్పవచ్చు. ఇప్పటికీ రెవెన్యూ ఇనస్పెక్టర్స్ చేతుల్లో గ్రామీణ వ్యవస్థ నడుస్తోంది. పట్వారీ 25 రూపాయలు తీసుకొన్నారేమో కాని రెవెన్యూ ఇనస్పెక్టరు రు. 100/లు తీసుకొంటున్నారు. లంచగొండితనం విపరీతముగా పెరిగింది. విధవల పింఛనుకు సంతకము విషయంలో లంచగొండితనం

బాగా పెరిగింది. గ్రామాలలో జరిగిన భూమి పంపకము గ్రామాధికారులద్వారా జరిగింది. పంపకము చేయబడిన భూమి పేదవారిదగ్గర లేదనేది అందరకు తెలుసు. పట్టాలు పేదవారికి, భూమి పెద్దభూస్వాముల చేతుల్లోనూ వుంది. దాదాపు 11 జిల్లాల్లో 1 ఆఫ్ 70 యాక్ట్ అమలులో వుంది. మొదట్నించి అపలుజరుగుతుంది. దీనిద్వారా గిరిజనేతరులు కనీసం 3 ఎకరాలు గాని, 4 ఎకరాలు గాని వారు ఎంత కాలము సాగు చేసినా పట్టా యిచ్చే అవకాశం లేదు. దీనిని గ్రామాధికారులు అనేక తిరకపులు చేశారు. 2 ఆఫ్ 70 ఆక్ట మార్చాలి గాని సర్వే సెటిల్‌మెంటు జరిగి పట్టా ఇవ్వడానికి అవకాశం కలగలేదు. ఖమ్మం, నల్గొండ, వరంగల్లు ఆంధ్ర ప్రాంతములలో శ్రీకాకుళము, విజయనగరం, విశాఖపట్నం, ఈస్టు, వెస్టు గోదావరిజిల్లాల్లో ఈ చట్టమును అమలుచేసి సాగుచేసేదానికి హక్కు లేకుండా చేసేపరిస్థితి వచ్చింది. గతములో మేము చెప్పాము. అడంగులలో మారిన పరిస్థితి ఉంది. దీనిని ప్రభుత్వము దృష్టిలో పెట్టుకోవాలి. కొంతమందికి గ్రామాధికారులుగా ట్రయినింగ్ ఇచ్చారు. యస్. సి. బి. సి. వారికి ట్రెయినింగ్ ఇచ్చారు. ఈ బిల్లు ద్వారా వారినికూడా తీసివేశారు. ప్రత్యామ్నాయపు ఏర్పాటులో వారికి అవకాశం కల్పించాలని మా వుద్దేశ్యము. లేకపోతే యిబ్బంది అవుతుంది.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— రిజర్వేషన్ వుంటుంది కదా.

శ్రీ సి. హెచ్. భూపతిరావు :— గ్రామాధికారుల వ్యవస్థ రద్దు అయినందుకు గ్రామీణ ప్రజలు సంతోషించిన మాట వాస్తవల. రెవిన్యూ ఇనస్పెక్టర్స్ కోసము తాలూకా ఆఫీసుకు వెడితే గ్రామానికి వెళ్ళారని, గ్రామానికి వెడితే జిల్లా కేంద్రానికి వెళ్ళారని చెప్పటవల్ల అనేక యిబ్బందులు కలుగుతున్నాయి. ప్రత్యామ్నాయపు ఏర్పాటు చేయకుండా రద్దు చేసినందువల్ల మధ్యికాలములో ప్రజలు కొంత యిబ్బంది పడవలసివచ్చింది. ప్రత్యామ్నాయపు మార్గము చూపలేదు. జాయింట్ సెలక్ట్ కమిటీలో కూలంకషముగా చర్చించి రద్దు చేయడంద్వారా తెలుగుదేశం ప్రభుత్వం మంచివని చేశారనే అభిప్రాయం కలుగచేయాలి. ఈ వ్యవస్థను రద్దు చేసినందుకు ప్రజలు సంతోషించారుకాని కరప్షన్ పెరిగిందనే అభిప్రాయం ప్రజలలోవుంది.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— కరప్షన్ ఎట్లా పెరిగింది ఉదాహరణ చెప్పమనండి.

శ్రీ బి. హెచ్. భూపతిరావు :— ఇదివరకు ఏదైనా సర్టిఫికేట్ కావాలంటే ముందు పట్వారీ యిస్తే దానికి ఆర్. ఐ. పర్విపై చేస్తే తరువాత దాని ఆధారముగా తహసిల్‌దార్ సర్టిఫికేట్ జారీ చేసేవారు. ఇప్పుడు అంతా ఆర్. ఐ. చేతిలోనే వుండుటవల్ల మొత్తమంతా ఆర్. ఐ. తీసుకొంటున్నారు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— భూపతిరావుగారు చెపితే తగిన చర్య తీసుకొందాం. కాని దేశమంతటా జరుగుతోందని చెప్పడం అన్యాయం.

శ్రీ బి. హెచ్. భూపతిరావు :— పట్వారీ రు. 25/— లు తీసుకొంటే ఆర్. ఐ. రు. 100/— లు లీసుకొంటున్నారు. బుజువు చేస్తాము. చర్య తీసుకొంటారా ? గ్రామాధికారులలో బాధపడేవారు కొందరు వున్నారు. సంవత్సరానికి ఒక నెల వేతనం అయినా యిచ్చే పద్ధతి ఆలోచించాలని కోరుతున్నాను. కళా వెంకటరావుగారు మంత్రిగా వుండగా పట్వారీలు తమజీతాలను పెంచాలని రిప్రజెంట్ చేశారు. ఆ రోజున వారిజీతము ఎంత అని మంత్రిగారు అడిగినపుడు బేడ పడుతుంది అని గ్రామాధికారులు చెప్పి, ఏదో యిబ్బంది పడుతున్నామన్నారు. ముందుముడ అలాగే యిబ్బందిపడి బ్రతకండి అని వెంకట్రావుగారు చెప్పారు. సంవత్సరానికి ఒక నెల జీతమైనా యివ్వాలనికోరుతున్నాను.

శ్రీ ఎం. రామకృష్ణరావు :— అధ్యక్ష, ప్రభుత్వం ఈ బిల్లును తీసుకు వచ్చినందుకు సంతోషము. కాని గొర్రెలు తినేవారు పోయినా బర్రెలు తినేవారిని తీసుకువచ్చి పెడతారేమో అనే భయము వుంది. ఆంధ్రప్రాంతములో కరణం దగ్గర టీ వన్ బుక్ వుంటుంది. గ్రామాలలో సర్వే కరణం చేస్తారు. తెలంగాణా ప్రాంతములో టీ వన్ బుక్ పట్వారీదగ్గరవుండదు. తహసిల్ ఆఫీసుకుపోవాలి. తెలంగాణా ప్రాంతములో పట్వారీల బదిలీవల్ల రికార్డ్ ఏవిధంగా సక్రమముగా చూడగలుగుతారనే అభిప్రాయం వుంది. లంచాలు ఎట్లా పెరిగాయి అని మంత్రిగారు అడిగారు. ఈ లెజిస్లేషన్ ఆర్డినెన్స్‌ద్వారా తీసుకురావలసిన అవసరం ఏమి వచ్చింది. పన్నుల వసూళ్ళు పూర్తి అయి జమాబంది పూర్తి అయినతరువాత చేస్తే పుస్తకాలను అప్పగించి వెళ్ళేవారు. ప్రత్యామ్నాయపు ఏర్పాటు చేసి ఉత్తర్వులిస్తే బాగుండేది. కొత్తగా విలేజి అసిస్టెంట్స్‌ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంత తొందరపడి ఎందుకు చేయవలసివచ్చినదో అర్థం కావడంలేదు. లంచాలు ఎలా పెరిగింది ఉదాహరణ చెప్పమన్నారు మంత్రిగారు.

ఇప్పుడు గ్రామాధికారులు లేకపోవడంవల్ల వితంతువులు సర్టిఫికెట్ పొందడానికి 80, 100 రూపాయలవరకూ లంచం ఇవ్వవలసివస్తున్నది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా గ్రామాధికారులను తొలగించడంవల్ల గ్రామాలలోని ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. లంచగొండితనం పెరుగుతున్నది కనుక ఈ విషయాలన్నీ క్షుణ్ణంగా విచారించటానికి ఈబిల్లును జాయింట్ సెలెక్ట్ కమిటీకి పంపించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. వెంకట్రారానాయుడు :— అధ్యక్ష, అశోకుని కాలంనుండి వున్న వ్యవస్థను తొలగించారు. భూములు ఎక్కడవున్నాయో కన్పించవు. హద్దులు కన్పించవు అని కొందరు అంటున్నారు. ఉదయం నేను చిర్తూనూర్‌లోని భూములు విషయం చెప్పాను. ఎక్కడి భూములు అక్కడే వున్నాయి. ఎక్కడి హద్దులు అక్కడే వున్నాయి. ఒక ఐ. ఏ. ఎస్. అధికారిని ఒకజిల్లాకు బదిలీ చేస్తే జిల్లా కేంద్రంలో వుండి మొత్తం జిల్లాను చూస్తూవుంటారు. రెవిన్యూ సెక్రటరీ ఇక్కడ వుండి మొత్తం రాష్ట్రాన్ని చూస్తూవుంటారు. ఎందరాల వెళ్ళార వర్షాకాలం వచ్చి ఎక్కువవాన కురిస్తే మొదట్లో కష్టంగావుంటుంది. ఒకపద్ధతి మారి మరొక పద్ధతి వచ్చినప్పుడు మొదట్లో కాస్త ఇబ్బందిగానే వుంటుంది. పాతకు, కొత్తకు మధ్య ఇబ్బందులు వుంటాయి. ఎర్. డి. సి. ని వేసినప్పుడు ఇబ్బందులు లేరుకాయి. అతనికి టూర్ ప్రోగ్రాము వేసి ఫలానారోజు ఫలానా గ్రామం వస్తాడని ముందే తెలిపేవద్ధతి వుంటే ప్రజలు తమకష్టసుఖాలు చెప్పుకుంటారు. రెవిన్యూ ఇన్స్‌పెక్టర్స్ ఇలా టూర్స్ వేసుకుని ప్రజల సమస్యలను పరిష్కరించాలి. లంచాలు తినేవాడు ఎప్పుడూ తింటూనేవుంటాడు. తినినివాడు ఎప్పుడూ తినడు. అనుభవంగల మహేంద్రనాథ్‌గారు ప్రవేశపెట్టిన దినిని బలపరుస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అధ్యక్ష, ఈ బిల్లుపై గౌరవసభ్యులు పదిమంది మాట్లాడారు. చాలామంది గౌరవసభ్యులు దీనిని బలపరిచారు. కొంతమంది గౌరవ సభ్యులు చెప్పిన విషయాలకు నేను సమాధానం చెప్పవలసి వుంది.

6-12-1980 నాడు సుప్రీం కోర్టు ఒక తీర్పు ఇచ్చింది. ఆంధ్రలో అనువంశిక హక్కులు, తెలంగాణాలో పతందారి పద్ధతిని రాజ్యాంగబద్ధంగా చెల్లపు అని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన తరువాత అప్పటి రెవిన్యూబోర్డు ఫస్ట్ మెంబర్ శ్రీ ఉనిల్తన్ ఐ. ఏస్. గారి అధ్వర్యం క్రింద ఒక కమిటీ వేసి అనువంశిక హక్కుకు, పతందారి పద్ధతికి ప్రత్యామ్నాయంగా పార్టు, టైమ్ ఆఫీసర్స్ పద్ధతిని ఒక వ్యవస్థను రూపొందించే ప్రతిపాదనలు చేయవలసిందిగా కోరడం జరిగింది.

ఈ లోపల ఆంధ్ర తెలంగాణాలో అనువంశిక హక్కులను రద్దు చేస్తూ పతందారీ హక్కులను రద్దుచేస్తూ పార్ట్‌టైమ్ విలేజి ఆఫీసర్సును ఎపాయింటు చేయడానికి ఒక నియమావళిని రూపొందించడం జరిగింది. ఆ నియమావళి ప్రకారము మొన్నటివరకు యీ రాష్ట్రములో తెలంగాణాలో పటేలు పట్వారీలుగా ఆంధ్రలో కరణాలు మునసబుల్లాగా ధనిచేస్తూ వచ్చారు. ఈ లోపల తెలంగాణాలో వున్నటువంటి మాలీ పటేలు, పోలీసు పటేలు అనే పదవులను రద్దుచేసి ఒక

వద్దనిన ఆంధ్రలో పున్నట్లుగా ఒక పదేలు పోస్టునే వుంచి మిగతావి లేపివేశారు. తర్వాతరంగా ఉన్నితస్ కమిటీవారు దాదాపు 3 సంవత్సరాలు పరిశీలన జరిపి 64లో ఒక రిపోర్టును యిచ్చారు. ఆ రిపోర్టులో వారు ఏమన్నారంటే, అనేకమంది గ్రామాధికారులను పార్ట్‌టైం వద్దనిన నియమించడానికి బదులు ఆంధ్ర తెలంగాణ ప్రాంతములలో ఒకేవిధంగా వర్తించేట్లు ప్రతి గ్రామ సముదాయపాలనా విభాగానికి ఒక ప్రభుత్వ ఉద్యోగిని నియమించవలయునని యీ రాష్ట్రములోని 26 వేల 473 గ్రామాలకు 17 వేల గ్రామ సముదాయ పాలనా విభాగాలను నెలకొల్పాలని సిఫార్సు చేశారు. ఈ లోపల మన ప్రక్క రాష్ట్రంలో తమిళనాడులో, కర్నాటకలో ఈ పార్ట్ టైం గ్రామాధికారుల వ్యవస్థను రద్దుచేసి దానికి ప్రత్యామ్నాయవ్యవస్థను నెలకొల్పి కార్యక్రమం చేస్తున్న సమయములో యిక్కడ మన శాసనసభ్యులు అందులో ప్రముఖులు జయపాల్ రెడ్డిగారు, రాజేశ్వర రావుగారు అసెంబ్లీలో యీ విషయం చర్చకు తీసుకరావడం అప్పుడున్నటువంటి రెవిన్యూ మినిస్టరుగారు యీ రెండు రాష్ట్రాలకు డిప్యూటీ సెక్రటరీగా వున్న ఐ. నరసింహారావుగారిని పంపించి ఋజ్ణంగా విషయాలను పరిశీలించి ఒకరిపోర్టును ప్రభుత్వానికి అందించాలని ఒప్పుకోవడం జరిగింది. ఇంతలో ఆ ప్రభుత్వం పోయింది. ఈ ప్రభుత్వం వచ్చింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత నరసింహారావుగారిని పంపించడం వారుకూడ అనతికాలములోనే రెండు రాష్ట్రాలను సందర్శించి ఈ పార్ట్‌టైం గ్రామాధికారుల వ్యవస్థను రద్దుచేసిన తరువాత అక్కడ ఏర్పాటు అయినటువంటి ప్రత్యామ్నాయ వ్యవస్థను ఋజ్ణంగా పరిశీలించి దాని ప్రయోజనం అక్కడి ప్రజలకు ఏ మేరకు తగ్గింది. ఏ మేరకు వుపయోగంగా వుంది పాత వ్యవస్థకన్నా అనే విషయాన్ని పరిశీలించి వారు ప్రభుత్వానికి అందజేసిన నివేదికలో యీ రకంగా చెప్పారు. రాష్ట్రంలో అమలులో వున్న పార్ట్‌టైం గ్రామాధికారుల వ్యవస్థను రద్దు పరిచి దాని స్థానే పూర్తికాలం ప్రభుత్వ గ్రామాధికారుల వ్యవస్థను నెలకొల్పి వలయునని మరియు రాష్ట్రములోని గ్రామాలన్నింటిని పదివేల గ్రామసముదాయ పాలనా విభాగాలుగా విభజించి ప్రతి విభాగానికి ఒక విలేజ్ అసిస్టెంటును ఎల్. డి. సి. స్థాయిలో ప్రభుత్వ పరంగా నియమించవలయునని వారు సిఫారసు చేశారు. ఈ ప్రకారము, యీ విషయములో ప్రభుత్వానికి అందజేయబడివున్న నిపుణుల నివేదికలు, అప్పుడప్పుడు గౌరవసభ్యులు వ్యక్తపరిచివున్న అభిప్రాయాలను, గ్రామీణ ప్రజలు అశేషంగా అందజేసిన పిర్యాదులను పరిశీలించినే తరువాత కాలం. చెల్లినప్యూడల్ వ్యవస్థ అవశేషాలుగా మిగిలివున్న యీ పార్ట్‌టైం గ్రామాధికారుల వ్యవస్థను యీ రాష్ట్రములో 6_1_84 నాడు ఆర్డినెన్సు ద్వారా రద్దు పరిచింది. దాని పలితంగా ఆంధ్రప్రాంతములోని 21,156 గ్రామాధికార్లను తెలంగాణా ప్రాంతములోని

16,436 మంది గ్రామాధికారులను మొత్తం 37,592 మంది పార్ట్‌టైము గ్రామాధికారులను తొలగించి వారి స్థానే 5,175 మందిని ఎల్. డి. సి. స్థాయిలో ప్రభుత్వ పరంగా తాత్కాలికంగా విలేజ్ అసిస్టెంట్సుగానియమించడం జరిగింది. వారికి సహాయంగా ఆంధ్ర ప్రాంతములో 26,890 మంది గ్రామ సేవకులు తెలంగాణాలో 24,952 మంది గ్రామ సేవకులు, యీ ప్రకారము మొత్తం 51,842 మంది గ్రామ సేవకులు పని చేయుచున్నారు. అనంతరం తొలగించబడిన గ్రామాధికారులు కొంతమంది ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్సును సుప్రీంకోర్టులో సవాలు చేశారు. తత్ఫలితంగా 9-2-84 నాడు సుప్రీంకోర్టు తొలగించబడిపున్న పార్ట్‌టైం గ్రామాధికారుల స్థానములో తిరిగి ఆదేశాలు వచ్చేవరకు ప్రత్యామ్నాయ నియామకం చేయవద్దని స్టే యివ్వడం జరిగింది. ఈ విషయములో యిప్పుడు గౌరవనీయ అర్థికశాఖ మంత్రిగారు యీ సభలో తెలియవరిచిన ప్రకారం యీ దినం ముఖ్య మంత్రిగారు కేబినెటు సమావేశములో వారికి అందిన సమాచారం ప్రకారం తెలియ వరిచిందేమంటే, ఢిల్లీలో సుప్రీంకోర్టు యీ స్టే ను తొలగించింది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు ప్రభుత్వానికి అవకాశం కల్పించారు. అందువల్ల యిప్పుడు గౌరవసభ్యులు ఏదైతే చెప్పారో, విలేజ్ అసిస్టెంట్సును వేసినప్పటికీ ప్రజలకు ప్రయోజనం లేదని ఆవేదన తెలిపారో, యీ స్టే వల్ల కలిగిన యిబ్బంది యిప్పుడు తొలగిపోయింది. పీలైనంత తొందరలో ప్రత్యామ్నాయ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి నూతనంగా అర్హులైనవారిని తీసుకోడానికి చర్య తీసుకోబడుతుంది. ఎల్. డి. సి. స్థాయిలో ఒక జనరల్ ఎంప్లాయిమెంటు స్కీమ్‌ద్వారా నియమించడం జరుగుతుంది. దానికి రిజర్వేషను రూల్సు వగైరా ఆటోమేటిక్‌గా అప్లయి అవుతాయి. ఇందాక భూవతిరావుగారు చెప్పినట్లుగా ఎస్. సి. ఎస్. టి. దీనివల్ల అన్యాయంజరిగే సమస్య లేదు. వారందరికి జనరల్ ఎంప్లాయిమెంటులో ఏ రిజర్వేషన్సు వున్నవో, ఆ రిజర్వేషను సిద్ధాంతం దీనికికూడ వర్తింపజేయడం జరుగుతుంది. ఆయా రిజర్వేషను వర్గాలకుకూడ దీనివల్ల ప్రయోజనం కలుగుతుంది. ఈ విలేజ్ అసిస్టెంట్సు ఒక గ్రామములో వుండడం లేదు, వారిని వెదుక వలసిన పరిస్థితి ఏర్పడు తున్నది, దానివల్ల ప్రజలకు యిబ్బంది కలుగుతున్నదని గౌరవసభ్యులు చెప్పారు. పీలైనంత తొందరలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. ఆ ఏర్పాటు చేయడమే గాకుండా మూడు నాలుగు గ్రామాలకు కలిపి ఒకరు వున్నప్పటికీ, ఒకే గ్రామములో అతను స్థిరంగా వుండేట్లు ప్రజలకు అందుబాటులో వుండేట్లు వారి అవసరాలు నెరవేర్చేదానికి అనుగుణంగా వుండేట్లు అవసరమైన అదేశాలను యీ ప్రభుత్వం జారీ చేస్తుంది. దీనిని ప్రభుత్వం దురుద్దేశముతో తొందరపాటుతో చేసిందని అనడం న్యాయం కాదు.

ఎందరో నిపుణుల సలహాలు తీసుకొని తర్వాత గ్రామ స్థాయిలో అనుదినం వేలాది ప్రజలు ప్రభుత్వానికి యీ పార్ట్‌టైము గ్రామాధికార్ల వ్యవస్థతో జరుగు తున్నటువంటి అక్రమాలు గురించి యిచ్చిన ఫిర్యాదులు విచారించలేనంత పరిస్థితి ఏర్పడినప్పుడు, గౌరవసభ్యులు ప్రభుత్వం దీనికి తొందరపడిందని యిప్పుడే అన్నారు. యింతకుముందు పి. పి. ఐ. సభ్యులు రాజేశ్వరరావుగారు, పోయినసారి జయపాల్‌రెడ్డిగారు, వెంకయ్యనాయుడుగారు అందులో ఉన్నారేమో నాకు తెలియదు. వారందరూ కూడా మన ప్రక్క రాష్ట్రాలలో పార్ట్ టైం గ్రామాధికార్ల వ్యవస్థను రద్దుచేసి దీనికి ప్రత్యామ్నాయ వ్యవస్థను యేర్పాటుచేసి దానిప్రయోజనాన్ని అక్కడ ప్రజలకు కల్పించినప్పుడు యేర్పాట్లు యిక్కడెందుకు చేయరాదని వారి అభిప్రాయం చెప్పినప్పుడు, వారి అభిప్రాయాన్ని దృష్టిలో ఉంచుకొని అప్పటి ప్రభుత్వం అందుకు పూనుకున్నట్లు ఆ ప్రొసీడింగ్స్ ఉన్నాయి. కనుక యీ ప్రభుత్వం దీనికి తొందరపడిందనడం సబబుకాదు. దీనికి యింతకుపూర్వం ఉన్నటువంటి ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకున్నదని మనవిచేసినాను. తెలంగాణాలో ఉన్నటు వంటి మాలీ పటేలు, పోలీసు పటేలు పదవులను ఏ ప్రత్యేకమైన ఆర్డర్స్ లేకుండా ఒక రూలును మార్చివేయడం జరిగింది. అప్పుడు యే ఘర్షణ లేకుండా జరిగి పోయింది. చివరకు ఆ గ్రామాలలో ఉన్నటువంటు ప్రజలకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో వారికి మరింత బాధ్యతాయుతమైనటువంటి గ్రామ సర్వీసు ప్రభుత్వ పరంగా అందచేయాలనే ఉద్దేశ్యంతో ఒక పూర్తి కాల గ్రామ ఉద్యోగ వ్యవస్థను ప్రజలకు అందుబాటుతో తీసుకురావాలనే ఉద్దేశంతో యీ రామారావుగారి నాయ కత్వంతో యీ నిర్ణయం తీసుకోవడం జరిగింది. నేను మొదట మనవిచేసినట్లు యీ ప్రవేశపెట్టినటువంటి ఆర్డినెన్స్‌కు బదులుగా యీ బిల్లు గౌరవసభ్యులసమక్షంలో ఉంచబడింది. కనుక గౌరవసభ్యులు దీనిని ఆదరంతో యించుమించు యెవరు యెన్ని చెప్పినా దీనిని వ్యతిరేకించిన సభ్యులు యెవరు లేరు. చెప్పిందంతా యేమి టంటే తొందరపడడం సమంజసం కాదని అన్నాను. మనము కొత్త సమస్యను యేర్పాటు చేసినప్పుడు బాగా ఆలోచించి సరియైన పద్ధతిలో యింతకంటే యెక్కువ ఉపయోగకరమైన పద్ధతులతో ప్రత్యామ్నాయ వ్యవస్థనుచేపడితే ప్రజలకు యెక్కువ ప్రయోజనం కల్గుతుందని చెప్పినారు. చాలా సంతోషం. అంతవరకు ప్రభుత్వం గౌరవసభ్యుల అభిప్రాయాలతో పూర్తిగా యేకీభవిస్తూ యీ సందర్భంలో వెంకయ్యనాయుడుగారు ప్రతిపాదించి, కిషన్‌రావుగారు సమర్థించి జాయింట్ సెలెక్ట్ కమిటీకి పంపించవలసిందని చేసినటువంటి ప్రతిపాదనలో నేను ఏకీభవిస్తున్నాను. స్పీకరుగారు ఆ విషయాన్ని మన్నించి ఆ కమిటీని ప్రకటించవలసిందని కోరుతూ విరమించుకుంటున్నాను.

Mr. Speaker : The question is :

"This House disapproves the Andhra Pradesh Abolition of Posts of Part-time Village Officers ordinance, 1984 (Andhra Pradesh ordinance No 1 of 1984) promulgated by the Governor on 6th January' 1984"

(Pause)

The Motion was negatived and the Statutory Resolution was negatived.

Mr. Speaker : The question is :

"That the Andhra Pradesh Abolition of Posts of Part Time Village Officers Bill, 1984 be referred to the Joint Select Committee consisting of 24 Members, 18 Members, From the Legislative Assembly and 6 Members from the Legislative Council That the Legislative Council do join with the said Joint Select Committee and communicate the names of the Members of the Legislative Council to be appointed to the said Joint Select Committee."

(Pause)

The Motion was adopted and the Bill was referred to the Joint Select Committee

Mr. Speaker : The names of the Members will be announced tomorrow.

STATUTORY RESOLUTION :

re : Disapproval of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Fourth Amendment) Ordinance, 1983 (Andhra Pradesh Ordinance No 27 of 1983)

Sri A Madan Mohan : Sir, I beg to move :

"That this House disapproves the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Fourth Amendment) Ordinance 1983 (Andhra Pradesh Ordinance No. 27 of 1983), promulgated by the Governor on26th November, 1983,"

Mr. Speaker : Statutory Resolution moved.

GOVERNMENT BILL :

The Andhra Pradesh Panchayat Samithis
And Zilla Parishads (Second Amendment) Bill, 1983
(L. A Bill No. 41 of 1983)

Sri K. Ramachandra Rao : Sir, I beg to move :

"That the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Second Amendment) Bill, 1983 be taken into consideration."

Mr. Speaker : Motion moved.

Notice : Dt. 6-3-1984

ENACTING FORMULA

1. Sri K. Ramachandra Rao, Minister for Panchayati Raj I beg to move,

Enacting formula for "Thirty fourth year" substitute "Thirty fifth year."

CLAUSE I

In sub-clause (1) of clause 1 for "1983" substitute "1984"

CLAUSE 3

In clause 3 for "clause (ii)" substitute "clause (1)"

NEW CLAUSE 4

After clause 3 add the following :.

"Repeal of ordinance 27 of 1983.	4 The Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Fourth Amendment) ordinance, 1983 is hereby repealed."

Mr. Speaker : The Amendments moved.

CLAUSE 2

1. Sri N. Raghava Reddy : Sir, I beg to move.

In the explanation to clause 2 after the words "Vote at all meetings of the Panchayat Samithi" insert the words "and its standing committees in which the concerned Sarpanch is already a member."

CLAUSE 3

In the explanation to clause 3 after the words "Vote at all meetings of the Zilla Parishads" insert the words "and ets standing Committees in which the concerned President is already a member"

Mr. Speaker : The amendments moves

Government Bill
The Andhra Pradesh Panchyat Samithis and Zilla Parishads (Second Amendment) Bill, 1983.
(L. A Bill No 41 of 1983.)
(Passed)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : అధ్యక్ష, యీ ఆర్డినెన్స్ యెందుకు తెచ్చినారని మేము ప్రధానంగా వ్యతిరేకించే పద్ధతి తప్ప ప్రతీదానికి ఆర్డినెన్స్ ప్రవేశ పెట్టడం వల్ల డెమక్రసీకి నష్టం అనే ఉద్దేశ్యంతో దీనిని స్టేట్యూటరీ రిజల్యూషను అని పెట్టినాము. కాని యీ బిల్లులో ఉన్న అంశాలు సరియైనవే. ఈ బిల్లులో పంచాయితీ సర్పంచ్ పోస్టు యేరూపములో అయినా ఖాళీ ఆయినప్పుడు లేక సమితి ప్రసిడెంటుషిప్ ఖాళీ అయినప్పుడు వైస్ ప్రసిడెంటు ఉన్న సందర్భంలో వైస్ ప్రసిడెంటు స్థానంలో జిల్లాపరిషత్తులో పూర్తి హక్కు కలిగినటువంటి మెంబరుగా ఓటింగు హక్కుతో సహా ఉండాలనేది ఎమెండ్‌మెంటు యొక్క ఉద్దేశ్యం. అట్లాగే పంచాయితీ బోర్డు సర్పంచి పోస్టు ఖాళీ అయినప్పుడు ఉప సర్పంచి ఆ సమితిలో పంచాయితీ బోర్డు మెంబరు తరపు నుంచి సమితి మెంబరుగా యాక్ట్ చేసే విధంగా ఓటింగు హక్కుతో సహా ఉంటుంది. కాకపోతే నిలబడే హక్కు ఉండదనేది యీ ఎమెండుమెంటు యొక్క ఉద్దేశ్యం. దీనిని సంపూర్ణంగా బలపరచవలసిందే. దీనితోపాటు చిన్న ఎమెండుమెంటు యీ ఉద్దేశ్యాన్ని మాత్రం పూర్తిగా బలపరచ దగింది. యీ బిల్లును బలపరుస్తూ తర్వాత ఎమెండుమెంటు సందర్భం వచ్చిన ప్పుడు చెబుతాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : ఈ బిల్లులో ఉండేటటువంటి ముఖ్యోద్దేశ్యంతో అభిప్రాయభేధంలేదు. కాని యిందులో ఒక విషయం గూఢంగా ఉంది. చాలా సీరియస్ యిస్యూ కూడా యిన్‌వాల్వ్ అయి ఉంది. అదేమిటంటే యీ పంచాయితీ బోర్డులకు, పంచాయితీ సమితులకు ఎలక్షన్స్ జరపరా? వైస్ ప్రసిడెంటుకు పవర్ యిస్తున్నారు. వారికి ఓటింగు హక్కు యిస్తున్నారు. వారికి యివ్వవలసిన అవసరం ఉంది. దీనిని మేము కాదనడం లేదు. దీనికి ఆర్డినెన్స్ తీసుకురావలసిన అవసరం లేదు. మంచికి, చెడ్డకు ఆర్డినెన్స్ తీసుకువచ్చేదానికి మీరు అలవాటు పడినారు. ఆ అలవాటు మీ పాలిటి గ్రహపాటుగా మారుతుంది. దానికి మీరే అనుభవించాలి. కాని యీనాడు రాష్ట్రంలో యెన్నో సంవత్సరాలుగా ఎలక్షన్స్ జరగకుండా అట్లాగే కానసాగుతోంది. ఈ ప్రభుత్వం వచ్చి సంవత్సరం అయి పోయింది. కొంతమంది ఎం. ఎల్. ఏలు అయి రాజీనామా యిచ్చినారు. కొంత మంది చైర్మన్‌లు అయి రాజీనామా యిచ్చినారు. కొన్ని కారణాల వల్ల ఖాళీలు యేర్పడినాయి. ఖాళీలు యేర్పడినటువంటి సమితులలో వెంటనే ఎలక్షన్స్ జరిపి ఎలక్టెడ్ ప్రసిడెంటులు వచ్చే దానికి ప్రభుత్వం యెన్నో చర్యలు తీసుకోవలసిన

అవసరం యెంతయినా ఉంది. మంత్రిగారు యీ బిల్లు తెచ్చినప్పుడు ఫలానా తేదీ లోపల సమితుల ఎలక్షన్స్ జరుపుతామని చెప్పవలసిన అవసరం ఉంది. కాని వారు చెప్పవచ్చు, సమితులే తీసివేస్తున్నాము కదా అని. మరి సమితినే తీసివేయడం కరక్ట్ అయితే సమితిలు పోవు. ఎందుకంటే టరమ్ యింకా రెండు సంవత్సరములకు పైగా ఉందని అన్నారు. అయితే రెండు సంవత్సరముల వరకు సమితులకు ఎలక్టెడ్ ప్రసిడెంటు లేకుండా కొన్ని సమితులలో మీరు నామినేట్ చేసిన వ్యక్తి వైస్ ప్రసిడెంటు ఉన్నారు. వారికి ఓటింగ్ పవర్ వస్తున్నది. నామినేట్ చేసిన వ్యక్తికి ఓటింగు పవర్ రావడం మంచి పద్ధతి కాదు. ప్రభుత్వం కేటగారికల్‌గా ఫలానా తేదీలలో సమితి యెన్నికలు జరుపుతామని చెప్పాలి. పంచాయితీ బోర్డు ప్రసిడెంట్లను తీసివేయడం జరిగింది. రాజీనామా చేయడం జరిగింది. సాధ్యమైనంతవరకు ఎలక్షన్స్ జరిపిస్తామని చెప్పడం అవసరం ఉంది. కొన్నిటికి పంచాయితీ బోర్డు ప్రసిడెంటు వరకు ఎలక్షన్స్ మొదలు పెట్టినారు.

(కుమారి కె. ప్రసూనా యిన్ ది చైర్)

నెల్లూరు జిల్లాలో మా కలక్టరుగారు ఒక బేచ్ ఆఫ్ పంచాయితీ బోర్డులకు యీ 29న, 30న డేటు పెట్టి ఎలక్షన్స్ ఎనౌన్స్ చేసినారు. ఆదేవిధంగా సమితులకు కూడా రాష్ట్రం వ్యాప్తంగా యెన్నికలు జరిపించండి. ఆ ఎన్నికలు జరిపేవరకు ఆటోమేటిక్‌గా వైస్ ప్రసిడెంట్స్‌కు ప్రసిడెంటు పవర్స్ ఎక్సర్‌సైజ్ చేయడం కొరకు ఆయనకు ఓటింగు ఉండాలంటే వ్యతిరేకించడం లేదు. కాని యెన్నికలు జరపకుండా వైస్ ప్రసిడెంటు మనకు అనుకూలంగా ఉంటాడు కనుక నామినేట్ చేసుకోవచ్చునని, ఆయనకు యీ పవర్స్ యివ్వడం మంచిది కాదు. మంత్రిగారు ఈ విషయం పైన ప్రభుత్వం తరపున ఒక స్పెసిఫిక్ వివరణ యివ్వాలి. ఆ విధంగా హామీ యివ్వకపోతే ప్రజాస్వామ్యానికి దెబ్బతీసే పద్ధతి అవుతుందని మనవిచేస్తున్నాను.

7-00 p. m.

శ్రీ కె. పి. రెడ్డెయ్య : అధ్యక్షా, ఈ పంచాయితీ సమితీస్, జిల్లా పరిషత్తు అమెండ్‌మెంట్ బిల్లు (బిల్ నెం. 41) దీని ముఖ్యోద్దేశము గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, వైస్ ప్రసిడెంటుకు పవర్స్ యివ్వడానికి కాదు. దీనికి ఈ పేరు పెట్టేదానికంటే, ఇక్కడ ఏమి చెప్పారంటే.....

శ్రీ శీలం సిద్దారెడ్డి :— అధ్యక్షా, ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ లేనపుడు ఎవరిని చేయాలనే విషయం ఓకటుంది. ప్రభుత్వపు నామినీ కెంపొరరీ ప్రెసిడెంటు

గాను, ఆయనకు అధికారాలు యివ్వాలని వుంది. మరి ప్రభుత్వము ఎందుకు నామినేట్ చేయాలి? ఒకవేళ ప్రెశిడెంటు సీజ్ అయితే జనరల్ ఎలక్షన్ కాబట్టి దానికి కొంత టైం యివ్వవచ్చు. వైస్ ప్రెశిడెంట్ ఫంక్షన్ చేస్తారు. వైస్ ప్రెశిడెంటు కూడా లేనపుడు, వైస్ ప్రెశిడెంటును ఎన్నుకోవడంలో యిబ్బంది ఏమీ లేదు. ఏ సమితిలో చూచినా 50, 60 మంది వుంటారు. ప్రభుత్వము రావాలని తనకు కావలసిన వారినే ఒక మనిషిని అక్కడ పెట్టాలని అనుకుంటేతప్ప, లేక పోతే ఫంక్షనింగులో పెద్ద చిక్కు ఏమీ కనిపించడం లేదు. నామినేషన్ వ్యవహారము ప్రెశిడెంటు లేనపుడు, వైస్ ప్రెశిడెంటుకున్నాయి. వైస్ ప్రెశిడెంటు కూడా లేనపుడు, ప్రభుత్వమే నామినేట్ చేయాలా? నేను దానికి అభ్యంతరం చెబుతున్నాను. ఎందుకు చేయాలి? ప్రభుత్వము చేయకుండా ఏర్పాటు చేయడానికి అవకాశముందికదా? ప్రెశిడెంటు పోస్టు కాళీ అయితే ఎన్నికలు జరగాలి కాబట్టి నోటిఫికేషన్ అవి ఇవి ఇవ్వడం వుండవచ్చునని అనుకొంటున్నాను. ప్రెశిడెంటు లేనపుడు వైస్ ప్రెశిడెంటు ఏ కారణంవల్లనైనా సీజ్ అయితే, 15 రోజులు అబ్సెంట్ అయితే, లేదా అశక్తతతో వుంటే, ఎవరిని పడితే వారిని వేయడంలో వున్న పద్ధతి ఏమిటి? ఇది చాలా ప్రమాదకరంగా వుంది. ప్రభుత్వము సదుద్దేశముతో ఇది చేస్తున్నా, ఎవరయినా దురుద్దేశముతో ఎక్స్‌ప్లాయిట్ చేయడానికి స్కోపు వుంది. 15 రోజులు అబ్సెంట్ అయినంత మాత్రంతోటి, ఆయన బదులు ప్రభుత్వము యింకొకరిని నామినేట్ చేసే పద్ధతి వుంటే, ఎవరయినా మీమీద ప్రశ్నలు వేయవచ్చు. అందువల్ల ప్రెశిడెంటు సీజ్ అయితే వైస్ ప్రెశిడెంటు ఫంక్షను చేస్తాడు. ఆయనకు అధికారముంది. వైస్ ప్రెశిడెంటు రూడా లేకపోతే కలెక్టరును 7 రోజుల లోపల నోటీసు యిచ్చిన ఎలెక్షను జరపమనండి. అంతేగాని, నామినేట్ చేసే పద్ధతి మంచిది కాదు. సమితులలో మహా వుంటే 50, 60 మంది వుంటారు. నోటీసు యిచ్చి, ఎలెక్షన్ జరుపుకోవడం పెద్ద యిబ్బంది ఏమీ కాదు. డెమొక్రాటిక్‌గా ఫంక్షన్ చేయాలంటే ఈ విధంగా ఫాలో కమ్మని కోరుతున్నాను.

శ్రీ కె. రామచంద్రరావు (పంచాయితీరాజ్ శాఖమంత్రి) : అధ్యక్షా, ఇది పంచాయితీ సమితి, జిల్లా పరిషత్తు సెక్షన్-4 కు సెక్షన్ 36 కు ఒక చిన్న ఎక్స్‌ప్లనేషన్‌లో కొద్ది మార్పు తప్ప పెద్ద అమెండ్‌మెంట్ ఏమీ కాదు. గ్రామ పంచాయతి సర్పంచ్ లేకపోతే ఉప సర్పంచి ఆ సమితిలో సర్పంచిగా నిర్వహించవలసిన

బాధ్యతలను సమితి సభ్యులుగా నిర్వహించడానికి స్టాండింగ్ కమిటీలలోగాని, జనరల్ బాడీలలోగాని, ఓటింగ్ చేయటానికి మాత్రం హక్కును కలిపిస్తూ, సెక్షన్ 4లో ఎక్స్‌ప్లెనేషన్ ఇవ్వబడింది. అదేమాదిరి సెక్షన్ 36లో జెడ్. పి. వచ్చినపుడు కూడా సమితి అధ్యక్షులు లేనపుడు వైస్ ప్రెసిడెంట్ గాని, వైస్ ప్రెసిడెంట్ లేకపోతే ప్రభుత్వము తరపున ఎవరినైనా ఎపాయింట్ చేసినట్లయితే ఆ వ్యక్తికి గాని ఎలెక్టెడ్ ప్రెసిడెంటుకున్న అన్ని అధికారాలు, ఓటింగ్ హక్కుతో సహా, ఈ వ్రతిపాదన సవరించబడింది. గౌరవ సభ్యులు చెప్పినవి అన్ని వచ్చేటట్లుగా ఈ సవరణ ప్రతిపాదించబడినది. గౌరవ సభ్యులు సూచించినట్లు వైస్ ప్రెసిడెంటుకు ఎన్నిక జరపవచ్చు కదా, దానికి ఏమీ అభ్యంతరము లేదుకదాయని గౌరవ సభ్యులు శీలం సిద్దారెడ్డిగారు సూచించారు. ప్రభుత్వము కూడా ఆదే ఆలోచన చేస్తున్నది. ఎనిమిది వారాల కోసమే క్రొత్త ప్రెసిడెంటును నామినేట్ చేయడం జరుగుచున్నది. ఎనిమిది వారాలలో వైస్ ప్రెసిడెంటును ఎలెక్ట్ చేయాలనేదే ప్రభుత్వము యొక్క ఉద్దేశము .... దానికి కావలసిన రూల్సుకు అమెండ్‌మెంట్స్ ఈ మధ్యనే జారీచేసి, ఆ ఉత్తరువులను కలెక్టర్లందరికి ఇస్యూ చేయడం జరిగింది. ప్రెసిడెంటు ఎన్నికకు కరువు పరిస్థితివల్ల మే ఆఖరివరకు పోస్ట్‌పోన్ చేయడం జరిగింది. దాని తరువాత వాటి ఎన్నికల గురించి ఆలోచన చేసేది ప్రభుత్వానికి వుంది. ఎన్నికలు జరువుతామనే వున్నారు. ఎక్కడ వేకెన్సీ వస్తే అక్కడ ఉప సర్పంచులు లేనిపరిస్థితులలో ఎలెక్షన్స్ పంచాయితీలు జరుపుతూనే వున్నారు. సమితి వైస్ ప్రెసిడెంటుకూడా అదేమాదిరిగా నామినేట్ చేసిన 8 వారాలలో ఎలెక్షన్ జరపగానే, సంబంధించిన అధికారులకు ఆదేశాలు యివ్వడం జరిగింది. ఆ మాదిరిగా ఆట్టువైపు ప్రభుత్వము ప్రయత్నం చేస్తున్నది. ప్రజా ప్రతినిధుల ద్వారానే కార్యక్రమాలు చేయాలనేది ప్రభుత్వవుద్దేశముతప్ప, ఎవరినో నామినేట్‌చేసి, కూర్చోపెట్టాలనేది ప్రభుత్వము యొక్క ఉద్దేశముకాదని మనవి చేస్తున్నాను. తప్పని పరిస్థితులలో నామినేట్ చేయవలసి వచ్చినపుడు, సరియైన సౌకర్యాలు కల్పించాలి, ఓటింగ్ హక్కు వుండాలనే ఉద్దేశముతో ఈ సవరణ చేశాము. కాబట్టి దీన్ని సహృదయంతో బలపరచాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఎలెక్షన్ సంగతి ఎమి? ఇదే కన్వీనియెంట్‌గా వుందని కొనసాగిస్తే ఇక చేసేది ఏమిటి?

శ్రీ కె. రామచంద్రరావు :— మేము మే వరకు ఎలక్షన్ పోస్ట్‌పోన్ చేయడం జరిగింది. తరువాత ఎన్నికలు పెట్టడానికి ఆలోచన చేస్తాము.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— మే తరువాత లొలకరింపులు పడతాయి. అవి పడితే మరల వర్షాలు అని ఏదో కారణం చెబుతారు. ఇప్పటికే 14 నెలలుగా లోకల్ బాడీస్‌కు మీరు ఎలెక్షన్స్ లేకుండా చేశారు. ఏ కారణంవల్లనైనా సరే ఈరోజు ఈ బిల్లు తెస్తున్నారు. ఇది ఎలాగైనా పాసపుతుంది. ఇపుడయినా

let there be a clear-cut announcement.

When are you going to conduct the elections to Panchayat Samithis? If you are really interested in conducting the elections, let the information be given.

ఎలెక్షన్ ఇంటెంటివ్ డేట్ చెప్పండి.

If you are really interested in conducting the elections, the date should be announced.

ఎలెక్షన్ పెట్టే ఉద్దేశముందని మీరు అంటున్నారు. వుద్దేశముంది గాని, జరగడంలేదు. డేట్ చెప్పండి ముందుగా.

శ్రీ కె. రామచంద్రరావు :— ఎన్నికల ఓటర్స్ లిస్టు సవరణ జరుగుతూ వుంది. దాని తరువాత ఎన్నికలు జరిపే ప్రతిపాదన ప్రభుత్వము జరుపుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— జనరల్ బాడీలో మీరు ఓటింగ్ అధికారము ఇస్తున్నారు. అట్లాగే స్టాండింగ్ కమిటీలలో కూడా, ఆ ప్రెసిడెంట్ ఆటోమాటిక్‌గా మెంబరు అయ్యేటట్లు చూడండి. జెడ్. పి. స్టాండింగ్ కమిటీ గాని, సమితి స్టాండింగ్ కమిటీ గాని, ఒరిజినల్ ప్రెసిడెంటు వున్నటువంటి కమిటి ఏదయినా వుంటే దానిలో ఇతనికి ఆటోమాటిక్‌గా మెంబర్‌షిప్ వస్తుందని, ఈ హక్కులు వస్తాయని పెట్టండి. ఈ సవరణను కాస్త పొడిగించండని అడుగుతున్నాను.

శ్రీ కె. రామచంద్రరావు :— స్టాండింగ్ కమిటీకి క్యాజువల్ వేకెన్సీని నింపడానికి వేరే పద్ధతి వుంది కదా.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఖాళీలు కాదు నేను అడిగేది. ఇదివరకు ఒరిజినల్ ప్రెసిడెంట్ ఎవరయితే వున్నారో, ఆయన ఎన్నుకోబడ్డారు. దానికి ఇతను అచెండ్ అవడానికి ఇబ్బంది ఏముంది? ఒకసారి సర్పంచి పెలవుమీద వెళ్ళవచ్చు, లేదా జబ్బు పడవచ్చు, ఇదొక సందర్భమే కాదు, ఖాళీ అయిన సందర్భాలే కాకుండా జబ్బుపడినపుడు 5—6 మాసాలు పని చేయకపోవచ్చు సర్పంచి గాని ప్రెసిడెంటు

గాని. అటువంటి సందర్భాలలో ఒరిజినల్ సర్పంచ్ గాని, ప్రెసిడెంటు గాని ఏ కమిటీలలో నెంబరుగా వున్నాడో ఆ కమిటీలలో కూడా ఇతను ఆక్ట్ చేయటానికి అర్హత పుండేవిధంగా ఈ చిన్న అమెండ్‌మెంట్‌ని పెంచండని నేను అమెండ్‌మెంట్‌ని యిచ్చాను.

(మిస్టర్ స్పీకర్ ఇన్ ది చైర్)

Mr. Speaker : The qucstion is :

This House disapproves the Andhra Pradesh Panchayat Samithis and Zilla parishads (Fourth Amendment) Ordinance' 1983 (Andhra Pradesh Ordinance No. 27 of 1983)' promulgated by the Governor on 26th November, 1983."

(Pause)

The Statutory Resolution was negatived.

Mr. Speaker : The question is :

"That the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Second Amendment) Bill. 1983 be taken into consideration."

The Motion was adopted. and the Bill was considered

CLAUSE-2

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— దేనిలో అయితే సర్పంచ్ సభ్యుడుగా వుంటారో అదే హక్కుగా వుంటుంది. ఆ మాటను చేర్చండని కోరుతున్నాను.

శ్రీ కె. రామచంద్రరావు:— స్టాండింగ్ కమిటీకి క్యాజువల్ ఎలెక్షన్‌కు వేరే పద్ధతి వుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— దానిలో ఎలెక్షన్‌లో నిలబడడానికి హక్కు లేదని చెప్పారు. జనరల్ బాడీ మీటింగునకు, స్టాండింగ్ కమిటీకి అటెండ్ అవడానికి ఇబ్బంది ఏముంది?

శ్రీ కె. రామచంద్రరావు:— దానికేమీ అభ్యంతరము లేదు.

Mr. Speaker : The question is :

"In the explantion to clause 2' after the words "Vote at all meetings of the Panchayat Samithi" insert the words "and its standing committees in which the concerned Sarpanch is already a member."

(Passed)

(Pause)

The amendment was carried.

Mr. Speaker : The question is:

"That clause 2 as amended do stand part of the Bill,"

(Pause)

The Motion was adopted and clause 2as amended was added to the Bill."

CLAUSE - 3

శ్రీ ఎన్. రాఘవరెడ్డి: ఎలక్షన్ కాదు. దీనిలో కూడా ఎలక్షన్‌లో నిలబడానికి హక్కు లేదని చెప్పారు. కాని యిదివరకు మెంబరు అయి ఉన్నవాడు 6 మాసములు సెలవు పెడితే ఆ శలవు పెట్టిన కాలంలో జనరల్ బాడీకి అటెండు అయిన వాడిని కూడా స్టాండింగు కమిటీకి కూడా అటెండు అవడానికి హక్కు ఉండడంలో అభ్యంతరం ఏమి ఉంది? అందువల్ల మంత్రిగారు దీనిని యాక్సెప్ట్ చేయవచ్చును.

శ్రీ కరణం రామచంద్రరావు: అభ్యంతరం ఏమీ లేదు అది ఒప్పుకోవచ్చును.

Mr. Speaker : The question is:

In the explanation to clause 3 after the words "Vote at all meetings of the Zilla Parishads" insert the words "and its standing Committees in which the concerned president is already a Member."

(Pause)

and the amendment was carried.

Mr. Speaker: The question is:

"In clause 3, for "clause (ii)" substitute clause (i)"

(Pause)

The amendment was carried.

Mr. Speaker: The question is:

"That Clause 3 as amended do stand part of the Bill "

(Pause)

The Motion was adopted and Clause 3 as amended was added to the Bill.

The Andhra Pradesh Panchyat Samithis and Zilla Parishads (Second Amendment) Bill, 1983.
(L. A. Bill No 41 of 1983.)

(Passed)

NEW CLAUSE 4

Mr. Speaker: The question is :

"After clause 3, add the following:-

4. The Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Fourth Amendment) Ordinance, 1983 is hereby repealed."

(Pause)

The amendment was carried

Mr Speaker : The question is :

"That clause 4 as amended do stand part of the Bill.

(Pause)

The motion was adopted and New clause 4 was added to the Bill.

CLAUSE 1

Mr. Speaker: The question is :

"In sub-clause (1) of clause 1, for "1983", substitute "1984"

(Pause)

The amendment was carried.

Mr. Speaker : The question is:

"That clause 1 as amended do stand part of the Bill."

(Pause)

The motion was adopted and the clause 1 as amended was added to the Bill.

ENACTING FORMULA

Mr. Speaker : The question is :

"Enacting Formula for "Thirty fourth year" substitute "Thirty fifth year."

(Pause)

The amendment was carried.

Mr. Speaker : The question is :

"That the Enacting Formula as amended do stand part of the Bill."

(Pause)

The motion was adopted and the Enacting Formula as amended was added to the Bill.

LONG TITLE

Mr. Speaker ; The question is :

"That the Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and the Long title was added to the Bill

Sri K. Rama Chandra Rao : Sir, I beg to move :

"That the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (second Amendment) Bill, 1983 be passed."

Mr. Speaker : Motion moved.

The question is ;

"That the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Second Amendment) Bill, 1983 be passed;"

(Pause)

The Motion was adopted and the Bill was passed.

STATUTORY RESOLUTION ;

re: Disapproving the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Third Amendment) Ordinance, 1983 (Andhra Pradesh Ordinance No: 26 of 1983), promulgated by the Governor on 22nd November, 1983.

Sri N. Raghava Reddy : Sir, I begto move :

"This House disapproves the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Third Amendment) Ordinance' 1983 (Andhra Pradesh Ordinance No. 26 of 1983) promulgated by the Governor on 22nd November, 1983."

Mr Speaker : Statutory Resolution moved:

GOVERNMENT BILL :
The Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1984.

Sri K Ramachandra Rao : Sir, I beg to move :

"That the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1984 be taken into consideration."

Mr. Speaker : Motion moved

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఈ ఆర్డినెన్సును ఏ విధంగా బిల్లు రూపంలో తెచ్చారో అది యీ ప్రభుత్వానికి అప్రతిష్టా కరంగా తయారు అయింది. మీరు అంతకుముందు 5/3 వంతులుగా ఉన్నటువంటి జిల్లాపరిషత్తు సమితి ప్రసిడెంట్లను అవిస్వాస తీర్మానం పెట్టే దానికి సవరించి సింగిల్ మెజారిటీ చాలు అని చెప్పినపుడు మీరు మోర్ డెమొక్రటిక్‌గా చేశారనుకున్నాము: కాని మరల యీ కక్కుర్తి ఎందుకు వచ్చింది. మీరు ఒక్క జిల్లా పరిషత్తును కాపాడుకోవడానికి ప్రయత్నించకపోతే ఏమి యిబ్బంది వస్తుంది? ఒక జిల్లా పరిషత్తు యితరులలితిలో ఉంటే దానిని భరించలేనిపరిస్థితి ఎందుకువచ్చింది. ఇట్లా ఒకజిల్లా పరిషత్తును కాపాడుకోవడానికి ప్రజాస్వామ్య సూత్రాలకు తిలోదకాలు యిచ్చేట్లు ఎందుకు యీ స్థితికి దిగజారుతున్నారు. అవిశ్వాసతీర్మానం 6 మాసాలకు పెట్టవచ్చని చెప్పి మరల యిప్పుడు ఒక వీడాదికి సవరిస్తున్నారు. మీరు యీ 6 మాసాలు ఏమైనా తెచ్చుకోగలిగారా? లేకపోతే తిరిగి అదే పరిస్థితి ఉంటే యిప్పుడు ఎట్లాగు రక్షించుకుంటారు? ఏదో కడుక్కోబోయి మరల యింత బురద జల్లుకోవడంగా అవుతుంది కాబట్టి యిటువంటి పనులు చేయకూడదని యీ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దీనివల్ల మీరు అప్రతిష్టపాలు అవవచ్చును. కాంగ్రెసేతర ప్రభుత్వం కూడా కాంగ్రెసు ప్రభుత్వం అడుగు జాడలలో పోయింది అనిపించుకుంటున్నారు. కాంగ్రెసువారు తప్ప పరిపాలన యితరులకు పరిపాలన చేతకాదని వారు చెప్పే మాటలను మీరు రుజువుచేసుకుంటున్నారు. అట్లా కాదని యీ కాంగ్రెసేతర ప్రభుత్వం రుజువుచేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. కాంగ్రెసువారు నడిచే త్రోవలో యీ ప్రభుత్వం నడవకూడదు. ఈ ఆర్డినెన్సును ఉపసంహరించుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఎం. వెంకయ్యనాయుడు :— ఈ ఆర్డినెన్సు దాని నేచురల్ కోర్సులో లాప్స్ కానివ్వడమే మంచిది. మరల సభ ముందుకు దీనిని తీసుకువచ్చి మంత్రిగారు దీనిని ఆమోదించమని కోరడం ఆత్మహత్యా సదృశమే అవుతుంది. నిజంగా ఒక సారి వారి పార్టీ నాయకులు వారు చెప్పిన మాటలతో గత పర్యాయము సింపుల్ మెజారిటీ తెచ్చినపుడు చేసిన ఉపన్యాసాలు గుర్తుచేసుకోవాలని కోరుతున్నాను. ఆ రోజు చేసినవర్ధతి ఘంచిదే కాని వ్యక్తులకోసం చట్టాలు మారకూడదు.

1975 సంవత్సరంలో అలహాదాదు హైకోర్టు తీర్పుయిస్తే ఆ కోర్టు ఆర్డరును నల్లపై చేయాలని ఒకచట్టాన్ని చేసారు. ఆ ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తే ఒక ఎమర్జన్సీపెట్టారు. బొంబాయి హైకోర్టు దరిమిలా యిచ్చిన తీర్పువల్ల సుప్రీంకోర్టు రెజిస్లేషన్‌ను పబ్లిక్ సర్వెంటు కాదుకాబట్టి ఎవరైనా ప్రాసిక్యూషన్‌చేయవచ్చు. ఆయనకు స్టేట్ పర్మిషన్ అవసరం లేదంటే ఆ వ్యక్తిని తప్పించడం కోసం ఓ చట్టం లేపడానికి ప్రయత్నం చేస్తూ ఢిల్లీనుంచి బొంబాయివరకు హంగామా జరుగుతూ ఉంటే ప్రజలు చీతరించుకున్నారు. పత్రికలు చీతరించుకున్నాయి. ఈ సింపుల్ మెజారిటీ పెట్టినపుడు మేము ఏమి చెప్పామంటే, మిత్రులు రాఘవరెడ్డిగారు,మిగతా పార్టీవారు దానిని సమర్థించినా మేము వ్యతిరేకిస్తూ ఏమి చెప్పామంటే యీ సింపుల్ మెజారిటీ వెడితే మనం యీ వేళ ఇన్ రియాలిటీ దీనిని వర్తింపచేస్తున్నపుడు గాలిలో ఆలోచించకూడదన్నాము. సమితి, జిల్లాపరిషత్తులు ఎట్లాగు తయారయాయంటే ఆయ్యో హరి. అయ్యో రామ అంటూ ప్రసిడెంట్లను మార్చుకుంటున్నారు. వారికి అంతకంటే చేసే పనులు లేవు. అధికారాలు కూడా ఏమీ లేవు. ఎవరు అయినా వారి యిష్టము వచ్చిన వారిని ట్రాన్సఫర్ చేయకపోతే వారిని దించేసి గ్రూపులు కొత్తగా తయారయిపోయి యీ లోకల్ బాడీలలో మెంటల్ పీస్ లేకుండా కంటిన్యుయిటీ ఆఫ్ తింకిగు లేకుండా, తాట్ లేకుండా వర్కింగు లేకుండా యీ ప్రెసిడెంట్లను డీస్టెబిలైజ్ చేసే ప్రయత్నం జరుగుతున్నది. ఇట్లా జరగడం మంచిది కాదు. తాత్కాలికంగా ఒకరిద్దరిని దించడానికి యీ సింగిల్ మెజారిటీ ఉపయోగపడవచ్చును గాని తరువాత యిదే ప్రమాదం తెస్తుందయ్యా అంటే ఆనాడు ప్రజాస్వామ్యంలో ప్రజల విశ్వాసం కోల్పోయిన తరువాత ఒక్కరోజుకూడా ఏ ఒక్క మనిషినికూడా అతను ప్రజలయొక్క కాన్ఫిడెన్సును కోల్పోతే కంటిన్యూ చేయమని చెప్పారు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : ప్రజాస్వామ్యాన్ని మనకన్నా ప్రాక్టికల్‌గా నడిచేట్లుగా తయారు చేస్తున్నారని అనుకున్నాము. మేము వ్యతిరేకించినా కూడా ప్రభుత్వం తీర్మానం పాస్ చేశారు. ఇవాళ క్లారిఫికేషన్ ఇస్తున్నారు. కిషన్‌రావు గారి వంటి లీగల్ ఎక్స్‌పర్ట్ దీనికేమి సమాధానం చెబుతారో బహుశా వారు అనవచ్చును. ఏమంటే చైర్మన్‌గారు కొద్దికాలం అయినా పదవిలో లేకపోతే ఎట్లా? ఆయన అలోచించాలి కదా? కార్యక్రమాలను నిర్ణయించుకోవాలి కదా? లేకపోతే లోకల్ బాడీస్ పనిచేయవు కదా? అందుకే కొంతకాలం అయినా ఇవ్వాలని ఆరు నెలల్లోవలే అంటే డిస్టెబిలైజేషన్ మూవ్ చేస్తే, టాప్లింగ్ ఏదైతే ఉందో అది మంచిది కాదు. దానిని అరికట్టడానికి సంవత్సరం పొడిగించామని అనవచ్చును.

శ్రీ ఎం. కిషన్‌రావు : నేను అనబోయే విషయం వెంకయ్యనాయుడుగారు ఊహించారు.

శ్రీ వి. హెచ్. జంగారెడ్డి (శ్యాంపేట) :— కిషన్‌రావు గారు ఏమంటారో మాకు తెలుసు.

శ్రీ కె. జానారెడ్డి:— వెంకయ్యనాయుడుగారు ఊహించి చెబుతున్నారు. అంటే వారు కూడా గవర్నమెంటుకు వస్తే చెప్పే విధంగా, చెబుతున్నారని అనుకోవలసి వస్తోంది. ప్రభుత్వం తరపున వచ్చే జవాబు సైకలాజికల్‌గా ఊహించినారు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— ఎవరి సైకాలజీ ఎట్లా ఉంటుందో, ఎట్లా పని చేస్తుందో అనేది జనం చూస్తారు. నేను చెప్పక్కర లేదు. నేను ప్రభుత్వానికి వస్తే, ఇటువంటి పరిస్థితే వచ్చేట్లయితే, నాకా దౌర్భాగ్యం అక్కరలేదు. కేవలం ఒక వ్యక్తిని రక్షించడానికి, పదవిని కొనసాగించుకోడానికి, ప్రజాస్వామ్యాన్ని కాలరాచే దౌర్భాగ్యం నాకు కానీ మా పార్టీకి కానీ లేదు. ఉన్నవారు ఫలితం అనుభవించవలసిందే. ఈ రోజు మనం సామెతలు చెబుతున్నాము. "చెప్పేవి శ్రీరంగనీతులు, దూరేవి దొమ్మరి గుడిసెలు" అనే రకంగా ఉంటుంది ఒకప్రక్క సిద్ధాంతాలు వల్లిస్తూ, ఇంతోప్రక్క ఇటువంటి పనులు చేస్తుంటే, దీనిని ఏ విధంగా సమన్వయం చేసుకుని ప్రజలకు సమాధానం చెబుతారు? అరోజు మేము చెప్పిన మాట నిజమే. అప్పుడే ఈ ప్రభుత్వం సింపుల్ మెజారిటీ తీసేసి, 3/5 మెజారిటీకే ఒప్పుకుంటే, ఆ తరువాత ఆరు నెలలు కాదు 1 సంవత్సరం ఉండాలని పెట్టినా మోరల్ రైట్ ఉండేది. మేము కూడా సపోర్టు చేసి ఉండేవారము.

I have no hesitation to say that the President of the Panchayat Samithi or the Zilla Parishad do not have any time to think and act for the welfare measures of the people.

Even for a single day, the persons should not be allowed in the office, the moment, they lost the confidence.

కానీ ఆది చేయకుండా అక్కడ వచ్చినవ్వడు మెజారిటి పోతే ఒక్క నిమిషం కూడా ఉండకూడదు. ఇక్కడ మన పార్టీ వారికి ఇబ్బంది కనుక చట్టం తీసుకు వచ్చే....

పద్దతి సమంజసం కాదు. ఇది తప్పులలో కెల్లా పెద్ద తప్పు. మాయని మచ్చ. దీనిని తుడిచేయాలంటే ఒకటే మార్గము. ఈ ఆర్డినెన్సును దాని చావు దానిని చావనీయండి. మళ్ళీ దానికి ప్రాణంపోసి క్రొత్త చట్టం తేవడానికి ప్రయత్నం

అక్కరలేదు. లాస్ట్ మూవ్‌మెంట్‌లో కౌన్సిల్ మెంబర్స్‌ను, మెంబర్స్‌గా చేసి, విశాఖపట్టణం మునిసిపల్ కార్పొరేషన్‌కు కనీసం 50 శాతం రాకపోతే వోటింగ్ జరగరాదనే చట్టం తెచ్చి, అవతలి వాడు అధికారంలోకి రాకుండా చేయాలనే సిద్ధాంతం మంచిదికాదు. ప్రజాస్వామ్యం పేరులో ఈ ప్రభుత్వం చేయడం మంచి పద్ధతి ఏ మాత్రం కాదు. బొరపాటు చేశారు. జిల్లా పరిషద్‌లు ఏమపుతాయోననే వార్తలు పత్రికలలో వచ్చాయి. మునిసిపాలిటీలలో, జిల్లాపరిషద్‌లలో పదవుల కోసం కక్కుర్తి పడడంవల్ల, పార్టీలలో ఉండే లేడాలేమిటి? కాంగ్రెసునే కొన సాగిస్తే సరిపోదా? అందరూ కలసి అక్కడే త్రివేణి సంగమంలాగా తలా ఒక పదవి పంచుకోకూడదా? ఆ కార్యక్రమానికి అడ్డుకట్ట వేసి, క్రొత్త సంస్కృతిని ప్రవేశపెడతామని అన్న ఈ ప్రభుత్వం, పాత సంస్కృతిలో భాగంగా ఈ దురద ఎందుకు అంటించుకుంటారు?

If the Government is serious and sincere and if the T D P. is committed to its election manifesto and the programmes, let them withdraw this Bill.

ఇది చెడ్డ బిల్లు. మంచిది కాదు. ఇప్పటికైనా సరే మించిపోలేదు. కరణం రామచంద్రరావు గారు మంచివారు. పేరు ముందు కరణం ఉంటే భయపడ్డాము కానీ ఇప్పుడా భయం కూడా లేదు. ఎందుకంటే కరణాలే ఇప్పుడు లేరు. వారు విషయం అర్థం చేసుకుని, ఆలోచించాలి. తప్పులు ఎవరైనా చేయవచ్చును. కానీ చేసినతప్పును హుందాగా అంగీకరిస్తే గొప్పదనం ఉంటుంది. కనుక బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. దాని అవసరం ఇప్పుడు లేదు. మళ్ళీ అవసరం వస్తే 1 సంవత్సరం కాదు రెండు సంవత్సరాలు పెంచుకోవాలి. సిద్ధారెడ్డి గారు ఇప్పుడే అదీ చేయచ్చు, మళ్ళీ ఆర్డినెన్సు ఎందుకు అంటున్నారు. ఇటువంటి సందర్భాలలో వారి సలహా అడగండి చెబుతారు.

శ్రీ కె. పి. రెడ్డెయ్య:— అధ్యక్ష, వెంకయ్యనాయుడు గారు ఎంత చిలక పలుకులు వల్లించినా, మేకతోలు కప్పుకుని, ప్రజానీకాన్ని మభ్య పెట్టాలని చూసినా దాగదు. వారికి ఒక విషయం చెబుతాను. ఇప్పుడున్న వీరి బి. జె. పి. పార్టీ వారే, సెంట్రల్ గవర్నమెంటులో కాంగ్రెసు పాలన ఉన్నప్పుడు ఫెడరల్ సిస్టాన్ని ఏ విధంగా రాజ్యాంగంలో రూపొందించిన విధంగా నడుచుకోవడానికి కాంగ్రెసు పార్టీ, మా నాయకులు శ్రీమతి ఇందిరాగాంధి ఏ విధంగా చేసింది వారికి ఒకసారి గుర్తు చేస్తున్నాను. పంచాయతీరాజ్ మంత్రిగారికి ఒక విషయం చెబుతున్నాను. కృష్ణా జిల్లా, నుంకర సత్యనారాయణరావుగారి రక్షణార్థం ఈ ఆర్డినెన్సు వచ్చిందంటే

బాలా బాగుండేది. ఈ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఏ రకంగా అవలంభిస్తున్నారనే దానికి ఒక ఉదాహరణ. తమ ఎలక్షన్ ప్రచారంలో కానీ తమ ఉపన్యాసాలలో కానీ, సంవత్సర పరిపాలనలో కానీ, చైతన్య రథ యాత్రలలో కాని ఎన్నో విషయాలు చెప్పారు. అందులో ఒకటి రాజకీయ వ్యభిచారం చేయమనని, అంత కంటే అనర్థమైన మాట ఉంటే నేను ఈ సందర్భంలో వాడి ఉందును. లేదు. తెలుగుదేశంకు ఆ రోజు మెజారిటీలేదు. కనుక మెజారిటీ కోసంచేశారు. ఇప్పుడు మెజారిటీ ఉంది కనుక ఈ పని చేస్తున్నారు. కానీ ఈ నాడు మా పార్టీ కానీ మా నాయకులు కానీ బెంగాల్, కర్ణాటక, అస్సాం, మొదలైన చోట్ల ఏవిధంగా అనుమతి ఇచ్చి, చక్కగా ఈ ఫెడరల్ సిస్టం నడవడానికి తోడ్పడుతున్నారో తెలిసిందే. ఒక్క పంచాయతీ బోర్డు మెంబరుగాకూడా ఎలక్ట్ కాలేని ఒకవ్యక్తి కోసం, మెజారిటీ లేకపోవడం అటుంచి, నేను అదే నియోజక వర్గంలో నిలబడినప్పుడు ఈ సత్యనారాయణ, వడ్డే శోభనాద్రీశ్వరరావు గారలే రంగులు పూసుకుని, హరికథలు చెప్పే వ్యక్తి మీనకు ముఖ్యమంత్రి అని తట్టిన సందర్భాలున్నాయి. అటువంటి వారికే అవకాశం కల్పించాలని చూస్తున్నారు. దీని వలనే తెలుస్తున్నది, ఈ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం మీద ఎంత నమ్మకం ఉందో అనే విషయం. పత్రికాస్వాతంత్ర్యాన్ని హరించే ప్రయత్నం చేస్తున్నారు. లాయర్లమీద దౌర్జన్య కాండలు జరుగుతున్నాయి. కానీ మాపార్టీ ఏనాడు ఇటువంటి వాటికి పాల్పడలేదు. అన్నీ గమనించే మేము అనాడు 3/5 మెజారిటీ పెట్టాము. సింగిల్ ఓటు మెజారిటీ అనర్థదాయకం. ప్రతి వారు చైర్మన్‌ను, సమితీ ప్రెసిడెంటును బ్లాక్ మెయిలింగ్ చేస్తారు. కనుక అభివృద్ధి కార్యక్రమాలలో, ప్రజాహిత కార్యక్రమాలలో అమలుకు ఏ వ్యక్తి ఎంత గొప్పవాడైనా కానీ చేయలేడు. అప్పటి మా ముఖ్యమంత్రి గారు ఈ కారణం చేతనే 3/5 మెజారిటీ ఉండాలని పెట్టడం జరిగింది.

ఇప్పుడు మీరు సింగిల్ ఓటు మెజారిటీ తీసుకువచ్చామంటున్నారు. స్టెబిలిటి వుండదంటే అజ్ఞానంగా మిత్ర పక్షాలు గాని అధికార పక్షము గాని ఏ విధంగా సమర్థిస్తున్నదో అర్థంగాకుండా వుంది. ఒకప్పుడు మా పార్టీలో వున్న స్వర్గీయ కుమారమంగళం గారు కొన్ని ప్రొగ్రెసివ్ మెజర్సు సూచించినప్పుడు మా నాయకురాలు శ్రీమతి గాంధీగారు డిల్డ్ ఫ్యూడల్ వ్యవస్థలో తయారైనటువంటి నిబంధనల మూలంగా అటంకాలు వస్తున్నాయని వాటిని మార్చి సీనియారిటిని బేసిస్‌గా కాకుండా ఆర్హతనుబట్టి సుప్రీంకోర్టు జడ్జీలుగా వేయాలన్నప్పుడు వీరందరు ఏడుస్తూ అటంకాలు కలగజేసిన విషయం ప్రపంచానికి తెలుసు. ప్రజలకు మీరు ఏడుస్తూ వాగ్దానాలు

చేశారు, ప్రజలు మీరు చెప్పినవి నమ్మి యివ్వడు చాలా ఆలోచనలో పడి మీకు తగిన సమయములో చక్కటి బుద్ధి చెప్పడానికి రెడీగా వున్నారని హెచ్చరిస్తున్నాను. ఒక విషయం మీ దృష్టికి తెస్తున్నాను. ముఖ్యమంత్రిగారి జిల్లా అవడం మూలంగా ఆ చైర్మన్‌ను ప్రొటెక్ట్ చేయాలని చూస్తున్నారు. ఆ చెర్మన్ చేసే ఘోరకృత్యాలు గాని అవినీతికర పనులు గాని వుద్యోగుల నుండి లంచాలు తీసుకోవడంగాని, తద్వారా టార్చర్ చేయడం గాని ప్రతికా ముఖంగా అనేక ఫోరమ్స్ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది.

Mr' Speaker :- Please don,t go into indivdual details and allegations, You do confine to the subject, Don't make any personal allegations - whether relevant or irrelevent.

శ్రీ కె. వి. రెడ్డయ్య :— బిల్లు వుద్దేశమే చెబుతున్నాను. ఎందుకుతెచ్చారో చెబుతున్నాను. మీరు ఒక వ్యక్తికొరకు పంచాయతీ బోర్డు మెంబరుగాకూడ రానటువంటి వ్యక్తికొరకు ఆర్డినెన్స్ తీసుకువచ్చారు. మొత్తం ఆంధ్ర రాష్ట్ర అడ్మినిస్ట్రేషనులో మార్పుతెస్తూ - ఒక బీదవాడు రాజ్యాంగ రక్షణ కల్పించ బడినాడు. ఒక ఐ. ఎ. ఏస్. ఆఫీసరు, హరిజనుడు, అయన యింట్లో జరిగిన చిన్న పొరపాటుకు మీ ముఖ్యమంత్రిగారు ఆయనను నస్పెండు చేశారు.

మిస్టరు స్పీకరు :— దానికి దీనికి సంబంధం ఏమిటి?

శ్రీ కె. వి. రెడ్డయ్య :— అటువంటి విషయములో రక్షణ యివ్వడంలేదు. పెట్టుబడిదారీ నియంతృత్వముతో యీ వ్యక్తికొరకు యీ ఆర్డినెన్సును తీసుకు రావడాన్ని ఏ విధంగా సమర్థించుకుంటున్నారు. మీరు ముందు ముందు ప్రజా స్వామ్యాన్ని రక్షిస్తారా అని ప్రశ్నిస్తున్నాను. మొన్నకూడ చెప్పడం జరిగింది. ఎ. వి. రావుపైన యింతవరకు పోలీసు కంప్లైంటు రిజిస్టరుకాలేదు. కేసు రిజిస్టరు కాలేదు. అయినాకూడవారందరు వచ్చి మాకేమి తేడాలేదు. పువసంహరించు కుంటున్నాము అనే పరిస్థితులలో రాజ్యాంగం వారికి స్పెషల్ హక్కు యిచ్చి నప్పుడు యుపకుడైన ఐ. ఏ. ఎస్. ఆఫీసరుకు రక్షణ కల్పించలేని ఈ నియంతృత్వ హ్యూడల్ ప్రభుత్వం యిలాంటి లంచగొండులకొరకు ఆర్డినెన్సు ద్వారా ఎక్స్ పేస్టవ్ యిచ్చేటటువంటి రాజకీయ వ్యభిచారం చేయడం మంచిదికాదు. తగిన సమయంలో మీకు శాస్తి జరుగుతుందని చెబుతున్నాను. కృష్ణా జిల్లాలో రెఫరెండం పెట్ట మనండి. తెలుస్తుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ యం. వెంకయ్యనాయుడు : రెడ్డయ్యగారు చెప్పిన పదాలకు సమాధానం చెప్పవలసిన అవసరంలేదు, ప్రోగ్రెసివ్ కేపిటలిజం, సోషలిజం, సూడో యిదంతా మాట్లాడుతున్నారు. దాని గురించి కాదు. He is confusing himself and trying to confuse others also.

బి. జె. పి. మిత్ర పక్షాలవారు స్పష్టంగా యీ యిస్యూను వ్యతిరేకిస్తూ వుంటే వారు ఏదో చెబుతున్నారు. రెడ్డయ్యగారికి ఒక మాట చెబుతాను. ఇంటికి వెళ్ళి ఆత్మ విమర్శ చేసుకోండి. ఇవాళ సుంకర సత్యనారాయణగారు కృష్ణా జిల్లాలో జిల్లాపరిషత్తు చైర్మన్ అయినారంటే మీ సపోర్టుతో కాదా? మీ ఓట్లతో చైర్మన్ అయినాడు, కొనసాగుతున్నాడు. మీరు సిగ్గు లేకుండా మీ పార్టీలో చేర్చుకుంటున్నారు రేపు. You are going to upheld the same people or authority and why do you criticise the people who are opposing the Bill? I am opposing the Bill You are not supporting me also.

శ్రీ యం. రామకృష్ణారావు : అధ్యక్ష, ఇప్పుడు తెచ్చిన బిల్లు కాలం ముగిసిపోయింది. ఇది అనవసరం. ఒక జిల్లా పరిషత్తు చైర్మన్‌ను కాపాడటానికి తీసుకువచ్చిన బిల్లు యిది, వాస్తవంగా తెలుగుదేశము ప్రభుత్వానికి డెమొక్రసీ మీద ఎమాత్రం విశ్వాసం వుందో దీని వల్ల తెలుస్తున్నది. ఖమ్మం జిల్లా పరిషత్తు విషయములో మంత్రి కరణం రామచంద్రరావుగారికి వదివాల్సు రిప్రజంట్ చేశాను. ఖమ్మం జిల్లాపరిషత్తును కాపాడుకోటానికి కాంగ్రెస్ నాయకులు యితర జిల్లాలనుండి రాజ్యసభనుండి మరి యం ఎల్. సి. లను 15 మందిని అప్ట్ చేసి మెజార్టీ లేకున్నా ఆ జిల్లాపరిషత్తును నిలబెట్టుకోడానికి వారు చేసిన ప్రయత్నాలు తెలుసు. హైకోర్టు కూడ యిట్లా అప్ట్ చేసుకోవడం అన్యాయమని తీర్పు చెబితే దానికి వ్యతిరేకంగా ఆనాడున్న కాంగ్రెస్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో అపీలు చేసింది. మీ తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ అపీలును విత్‌డ్రా చేసుకోండి అని పంచాయతీరాజ్ మినిష్టరు గారిని అడిగాను. కాని తెలుగుదేశంవారు ప్రెసిడెంటుగా ఎట్లాగూ రారని తెలుగుదేశానికి అక్కడ బలం లేదని సుప్రీంకోర్టులో విత్‌డ్రా చేసుకోడానికి ఒప్పుకోలేదు. కాని యిక్కడ ఆరు నెలలు వున్నదానిని సంపత్సరం చేసి నిలబెట్టుకోడానికి ప్రయత్నము చేస్తున్నారు. ఖమ్మం జిల్లాపరిషత్తును నిలబెట్టుకొని కాంగ్రెస్‌వారు ఏమైనారు? ఎన్ని నాటకాలు ఆడినా కాంగ్రెస్ నిలవలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం పోయింది, మరికృష్ణా జిల్లా పరిషత్తును నిలబెట్టుకోడానికి తెలుగు దేశము ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ఇదివరలో జరిగిన వుదాహరణలు వున్నప్పుడు కక్కుర్తిపడి యిలాంటి బిల్లులు తీసుకురావడం ప్రజాస్వామ్య విరుద్ధమని, తీసుకురావడం మంచిది కాదని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి : అధ్యక్షా, రామకృష్ణారావుగారు పెద్దవారు. వారు ఏదో చెప్పారు. పోతే 3/5 నుండి 1/2 కు చేస్తూవుంటే ఎందుకు చేస్తున్నారో అనుమానముతో జరిగే వ్యవహారం 3/5 కు 1/2 కు పెద్ద చేధం ఏమీలేదు. మాటి మాటికి మార్చడం కంటే స్టాండర్డు పెట్టి వుంచడం మంచిదని చెబితే మెజారిటీ లేకుండా బడ్జెటు ఎట్లా నడుపుతారు అనే వాదం అప్పుడు పెట్టారు, నిజమే అనుకున్నాము. ఇప్పుడు ఒక రోజు కాదు. సంవత్సరం అంటున్నారు ఒక రోజు నడవని జిల్లా పరిషత్తు మేము చేసిని అమెండుమెంటు ప్రకారం మరి యిప్పుడు మెజారిటీ అంటే ఎట్లా? 25 మంది సభ్యులు వుంటే 3/5 కు సింపుల్ మెజారిటీకి తేడా ఎంత ఉంటుంది? 3/5 అంటే 15, సింపుల్ మెజారిటీ అంటే 13, రెండు ఓట్ల డిఫరెన్సు వుంటుంది. రెండు ఓట్లలోనే డెమొక్రసీ అంతా తలక్రిందుకై పోతుందని వాదించిన తెలుగు దేశం నాయకులు, యిప్పుడు ఏమీ లేకపోయినా పర్వాలేదు అని సంవత్సరం దాకా కదిలించడానికి వీలులేకుండా శాసనం చేస్తా మనడం ఎంతవరకు న్యాయం? అయినా అది కూడా పుపయోగపడడం లేదు. ఆరు నెలలు ఎప్పుడో అయిపోయింది, యిప్పుడు సంవత్సరం అయిపోతున్నది. అసెంబ్లీ అయిపోయిన తరువాత మళ్ళీ, ఆర్డినెన్సు తెచ్చుకుంటే తప్ప లాభంలేదు. ఆ చైర్మన్‌మీద అవిశ్వాస తీర్మానం పెట్టడానికి అభ్యంతరం వుండదు. ఈ చట్టం పాసు అయిన తరువాత కూడా ఆపలేరు, మళ్ళీ ఆర్డినెన్సు. కక్కుర్తి పడేది ఎట్లాగు పడుతున్నారు, సంవత్సరం కంటే రెండు సంవత్సరాలు అని పెట్టుకోండి. ఏదైనా తాత్కాలిక చూపుచూస్తే అట్లాగే వుంటుంది. సత్యనారాయణగారు అంటే నేను గౌరవిస్తాను. మీరు యం ఎల్ సి లువద్దు అన్నారు, కాని ఎం ఎల్ సి. ని తీసుకువెళ్ళి చైర్మన్ చేశారు, దొడ్డిదారిన వచ్చేవారు వనికిరారు అన్నారు, కాని చేసింది ఏమిటి? పెద్దలు వుంటారు కొన్నిలు వుండనీయండి, మనకు సలహాలు యిస్తారు అంటే అదివద్దు సలహాలు యివ్వడానికికూడ వారు వనికిరారు అన్నారు.

హేమా, హేమీలు వున్న, అంత ప్రజాస్వామ్యంవున్న కృష్ణా జిల్లాల్లో, జిల్లా పరిషత్ మెజారిటీ లేకున్నా జిల్లా పరిషత్ చైర్మన్‌ను చేసి సర్వాధికారం అప్పజెప్పి నారు. క్షణికంగా ఆలోచించి వ్యవహారం చేస్తే ఎంతవరకు తప్పించుకుంటారు. ఈ వేళ ఆరు నెలలు అన్నారు. ఎన్నో సంవత్సరాలు ఈ విధంగా చేయవలసి వస్తుంది. ఏదో ఒక పద్ధతిగా వుండి మిరు అక్కడ ప్రజల విశ్వాసాన్ని మెజారిటీ సంగతి చూసుకోవాలి. రెడ్డయ్యగారు, వెంకయ్యనాయుడుగారు చెప్పారు. ఎవరు చేసినా తప్పే. మా పార్టీ అంటే వాళ్ళు మా చుట్టాలా? మా పార్టీ వాళ్ళు ఎంత మంది ఎం. ఎల్. ఏ. లు, మంత్రులు కాలేదు. మాకు సంతోషమే. ఈ వేళ

సంఘంలో ఆ పరిస్థితి వుంది. వార్తా పత్రికలలో వచ్చిన పరిస్థితికి మనం అంతా కారణమే. ఒకరిమీద, ఒకరు నింద వేసుకోవడం బాగాలేదు. ఇప్పుడయినా రాజకీయపార్టీలుగా దీనిని ఏమన్నా దాగు చేద్దామా అంటే, మీరు తప్పు చేశారు కాబట్టి మీకన్నా మేము తక్కువ తప్పు చేశామనో, మీరు తప్పు చేశారుకాబట్టి మేము 200 ల మందిమి వున్నామని మోతాదులో తప్పులు చేస్తామని అంటూ తప్పులు అందరూ చేస్తూవచ్చారు. ఏనాడుఅయితే ఖమ్మం మెట్టు జిల్లా పరిషత్ ఎలక్షన్లుజరిగాయో, ఆ నాడు ఖచ్చితంగా కాంగ్రెస్ మెజారిటీ వున్నది. ఈ వేళ కూడా లెక్కలు చూపిస్తాను. మహమ్మద్ రజాబ్ అలీగారు వున్నప్పుడు చెప్పాను. అయితే మీరు ఎందుకు చేశారు అయ్యా, అని ప్రశ్న వేసారు. దొడ్డిదారిన వచ్చిన ఎం. ఎల్.సి.లు ఎందుకు చేసారంటే మా పార్టీని మీరు సక్రమంగా వుండనిచ్చారా? తెలుగుదేశం అధికారంలోకి వచ్చి ఏమి చేసింది? మీరు నానా రకాల కుతంత్రాలతో లాలూచి పడి మమ్మలను ఏదో చేద్దామనుకుంటే కాస్త జాగ్రత్తవడ్డాము. ఆ నాడు లెక్క వేసి చూస్తే ఖమ్మంమెట్టు జిల్లా పరిషత్‌లో కాంగ్రెసుకు మెజారిటీ వున్నది. మునిసిపాలిటీలో మీకు మెజారిటీ ఎక్కడ వుంది. మా రెండు వోట్లు మీకు పడితేనే మెజారిటీ వచ్చింది. మీరు ఏదో లాలూచీపడి మాదగ్గరవున్న బలహీనతనో. ఇంకేదో మీరు ఎక్స్‌ప్లాయిడ్ చేస్తామనుకుంటే ఆనాడు మేము ఆర్డినెన్స్ తేలేదే? పట్టానికి వ్యతిరేకంగా పోలేదే? ఆ చట్టం మా కోసం రాలేదే.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— ఈ ఎం.ఎల్.సి. అలాట్‌మెంటు ఎప్పటినుంచోవుంది.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— 1960 లోనే ఖమ్మంమెట్టు జిల్లాపరిషత్ ఏర్పడినప్పుడు రాజ్యసభకు ఎం. ఎల్. సి. లు వచ్చారు. మొన్నకూడా మాకు మెజారిటీ వున్నది. ఈ వేళ చట్టప్రకారం ఏమి చేసినా మేము సిద్దమే.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— మొట్టమొదట 59 లోనల్గొండ జిల్లాలో మెజారిటీ వస్తే ఆ నాడు ఇట్లానే అన్నిజిల్లాల నుంచి 17 మంది ఎం. ఎల్. సి. లను పంపి శాసనపరుస్తున్నారు. మొన్న ఖమ్మం జిల్లాలో అదేవని చేశారు.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— రాఘవరెడ్డిగారికి నల్గొండ సంగతి బాగా తెలుసేమో కానీ ఖమ్మంమెట్టు సంగతి తెలియదు. దయచేసి కావాలంటే లెక్కలుచూపిస్తాము. అందుకోసం హౌస్‌లో దురభిప్రాయం వుండకుండా ఇప్పుడు వున్న జిల్లా పరిషత్ చైర్మన్ ఆ నాడు....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— మీరు నామినేట్‌చేసింది అబద్దమా ? ఎం. ఎల్. సి. లను నామినేట్ చేసింది అవునా, కాదా ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— నామినేషన్ చేశామని దానికి కారణం చెప్పాము. మీది ఏదో డిసిప్లిన్ పార్టీ అని, మాదేదో డిసిప్లిన్‌పార్టీ కాదని చెప్పి, మీ ఆటలు సాగకుండా మేము కట్టుబాటు చేసుకున్నాము. మెజారిటీ లేకాదు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :— ఎస్. రాఘవరెడ్డి :— వాళ్ళ వాళ్ళను వాళ్ళు కాపాడుకోలేకమందిని నామినేట్ చేసి పంపించారు. మా వాళ్ళను కాపాడుకున్నామని చెప్పే పద్ధతి....

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— ఖమ్మంమెట్టుకు సంబంధించినంతవరకు ఎప్పుడైనా సరే ఇల్లాంటి అమెండుమెంటువల్ల ఏదో ఒక నాటితో అంతం అయ్యేదికాదు. దీనికి అంతు బొంతు వుండదు. ఎక్కడయినా పుపయోగపడడం లేదు. వ్రతం చెడ్డా ఫలితం దక్కాలనే సామెతవుంది. ఉపయోగపడని ఆర్డినెన్స్‌ను బిల్లుగా మార్పించి ఉపయోగపడేట్లు చూచుకోండి. లేదా గౌరవంగా విత్‌డ్రా చేసుకోండి.

మిస్టర్ స్పీకర్ :—

Mr. Speaker :- Anyhow, let us go ahead with the subject please

శ్రీ కె. రామచంద్రరావు :— అధ్యక్ష, జిల్లాపరిషత్, పంచాయతీ సమితి చట్టానికి సెక్షన్ 33 కు, సబ్‌సెక్షన్ 13, 14 కు చిన్న అమెండుమెంటు. ఏ ఒక్క వ్యక్తిని దృష్టిలో పెట్టుకుని తెచ్చిన సవరణకాదు. ఇది రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోకూడా పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులు సక్రమంగా పనిచేయాలి. క్రొత్తగా వచ్చిన అధ్యక్షులకు కాస్త కాలం యివ్వాలి. సంతృప్తికరంగా పని చేయడానికి అవకాశం కల్పించాలి. స్టెబిలైజేషన్ రావాలనే ఉద్దేశంతోనే ఆరునెలలుగా వున్న నోకాన్‌ఫిడెన్స్ మోషన్‌మూవ్‌చేయడానికి, ఆరునెలలుగావున్న శ్రద్ధగామార్పడం తప్పించే తప్ప ఇతరత్రా ఏమి కాదు. మునిసిపల్ యాక్ట్‌లోకూడా ఒకసంవత్సరం వ్యవధి యివ్వబడుతుంది. అదేమాదిరిగా జిల్లాపరిషత్ చట్టాలకుకూడా ఒక సంవత్సరం వ్యవధి కల్పించడం సముచితంగా వుంది. వాళ్ళు పని చేయడానికి వ్యవధి కాస్తా సంస్థలు పటిష్టంగా పని చేస్తాయనే వుద్దేశ్యంతోనో, ఈ సంస్థలలో స్టెబిలైజేషన్ తేవాలనే వుద్దేశ్యంతోనో చేయడం జరిగింది, అయితే ప్రజాస్వామ్యంలో విశ్వాసం వున్నదికాబట్టి ఆ నాడు సింపుల్ మెజారిటీ తీసుకోవడం జరిగింది. ఇది ఏదో ఒక వ్యక్తిని దృష్టిలోపెట్టుకుని కానీ, ఒక జిల్లా పరిషత్‌ను దృష్టిలో పెట్టుకుని కానీ తేవడంకాదు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా పరిషత్‌లకు ఇది వర్తించే చట్టం. కనుక చిన్న చిన్న అమెండుమెంట్సును సభ వారు ఏకగ్రీవంగా ఆమోదించాలని మనవి చేస్తున్నాను.

Mr. Speaker :- Now I put the Staturoty Resolution to vote.

The qucstion is :-

"That this House disapproves the Andhra Pradesh Panchayat Samithis and Zilla parishads (Third Amendment) Ordinance, 1983 (Andhra Pradesh Ordinance No. 26 of 1983) promulgated by the Governor on 22nd November, 1983."

(Pause)

Motion was negatived and the Statutory Resolution was lost.

Mr. Speaker:- Now the question is:-

"That the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1984 (L.A. Bill No: 8 of 1984) be taken into consideration."

Sri M. Venkaiah Naidu pressed for division.

The House thus divided :

Ayes...30

Noes...9

Neutrals: nil

Motion was carried and the Bill was considered.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఇప్పుడు వోటింగ్‌లో మెజారిటీ లేదు. ఆఖరుకు పంతుళ్ళను కూడా ట్రాన్స్‌ఫర్ చేసే అధికారం కూడా తీసివేసారు. ఆ పదవి వుంటే దీని వల్ల వచ్చే వుపయోగం ఏమీ లేదు. ఆఖరుక్షణంలో వోటింగ్‌కు పెడుతున్నారు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— అన్నం అయితే ఏమిరా మరి సున్నం అయితే ఏమిర్రా, ఎట్లాగూ అధికారంలో వున్నాంగదా.

Mr Speaker : I repuest the Members to move their amendments, me

CLAUSES 2 and 3

Mr. Speaker : For clauses 2 and 3, there are no amendments;

The question is :

"That clauses 2 and 3 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clauses 2 and 3 were added to the Bill.

CLAUSE 1.

Mr. Speaker : For clause 1, there is one official amendment

Sri K. Ramachandra Rao : Sir, I beg to move :

"In sub-clause (1) for Clause 1 for the words "first amendment" substitute "second amendment."

Mr Speaker : Amendment moved.

The question is :

In sub-clause (1) for clause 1 for the words "1st amendment" substitute "2nd amendment".

(Pause)

The motion was adopted and the amendment was carried.

Mr Speaker : The question is :

"Clause 1 as amended do stand part of the Bill "

(Pause)

The motion was adopted and clause 1 as amended was added to the Bill.

ENACTING FORMULA AND LONG TITLE

Mr. Speaker : The question is :

"That the enacting formula and long title do stand part of the Bill "

(Pause)

The motion was adopted and the enacting formula and long title were added to the Bill.

Mr. Speaker : I now request the Minister for Panchayatira to move the motion for the passing of the Bill.

Sri K, Ramachandra Rao : Sir, I beg to move :

"That the Andhra Praderh Panchayat Samithis and Zill Parishads (Amendment) Bill' 1984 be passed."

Mr. Speaker : Motion moved.

The question is :

"That the 'Andhra Pradesh Panchayat Samithis and Zill Parishads (Amendment) Bill, 1984 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

Mr. Speaker : I am adjourning the House to meet again a 8-30 a m. to-morrow morning.

(The House then adjourned at 7.51 p. m. till 8-30 a. m. o Thursday, the 15th March, 1984.)